VELTHURU TELUGU DAILY

# వెలుతురు

తెలుగు దిన పత్రిక

రంగారెడ్డి, నల్గొండ : మంగళవారం 21.07.2026
సంపుటి : 09 సంచిక : 42 , పేజీలు : 12 , వెల:రూ . 5/-

SRI SHANTHI PUBLICATIONS PUBLISHED FROM TELANGANA | ANDHRAPRADESH

www.velthuru.com



2

## నేటి నుంచి సీఎం రేవంత్ రెడ్డి కొడంగల్ పర్యటన

- రెండు రోజుల పాటు పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొననున్న సీఎం
- అధికారులతో సమీక్షలు.. ప్రజాప్రతినిధులతో సమావేశాలు

# క్యూర్ పరిధిలో లక్ష గృహాల విప్లవం





- ప్రారంభించిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- నగర పేదల సొంతింటి కలకు ప్రభుత్వం శ్రీకారం
- తొలి విడతగా 16 నియోజకవర్గాల్లో ఇళ్ల నిర్మాణం
- జూలై 21 నుంచి ఆగస్టు 10 వరకు దరఖాస్తులు
- మీసేవ, వెబ్‌సైట్‌తో పాటు వాట్సాప్ ద్వారా అప్లై
- రూ. 40-60 లక్షల విలువైన స్థలం పూర్తిగా ఉచితం
- ఆడపడుచుల పేరిటే రిజిస్ట్రేషన్
- 10 ఏళ్ల వరకు అమ్మకంపై నిషేధం

**హైదరాబాద్, వెలుతురు జూలై 20:**

హైదరాబాద్ మహానగర పరిధిలోని నిరుపేదల సొంతింటి కలను నిజం చేసేందుకు తెలంగాణ ప్రజా ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అడుగులు వేస్తోంది. 'క్యూర్' పరిధిలో లక్ష ఎల్ఐజీ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పథకానికి రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సోమవారం నాడు సచివాలయంలో ఘనంగా శ్రీకారం చుట్టారు.

▶ మిగతా 2లో

## రాహుల్ 56 ఏండ్ల యువకుడు

- పార్లమెంటులో ప్రధాని మోదీ చురకలు
- వర్షాకాల సమావేశాలు ఫలవంతంగా సాగాలని ఆకాంక్ష
- విక్రమ్-1' విజయంపై స్కైరూట్ బృందానికి అభినందనలు
- 28 ఏళ్ల యువ ఆవిష్కర్తల ప్రతిభకు ప్రధాని ప్రశంసలు



**న్యూఢిల్లీ,వెలుతురు జూలై 20:**

పార్లమెంటు వర్షాకాల సమావేశాల ప్రారంభానికి ముందు ప్రధాని నరేంద్ర మోదీ దేశ ప్రజలను ఉద్దేశించి కీలక సందేశం ఇచ్చారు. వర్షాకాలం మాదిరిగానే వర్షాకాల సమావేశాలు కూడా చురుగ్గా, ఫలవంతంగా సాగితేనే దేశానికి మేలు జరుగుతుందని పేర్కొన్నారు. పార్లమెంటు ఉభయ సభల్లో గందరగోళ పరిస్థితులకు తావులేకుండా సార్థకమైన చర్చలు జరగాలని ఆకాంక్షించారు.

▶ మిగతా 2లో

## దీక్ష విరమణకు మూడు షరతులు

- సోనమ్ వాంగ్‌చుక్ కీలక ప్రకటన
- 20 రోజులకు పైగా నిరాహార దీక్ష.. ప్రభుత్వానికి మూడు డిమాండ్లు
- నీట్ పేపర్ లీక్‌పై బాధ్యత వహించాలని కేంద్రానికి డిమాండ్



**న్యూఢిల్లీ,వెలుతురు జూలై 20:**

వ్యవస్థలోని వైఫల్యాలు, విద్యా రంగంలో అవినీతికి నిరసనగా 20 రోజులకు పైగా నిరాహార దీక్ష కొనసాగిస్తున్న పర్యావరణ ఉద్యమకారుడు సోనమ్ వాంగ్‌చుక్ తన దీక్ష విరమణకు మూడు కీలక షరతులు విధించారు. ఈ డిమాండ్లను ప్రభుత్వం అంగీకరిస్తే సోమవారమే తన నిరాహార దీక్షను ముగిస్తానని ప్రకటించారు.

▶ మిగతా 2లో

## పోలీసు సిబ్బంది సంక్షేమానికి పెద్దపీట: డీజీపీ సి.వి. ఆనంద్

- పోలీస్ వెల్ఫేర్ సొసైటీ, ఆరోగ్య భద్రత పథకాలపై ఉన్నత స్థాయి సమగ్ర సమీక్ష
- పిల్లల ఉన్నత చదువులకు మెరిట్ స్కాలర్‌షిప్‌లు.. పోటీ పరీక్షలకు ప్రత్యేక ప్రోత్సాహం



2

## వరి సాగుపై రైతులు పునరాలోచించాలి

- తెలంగాణ రాష్ట్రంలో ఎల్ నినోపై ప్రభావం ఎక్కువ
- వర్షాభావ పరిస్థితులతో ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి పెట్టాలి
- ప్రాజెక్టులు, రిజర్వాయర్లలో నీరు తక్కువ..
- రైతులకు అధికారులు అవగాహన కల్పించాలి



2

## ఖమ్మంలో గోద్రెజ్ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ప్రారంభం

- కొణిజర్లలో ఆయిల్ పామ్ కాంప్లెక్స్‌ను ప్రారంభించిన డిప్యూటీ సీఎం భట్టి, మంత్రి తుమ్మల
- ఆయిల్ పామ్ సాగుకు తెలంగాణ అనుకూలం.. రైతులు ముందుకు రావాలి: తుమ్మల
- రాష్ట్రంలో మరో ఆరు ఆయిల్ పామ్ ఫ్యాక్టరీల నిర్మాణం కొనసాగుతోంది



ఖమ్మం జిల్లా కొనిజర్ల మండలం అంజనాపురంలో నిర్మించిన గోద్రెజ్ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీని తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సోమవారం ప్రారంభించారు.

▶ మిగతా 2లో

## వాతావరణ పరిస్థితులపై టీపీసీసీ చీఫ్ సమీక్ష



**నిజామాబాదు వెలుతురు జూలై 20:**

నిజామాబాద్‌లోని నూతన కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన 'District Level Review Meeting on Adverse Seasonal Conditions (IDOC – Nizamabad)' సమావేశంలో టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ పాల్గొన్నారు.ప్రభుత్వ సలహాదారు శ్రీ సుదర్శన్ రెడ్డి గారి అధ్యక్షతన జరిగిన ఈ సమీక్ష సమావేశంలో ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ప్రజాప్రతినిధులు, ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ చైర్మన్లు, జిల్లా కలెక్టర్లు, సంబంధిత శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

▶ మిగతా 2లో

## ప్రజాస్వామ్యమా - అరాచకమా ...?

- నీట్ పేపర్ లీకేజీ పై కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి
- ప్రధాని మోదీ మౌనం వీడాలి..



9

## హర్మూజ్‌లో రెండు నౌకలపై ఇరాన్ దాడి

- మళ్లీ భగ్గుమన్న చమురు ధరలు
- అమెరికా దురాక్రమణ కొనసాగితే ఒక్క చుక్క చమురూ వెళ్లదు' : ఐఆర్‌జీసీ హెచ్చరిక



9

## నిలకడగా ట్రైనీ ఐపీఎస్ ఉదయ్ కృష్ణారెడ్డి ఆరోగ్యం

- ఏం తీసుకున్నారో రిపోర్టులు వచ్చిన తర్వాతే స్పష్టత: వైద్యులు
- 24 గంటల్లో స్పృహలోకి వచ్చే అవకాశం..
- వైటల్స్ సాధారణంగానే ఉన్నట్లు వెల్లడి
- ఆరోపణలన్నీ నిరాధారమని ఉదయ్ సోదరుడు ప్రణయ్ స్పష్టీకరణ



8

**హైదరాబాద్, వెలుతురు జూలై 20:**

మహిళా ట్రైనీ ఐపీఎస్ అధికారిని లైంగికంగా వేధించారన్న ఆరోపణల నేపథ్యంలో ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు ప్రచారం జరుగుతున్న ట్రైనీ ఐపీఎస్ ఉదయ్ కృష్ణారెడ్డి ప్రస్తుతం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆయన ఆరోగ్య పరిస్థితిపై చికిత్స అందిస్తున్న వైద్యుడు డాక్టర్ రవిశంకర్ రెడ్డి వివరాలు వెల్లడించారు.డాక్టర్ రవిశంకర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. సోమవారం ఉదయం సుమారు 9.30 గంటలకు ఉదయ్ కృష్ణారెడ్డిని అపస్మారక స్థితిలో ఆస్పత్రికి తీసుకొచ్చారు.

# త్వరలో ఆర్టీసీ విలీనం!

- మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక ప్రకటన
- కార్మికుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం
- ఒక్కొక్క సమస్యకూ శాశ్వత పరిష్కారం
- సంస్థను లాభాల బాట పట్టిస్తామన్న పొన్నం
- మూడు ప్రధాన సూత్రాలతో ముందుకు
- ఎన్నికల అనంతరం విలీన ప్రక్రియ
- కార్మిక సంఘాల పునరుద్ధరణపై కీలక వ్యాఖ్యలు



9

**హైదరాబాద్, వెలుతురు జూలై 20:**

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఆర్టీసీ)ని బలోపేతం చేసేందుకు మరియు కార్మికుల సమస్యలను రూపుమాపేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు.

# 'డయల్ యువర్ ఎమ్మెల్యే'కు జనం జేజేలు

- నేరుగా ఫోన్ లైన్లోకి మంత్రి కొండా సురేఖ
- సమస్యల పరిష్కారానికి అధికారులకు ఆదేశాలు
- సీఎం ఆశయాలకు అనుగుణంగా నూతన కార్యక్రమం
- జనం చెంతకు చేరిన ప్రజా ప్రభుత్వం
- లైన్లోకి వచ్చిన వందలాది ఫోన్ కాల్స్
- రెవెన్యూ, డ్రైనేజీ, పెన్షన్ల సమస్యలపై వినతులు



9

**వరంగల్, వెలుతురు జూలై 20:**

తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు మరింత దగ్గర కావాలనే లక్ష్యంతో సరికొత్త ప్రణాళికలతో ముందుకు సాగుతోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశయాలకు అనుగుణంగా, జవాబుదారీతనంతో కూడిన పాలనను అందించే క్రమంలో "డయల్ యువర్ ఎమ్మెల్యే" అనే వినూత్న కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి రాష్ట్రవ్యాప్తంగా సామాన్య ప్రజల నుంచి ఊహించని రీతిలో భారీ స్పందన లభించింది.

# నేటి నుంచి సీఎం రేవంత్ రెడ్డి కొడంగల్ పర్యటన

- **పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన అధికారులు**

**కొడంగల్,వెలుతురు జూలై 20:**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేటి నుంచి వికార్ఆబాద్ జిల్లాలోని కొడంగల్ నియోజకవర్గంలో రెండు రోజుల పర్యటన చేపట్టనున్నారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనడంతో పాటు ప్రభుత్వ పథకాల అమలు, అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్ష నిర్వహించనున్నారు.కొడంగల్ పర్యటనలో సీఎం పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నట్లు సమాచారం. అలాగే స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతో సమావేశమై నియోజకవర్గ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు, పెండింగ్ ప్రాజెక్టుల పురోగతిపై చర్చించనున్నారు.సీఎం పర్యటన నేపథ్యంలో అధికారులు విస్తృత ఏర్పాట్లు చేపట్టారు. సభా ప్రాంగణాలు, హెలిప్యాడ్, భద్రతా ఏర్పాట్లు, ట్రాఫిక్ నియంత్రణ, ప్రజలకు అవసరమైన సౌకర్యాలను పరిశీలించి సంబంధిత అధికారులకు కీలక సూచనలు చేశారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి సీఎం పర్యటనను విజయవంతం చేయాలని ఉన్నతాధికారులు ఆదేశించారు.

# రాహుల్ 56 ఏండ్ల...

(మొదటి పేజీ తరువాయి)

అదే సమయంలో భారత అంతరిక్ష రంగంలో మరో మైలురాయిగా నిలిచిన స్కైరూట్ ఏరోస్పేస్ 'విక్రమ్-1' ప్రయోగ విజయాన్ని ప్రశంసిస్తూ, యువ ఆవిష్కర్తల ప్రతిభను కొనియాడారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీపై పరోక్షంగా వ్యంగ్య వ్యాఖ్యలు కూడా చేశారు.

### చర్చలతోనే ప్రజాస్వామ్యం బలోపేతం

పార్లమెంటు సమావేశాల సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ, దేశాభివృద్ధికి శాసనసభలలో జరిగే చర్చలు ఎంతో కీలకమని అన్నారు. ''వర్షాకాలం, వర్షాకాల సమావేశాలు రెండూ చురుగ్గా ఉంటే ఫలితాలు గొప్పగా ఉంటాయి. అప్పుడే దేశం సంక్షేమంగా ఉంటుంది. అందుకే ఈ రెండూ విజయవంతంగా సాగాలని కోరుకుంటున్నాను'' అని పేర్కొన్నారు. అధికార, ప్రతిపక్ష సభ్యులంతా ప్రజల సమస్యలపై నిర్మాణాత్మక చర్చలు జరిపి ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.

### స్కైరూట్ విజయంపై హర్షం

భారత ప్రైవేటు అంతరిక్ష రంగానికి గర్వకారణమైన స్కైరూట్ ఏరోస్పేస్ 'విక్రమ్-1' విజయాన్ని ప్రధాని ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఈ విజయం కేవలం ఒక సంస్థకే పరిమితం కాదని, భారత యువత సామర్థ్యానికి నిదర్శనమని కొనియాడారు. ప్రపంచంలో కొద్ది దేశాల్లో మాత్రమే ఇలాంటి ప్రైవేటు రాకెట్ సంస్థలు ఉన్నాయని, అలాంటి ఘనతను భారత స్టార్టప్ సాధించడం దేశానికి గర్వకారణమని పేర్కొన్నారు.

### 28 ఏళ్ల యువతకు ప్రశంసలు

స్కైరూట్ బృందం సగటు వయసు కేవలం 28 ఏళ్లు మాత్రమేనని గుర్తుచేసిన ప్రధాని, యువత ప్రతిభకు ఇది నిదర్శనమన్నారు. "ఏడాది కాలంలో ఎన్నో గొప్ప విషయాలు జరిగాయి. అంతరిక్షంతో సహా ఏ రంగాన్ని చూసినా భారత విజయాలు ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తున్నాయి. గత ఏడాది వర్షాకాల సమావేశాలకు ముందు భారతీయ వ్యోమగామి శుభాంశు శుక్లా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి చేరుకున్నారు. ఇప్పుడు భారతీయ స్టార్టప్ స్కైరూట్ మరో అద్భుత విజయాన్ని నమోదు చేసింది" అని వ్యాఖ్యానించారు.

### రాహుల్‌పై పరోక్ష చురకలు

ఈ సందర్భంగా కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీని ఉద్దేశించి ప్రధాని పరోక్ష వ్యాఖ్యలు చేశారు. "స్కైరూట్ స్టార్టప్ బృందం సగటు వయసు 28 ఏళ్లు. ఇక్కడ నేను 56 ఏళ్ల యువకుడి గురించి మాట్లాడటం లేదు" అంటూ వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. యువత సాధించిన విజయాలు యాదృచ్ఛికం కాదని, వారి సామర్థ్యం, సృజనాత్మకత, ఆకాంక్షలకు అవి ప్రతిబింబమని అన్నారు.

### అంతరిక్ష రంగంలో భారత్ దూసుకెళ్తోంది

గత కొన్నేళ్లుగా కేంద్ర ప్రభుత్వం అంతరిక్ష రంగంలో సంస్కరణలు చేపట్టి ప్రైవేటు సంస్థలకు అవకాశాలు కల్పించిందని ప్రధాని గుర్తు చేశారు. దాని ఫలితంగానే స్కైరూట్ వంటి భారతీయ స్టార్టప్‌లు ప్రపంచ స్థాయిలో తమ ప్రతిభను చాటుతున్నాయని పేర్కొన్నారు. యువత కలలు కనే భారత్ నుంచి, వాటిని సాకారం చేసే భారత్‌గా దేశం ఎదుగుతోందని మోదీ అన్నారు.

# ఖమ్మంలో గోద్రెజ్ ఆయిల్ పామ్...

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడిన మంత్రి తుమ్మల, ఖమ్మం జిల్లాలో గోద్రెజ్ కంపెనీ అత్యాధునిక ఆయిల్ పామ్ కాంప్లెక్స్‌ను ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. ఈ కాంప్లెక్స్‌లో ఆధునిక సీడ్ గార్డెన్‌ను ఏర్పాటు చేశారని, కంపెనీకి ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తోందని తెలిపారు. రైతులకు అవసరమైన సేవలను కంపెనీ అందుబాటులో ఉంచాలని సూచించారు.

### పది లక్షల ఎకరాల్లో ఆయిల్ పామ్ లక్ష్యం

ఆయిల్ పామ్ సాగులో తెలంగాణ దేశంలోనే ముందంజలో ఉందని మంత్రి తుమ్మల తెలిపారు. రాష్ట్రంలో పది లక్షల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగును విస్తరించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. రైతులు పెద్దఎత్తున ఈ పంట సాగుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఇతర పంటలతో పోలిస్తే ఆయిల్ పామ్ ద్వారా మెరుగైన ఆదాయం పొందే అవకాశం ఉందని చెప్పారు.

### మరో ఆరు ఫ్యాక్టరీలు నిర్మాణంలో

రాష్ట్రంలో ఇప్పటికే మూడు ఆయిల్ పామ్ ఫ్యాక్టరీల నిర్మాణం పూర్తయ్యిందని, మరో ఆరు ఫ్యాక్టరీలు నిర్మాణ దశలో ఉన్నాయని మంత్రి వెల్లడించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వ హయాంలో అన్ని జిల్లాల్లో ఆయిల్ పామ్ ప్రాసెసింగ్ ఫ్యాక్టరీలు ఏర్పాటు చేయడమే లక్ష్యమని పేర్కొన్నారు. తెలంగాణ నేలలు ఆయిల్ పామ్ సాగుకు ఎంతో అనుకూలంగా ఉన్నాయని చెప్పారు.

### దిగుమతి సుంకం తగ్గించాలని కేంద్రానికి విజ్ఞప్తి

ఆయిల్ పామ్ సాగు మరింత విస్తరించేందుకు కేంద్ర ప్రభుత్వం కూడా సహకరించాలని మంత్రి కోరారు. దక్షిణ భారత రాష్ట్రాల నేతలంతా కలిసి ఆయిల్ పామ్ దిగుమతులపై సుంకాన్ని తగ్గించాలని కేంద్రాన్ని కోరుతున్నట్లు తెలిపారు. రైతులకు అవసరమైన అన్ని వసతులు కల్పించి ఆయిల్ పామ్ సాగుతో వారి ఆదాయాన్ని పెంచడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.

### ఎల్‌నినోపై ఆందోళన

ఎల్‌నినో ప్రభావం ప్రపంచవ్యాప్తంగా తీవ్రంగా కనిపిస్తోందని మంత్రి తుమ్మల ఆందోళన వ్యక్తం చేశారు. వాతావరణ మార్పుల కారణంగా రుతుపవనాలు సక్రమంగా రావడం లేదని, మానవజాతి ప్రకృతిపై చేసిన విధ్వంసమే ఇప్పుడు విపత్తుల రూపంలో తిరిగి ఎదురవుతోందన్నారు. దక్షిణ భారతదేశంలో ఎల్‌నినో ప్రభావం ఎక్కువగా ఉందని, ఉద్యానవన పంటల సాగును పెంచడం ద్వారా భూములను చల్లబరచి పర్యావరణ సమతుల్యతను కాపాడాల్సిన అవసరం ఉందని ఆయన సూచించారు.

# దీక్ష విరమణకు మూడు...

(మొదటి పేజీ తరువాయి)

ఢిల్లీలోని సఫ్దర్‌జంగ్ ఆసుపత్రిలో తనను అక్రమంగా నిర్బంధించారని ఆరోపిస్తూ విడుదల చేసిన లేఖలో ఈ విషయాలను వెల్లడించారు.

### ప్రభుత్వం బాధ్యత వహించాలి

తన మొదటి డిమాండ్‌గా విద్యా వ్యవస్థలో నెలకొన్న వైఫల్యాలకు, ముఖ్యంగా ఇటీవల దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన నీట్ ప్రశ్నపత్రం లీక్ ఘటనకు కేంద్ర ప్రభుత్వం రాజకీయ, పరిపాలనా బాధ్యత వహించాలని వాంగ్‌చుక్ కోరారు. విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడిన ఇలాంటి ఘటనలపై ప్రభుత్వం స్పష్టమైన సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు.

### పార్లమెంట్‌లో చర్చకు హామీ ఇవ్వాలి

రెండో డిమాండ్‌గా నీట్ ప్రశ్నపత్రం లీక్ అంశాన్ని పార్లమెంట్‌లో ప్రస్తావించి సమగ్ర చర్చకు తీసుకెళ్తామని అన్ని రాజకీయ పార్టీలు హామీ ఇవ్వాలని కోరారు. ఈ అంశాన్ని కేవలం రాజకీయ విమర్శలకే పరిమితం చేయకుండా, విద్యా వ్యవస్థలో సంస్కరణల దిశగా చర్చ జరగాలని ఆయన అభిప్రాయపడ్డారు.

### ఆసుపత్రికే వచ్చి హామీ ఇవ్వాలి

తన ఆరోగ్య పరిస్థితి కారణంగా పార్లమెంట్ మార్చ్‌లో పాల్గొనలేని పరిస్థితి ఏర్పడితే, దేశంలోని అగ్ర రాజకీయ నాయకులు స్వయంగా సఫ్దర్‌జంగ్ ఆసుపత్రికి వచ్చి పై రెండు డిమాండ్లపై తనకు వ్యక్తిగతంగా హామీ ఇవ్వాలని మూడో షరతుగా పేర్కొన్నారు. ఈ మూడు హామీలు లభిస్తే వెంటనే నిరాహార దీక్ష విరమిస్తానని స్పష్టం చేశారు.

### పార్లమెంట్ మార్చ్ విజయవంతం చేయాలని పిలుపు

తన ఆరోగ్యం సహకరించకపోయినా ప్రజలు, విద్యార్థులు, సామాజిక సంస్థలు పార్లమెంట్ మార్చ్‌ను విజయవంతం చేయాలని వాంగ్‌చుక్ పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్య పద్ధతిలో సమస్యల పరిష్కారం కోసం శాంతియుత ఉద్యమాన్ని కొనసాగించాలని కోరారు.

### ప్రైవేట్ ఆసుపత్రికి తరలింపుపై హైకోర్టు నిరాకరణ

ఇదిలా ఉండగా, వాంగ్‌చుక్‌ను ప్రైవేట్ ఆసుపత్రికి తరలించాలని ఆయన భార్య గీతాంజలి ఆంగ్మో ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. అయితే ఈ అభ్యర్థనపై మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయడానికి న్యాయస్థానం నిరాకరించింది. ఆయన ఆరోగ్య పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నప్పటికీ, స్వచ్ఛందంగా ఆసుపత్రిలో చేరేందుకు నిరాకరించిన నేపథ్యంలో అవసరమైతే బలవంతంగా ఆసుపత్రికి తరలించే అధికారం ప్రభుత్వానికి ఉందని కోర్టు వ్యాఖ్యానించింది.

### వైద్యుల పర్యవేక్షణలోనే చికిత్స

వాంగ్‌చుక్ ఆరోగ్యాన్ని వైద్యులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారని, ఆయన సమ్మతితోనే అవసరమైన మందులు అందిస్తున్నారని కోర్టు వెల్లడించింది. ఆరోగ్య పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని అవసరమైన వైద్య సేవలు కొనసాగుతున్నాయని న్యాయమూర్తి స్పష్టం చేశారు.

# క్యూర్ పరిధిలో లక్ష గృహాల...

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తొలి విడతగా క్యూర్ పరిధిలోని 16 అసెంబ్లీ నియోజకవర్గాలలో ప్రయోగాత్మకంగా, నియోజకవర్గానికి 500 ఇళ్ల చొప్పున మొత్తం 8 వేల ఇళ్ల నిర్మాణాన్ని తక్షణమే ప్రారంభిస్తున్నట్లు ప్రకటించారు.ఈ పథకానికి సంబంధించిన దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను ప్రభుత్వం అత్యంత సులభతరం చేసింది. జూలై 21వ తేదీ నుండి ఆగస్టు 10వ తేదీ వరకు అర్హులైన పేదల నుంచి అప్లికేషన్లు స్వీకరించనున్నట్లు మంత్రి పొంగులేటి తెలిపారు. ప్రజలు మీసేవ కేంద్రాలు, అధికారిక వెబ్‌సైట్‌తో పాటు మొబైల్ ద్వారా సులభంగా అప్లై చేసుకునేందుకు వీలుగా ప్రత్యేక వాట్సాప్ నెంబర్ (8096958096) ను కూడా అందుబాటులోకి తెచ్చారు. ఏ నియోజకవర్గానికి చెందిన ప్రజలు ఆ నియోజకవర్గ పరిధిలోనే దరఖాస్తు చేసుకోవాలని, కుటుంబ వార్షిక ఆదాయం రూ. 6 లక్షల లోపు ఉండాలని కండిషన్ పెట్టారు.ఈ పథకం ద్వారా లబ్ధిదారులకు లభించే భూమి విలువ మార్కెట్లో రూ. 40 లక్షల నుండి రూ. 60 లక్షల వరకు ఉంటుందని మంత్రి వివరించారు. ఇంతటి భారీ విలువైన ప్రభుత్వ స్థలాలను లబ్ధిదారులైన ఆడపడుచుల పేరిట ప్రభుత్వం పూర్తిగా ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసి ఇస్తుందని ప్రకటించారు. అయితే, ఈ ఇళ్లను కమర్షియల్ కాకుండా చూసేందుకు పదేళ్ల వరకు ఎవరికీ అమ్ముకునే అవకాశం ఉండదని, కానీ ఆర్థిక అవసరాల కోసం బ్యాంకుల్లో రుణం (లోన్) పొందేందుకు మాత్రం ఈ పత్రాలను తణఖా పెట్టుకునే వెసులుబాటు కల్పించామన్నారు.క్యూర్ పరిధిలో నిర్మించే ప్రతి ఇందిరమ్మ ఫ్లాట్ నిర్మాణానికి సుమారు 11 లక్షల రూపాయల వరకు ఖర్చు అవుతోందని మంత్రి తెలిపారు. ఇందులో రూ. 5 లక్షల రూపాయలను ప్రభుత్వం పూర్తిగా ఉచితంగా సబ్సిడీ రూపంలో భరిస్తుందని చెప్పారు. మిగిలిన 6 లక్షల రూపాయలను లబ్ధిదారుని వాటాగా నిర్ణయించామని, పేదలకు భారం కాకుండా ఈ మొత్తాన్ని నాలుగు సులభ వాయిదాలలో (ఇన్‌స్టాల్‌మెంట్స్) చెల్లించే సౌకర్యం కల్పించామన్నారు. దరఖాస్తు సమయంలో కట్టే రూ. 10 వేలను ఒకవేళ ఇల్లు రాకపోతే తిరిగి ఇచ్చేస్తామని, ఇల్లు వస్తే ఆ 6 లక్షల్లో మినహాయిస్తామని స్పష్టం చేశారు.ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో సామాజిక న్యాయానికి పెద్దపీట వేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఇళ్ల మంజూరులో ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు చట్టప్రకారం రిజర్వేషన్లు ఉంటాయని మంత్రి స్పష్టం చేశారు. క్యూర్ పరిధిలో సొంత స్థలం గానీ, ఇల్లు గానీ లేని వారిని మాత్రమే లబ్ధిదారులుగా ఎంపిక చేస్తామన్నారు. దరఖాస్తులను 360 డిగ్రీల పరిధిలో అత్యంత పారదర్శకంగా వడపోత (స్క్రీనింగ్) చేస్తామని, ఒకవేళ కోటా కంటే ఎక్కువ దరఖాస్తులు వస్తే ఎవరికీ అనుమానం లేకుండా అందరి ముందూ బహిరంగంగా లాటరీ తీసి ఇళ్లను కేటాయిస్తామని హామీ ఇచ్చారు.సచివాలయంలో జరిగిన ఈ ఘనమైన ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డితో పాటు సహచర మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, మహ్మద్ అజారుద్దీన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు ఇందిరమ్మ ఇళ్ల అధికారిక బ్రోచర్‌ను ఆవిష్కరించారు. క్యూర్ పరిధిలోని ఇందిరమ్మ ఇళ్ల పథకం పేరును సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్ 'ఇన్‌స్టాగ్రామ్' ద్వారా అత్యంత సహేతుకంగా, వినూత్నంగా వివరించిన నల్గొండ జిల్లా నకిరేకల్ గ్రామానికి చెందిన కొండా నాగరాజు అనే యువకుడిని మంత్రులు ప్రత్యేకంగా సత్కరించి, రూ. 1 లక్ష నగదు బహుమతిని అందజేశారు.గత ప్రభుత్వాల నిర్లక్ష్యపూరిత విధానాల వల్ల హైదరాబాద్ నగరానికి 30 నుండి 35 కిలోమీటర్ల దూరంలో ఇళ్లను నిర్మించారని, ఫలితంగా ఉపాధి దొరక్క కేవలం 8-9 వేల మంది మాత్రమే అక్కడ నివసిస్తున్నారని మంత్రి విమర్శించారు. కానీ తమ ప్రభుత్వం పేదల జీవనోపాధికి, పిల్లల చదువులకు ఇబ్బంది లేకుండా నియోజకవర్గాన్ని ఒక యూనిట్‌గా తీసుకుని, వారు నివసిస్తున్న ప్రాంతాల చెంతనే ఇళ్లను నిర్మిస్తోందన్నారు. ప్రతిపాదిత 525 చదరపు అడుగుల వైశాల్యంలో ఒక బెడ్‌రూమ్, హాల్, కిచెన్‌తో ఈ ఫ్లాట్లను నిర్మిస్తున్నట్లు తెలిపారు. తొలి విడతలో రాజేంద్రనగర్(మైలార్‌దేవ్‌పల్లి), మహేశ్వరం(జల్పల్లి), శేరిలింగంపల్లి(రాయదుర్గం), మల్కాజిగిరి(కౌకూర్), నాంపల్లి(రెడ్‌హిల్స్), ఖైరతాబాద్(హకీంపేట్ దర్గా) వంటి 16 కీలక ప్రాంతాలను ఎంపిక చేశామని, త్వరలోనే మరో 8 నియోజకవర్గాల్లో స్థలాలు గుర్తిస్తామన్నారు.హైదరాబాద్ నగరంలో ప్రస్తుతం జరుగుతున్న బోనాల జాతర శుభ సందర్భంగా ఈ గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం ఆనందంగా ఉందన్నారు. వచ్చే ఏడాది క్యూర్ పరిధిలో నిర్మించే ఈ కొత్త ఇందిరమ్మ ఇళ్ల నుంచే పేద ఆడపడుచులతో బోనాలు ఎత్తించేలా పనులను శరవేగంగా పూర్తి చేస్తామని మంత్రి భరోసా ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా సంక్షేమం నుంచి వెనక్కి తగ్గడం లేదని, ఇళ్ల నిర్మాణ పురోగతిని బట్టి ప్రతి సోమవారం బిల్లుల చెల్లింపులు జరుపుతున్నామని చెప్పారు. కేవలం పేదలే కాకుండా, సొంత ఇల్లు లేని మధ్యతరగతి ప్రజల గురించి కూడా ఆలోచిస్తున్నామని, త్వరలోనే వారికి కూడా గృహనిర్మాణ రంగంలో ఒక అద్భుతమైన శుభవార్త అందిస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు.

# పోలీసు సిబ్బంది సంక్షేమానికి పెద్దపీట: డీజీపీ సి.వి. ఆనంద్

- **అర్హులైన ప్రతి ఉద్యోగికి తక్కువ వడ్డీకే గృహ, విద్యా రుణాలు.. పారదర్శకత కోసం పూర్తి డిజిటలైజేషన్**

**హైదరాబాద్, వెలుతురు జూలై 20:**

పోలీసు సిబ్బంది, వారి కుటుంబాల సంక్షేమమే తెలంగాణ పోలీసు శాఖ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర డీజీపీ సి.వి. ఆనంద్ స్పష్టం చేశారు. డీజీపీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పోలీస్ వెల్ఫేర్ సొసైటీ, ఆరోగ్య భద్రత విభాగాల ఉన్నత స్థాయి సమీక్ష సమావేశంలో సంక్షేమ పథకాల అమలు, వాటి పురోగతి, భవిష్యత్ కార్యాచరణపై అధికారులు విస్తృతంగా సమీక్షించారు. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ, నిరంతరం ప్రజల రక్షణ కోసం శ్రమించే పోలీసు సిబ్బంది జీవన ప్రమాణాలను మెరుగుపరచడం, వారి కుటుంబాలకు ఆర్థిక, సామాజిక భరోసా కల్పించేందుకు శాఖ అనేక సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తోందని వివరించారు. ఈ సమావేశంలో డీజీ (లా అండ్ ఆర్డర్) మహేష్ ఎం. భగవత్, ఏడీజీ సంజయ్ జైన్ సహా పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.పోలీసు పిల్లల్లో దాగివున్న ప్రతిభను ప్రోత్సహించేందుకు మెరిట్, మెరిటోరియస్ స్కాలర్‌షిప్‌లు అందిస్తున్నట్లు డీజీపీ తెలిపారు. ముఖ్యంగా జేఈఈ, నీట్‌తో పాటు జాతీయ, రాష్ట్ర స్థాయి పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు ప్రత్యేక ఆర్థిక సహాయం అందిస్తూ ఉన్నత విద్యకు బాటలు వేస్తున్నామని చెప్పారు. సిబ్బంది సంక్షేమం కోసం కుమార్తె వివాహానికి రూ. 6 లక్షల వరకు, దేశీయ, విదేశీ ఉన్నత విద్య కోసం రూ. 30 లక్షల వరకు తక్కువ వడ్డీతో రుణాలు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అలాగే ఓపెన్ ప్లాట్ రుణాలు 9 శాతం వడ్డీతో, గృహ రుణాలు 6.75 శాతం వడ్డీతో, వ్యక్తిగత రుణాలు రూ. 5 లక్షల వరకు 11 శాతం వడ్డీతో లభించేలా ఏర్పాట్లు చేయాలన్నారు.ఆరోగ్య భద్రత, బీమా పథకాల ద్వారా వేలాది పోలీసు కుటుంబాలకు లబ్ధి చేకూరుతోందని ఈ సమావేశంలో వెల్లడించారు. ఆరోగ్య భద్రత పథకం కింద 2025 సంవత్సరంలో 33,126 మంది వైద్య సేవలు పొందగా, అందుకోసం రూ. 181.74 కోట్లు ఖర్చు చేశారు. అలాగే 2026 జూన్ నాటికి 12,392 మంది చికిత్స పొందగా, రూ. 73.61 కోట్లు వెచ్చించినట్లు అధికారులు తెలిపారు. మరోవైపు విధి నిర్వహణలో ప్రమాదవశాత్తు మరణించిన సిబ్బంది కుటుంబాలకు గ్రూప్ పర్సనల్ యాక్సిడెంటల్ ఇన్సూరెన్స్ పాలసీ ద్వారా ఆర్థిక రక్షణ కల్పిస్తున్నామన్నారు. ఈ బీమా రక్షణ కింద కానిస్టేబుల్ నుండి ఏఎస్సై వరకు రూ. 5 లక్షలు, ఎస్సైలు, ఇన్‌స్పెక్టర్లకు రూ. 10 లక్షలు, డీఎస్పీలకు రూ. 15 లక్షలు, ఐపీఎస్ అంతకంటే పైస్థాయి అధికారులకు రూ. 25 లక్షల బీమా అందుతుందని పేర్కొన్నారు.సంక్షేమ పథకాలను వ్యాపార దందాగా మార్చే ప్రయత్నాలను ఏమాత్రం సహించబోమని డీజీపీ సి.వి. ఆనంద్ హెచ్చరించారు. కొద్దిమంది స్వార్థ ప్రయోజనాల కోసం వ్యవహరిస్తే వేలాది మంది పోలీసు కుటుంబాలు నష్టపోయే పరిస్థితి తలెత్తుతుందని, అందువల్ల ప్రతి ఒక్కరూ నైతిక విలువలను పాటించాలని సూచించారు.

# వరి సాగుపై రైతులు పునరాలోచించాలి

- **నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**
- **ఉమ్మడి నల్గొండ జిల్లా ఎల్‌నినో పరిస్థితులకు సిద్ధంగా ఉండాలన్న మంత్రి**

**నల్గొండ, వెలుతురు జూలై 20:**

తెలంగాణలో ఎల్‌నినో ప్రభావం అధికంగా కనిపిస్తున్న నేపథ్యంలో రైతులు వరి సాగుపై పునరాలోచించాలని రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సూచించారు. వర్షాభావ పరిస్థితులు నెలకొనే అవకాశం ఉన్నందున తక్కువ నీరు అవసరమయ్యే ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులను ప్రోత్సహించాలని అధికారులను ఆదేశించారు.నల్గొండ కలెక్టరేట్‌లో నల్గొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి జిల్లాల అధికారులతో మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాల్లో వర్షపాతం, సాగు పరిస్థితులు, నీటి లభ్యత, పంటల ప్రణాళికపై అధికారులతో విస్తృతంగా చర్చించారు.

### ప్రాజెక్టుల్లో నీటి నిల్వలు తక్కువ

ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలోని ప్రాజెక్టులు, రిజర్వాయర్లలో నీటి నిల్వలు ఆశించిన స్థాయిలో లేవని చెప్పారు. ఈ ఏడాది వర్షపాతం కూడా తక్కువగా నమోదవుతోందని పేర్కొన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో పెద్దఎత్తున వరి సాగు చేస్తే రైతులు ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉందని హెచ్చరించారు.

### ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి పెట్టాలి

వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని తక్కువ నీరు అవసరమయ్యే పంటలను సాగు చేయాలని రైతులకు సూచించాలని అధికారులను ఆదేశించారు. రైతులకు క్షేత్రస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, పరిస్థితులకు అనుగుణంగా పంటల ఎంపికపై మార్గదర్శనం చేయాలని సూచించారు.

### ఎల్‌నినోకు అనుగుణంగా కార్యాచరణ

ఉమ్మడి నల్గొండ జిల్లా ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని ముందస్తు కార్యాచరణతో సిద్ధంగా ఉండాలని మంత్రి తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వ్యవసాయ, సాగునీటి శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ప్రభుత్వం పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన చర్యలు చేపడుతుందని మంత్రి స్పష్టం చేశారు.

# ప్రతికూల వాతావరణ పరిస్థితులపై జిల్లా స్థాయి సమీక్ష సమావేశంలో పాల్గొన్న టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్

(మొదటి పేజీ తరువాయి)

సమావేశంలో ఎల్ నినో ప్రభావంతో ఏర్పడే ప్రతికూల వాతావరణ పరిస్థితులు, వర్షాభావ పరిస్థితులు, వ్యవసాయ రంగంపై ప్రభావం, తాగునీటి లభ్యత, పశుగ్రాసం, సాగునీటి నిర్వహణ, ప్రజలకు అవసరమైన ముందస్తు చర్యలు, అత్యవసర ప్రణాళికల అమలుపై విస్తృతంగా సమీక్షించారు.ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని, అవసరమైన ముందస్తు చర్యలను వేగవంతంగా అమలు చేయాలని సమావేశంలో అధికారులు నిర్ణయించారు.



# ONGC CSR నిధుల కేటాయింపులపై పూర్తి వివరాలు వెల్లడించాలి



- పి. ప్రసన్న కుమార్ శర్మ ప్రధాన కార్యదర్శి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ)

**హైదరాబాద్ వెలుతురు జూలై 20:**
ప్రభుత్వ రంగ సంస్థ ఓఎన్‌జీసీ (ONGC) కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (CSR) నిధుల కేటాయింపులపై ఇటీవల వెలువడిన మీడియా కథనాలు పలు ప్రశ్నలను లేవనెత్తుతున్నాయి.The News Minute ప్రచురించిన దర్యాప్తు కథనం ప్రకారం, 2013 నుంచి 2025 మధ్యకాలంలో ఓఎన్‌జీసీ సుమారు ₹670.97 కోట్ల CSR నిధులను RSSతో అనుబంధం లేదా సంబంధం ఉన్నట్లు పేర్కొన్న 20 సంస్థలకు కేటాయించినట్లు వెల్లడైంది. 2015–2025 మధ్యకాలంలో ఈ కేటాయింపులు సుమారు ₹668.01 కోట్లకు చేరినట్లు ఆ కథనం పేర్కొంది.ఆ నివేదికలో ప్రధానంగా ప్రస్తావించిన సంస్థల్లో Swargadew Siu-Ka-Pha Hospital, Dr. Aabaji Thatte Seva Aur Anusandhan Sanstha, Swami Vivekananda Yoga Anusandhana Samsthana (S-VYASA), Seva Bharati, Rashtriya Sewa Bharati, Rashtrotthana Parishat, Ekal Vidyalaya Foundation, Param Shakti Peeth, Dr. Hedgewar Hospital తదితర సంస్థలు ఉన్నాయి.ప్రభుత్వ రంగ సంస్థలు ప్రజల సొమ్ముతో పనిచేస్తున్నందున, వాటి CSR నిధుల కేటాయింపులు పూర్తిగా పారదర్శకంగా ఉండాలి. ఏ సంస్థలకు, ఏ ప్రమాణాల ఆధారంగా, ఎంత మొత్తాన్ని, ఏ ప్రాజెక్టుల కోసం కేటాయించారనే పూర్తి వివరాలను ప్రజల ముందుంచాల్సిన బాధ్యత సంబంధిత సంస్థలపై ఉంది.

**ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం మరియు ఓఎన్‌జీసీ యాజమాన్యం క్రింది అంశాలపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాము:**

1. 2013 నుంచి 2025 వరకు CSR నిధులు పొందిన అన్ని సంస్థల పూర్తి జాబితాను విడుదల చేయాలి.
2. ఒక్కో సంస్థకు కేటాయించిన మొత్తాన్ని, ప్రాజెక్టు వివరాలను బహిర్గతం చేయాలి.
3. లబ్ధిదారుల ఎంపికకు అనుసరించిన ప్రమాణాలను వెల్లడించాలి.
4. CSR నిధుల వినియోగంపై స్వతంత్ర సామాజిక ఆడిట్ నిర్వహించి నివేదికను ప్రజలకు అందుబాటులో ఉంచాలి.
5. ఏవైనా అవకతవకలు జరిగి ఉంటే, స్వతంత్ర విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలి.

ప్రజల డబ్బు ప్రజల సంక్షేమానికే వినియోగించబడాలి. ప్రభుత్వ రంగ సంస్థల CSR నిధుల వినియోగంలో పారదర్శకత, జవాబుదారీతనం మరియు సమానత్వం పాటించడం అత్యంత అవసరం.

## చేనేత కార్మికులకు ప్రభుత్వానికి మధ్య వారధి చేనేత సహకార సొసైటీ








- చేనేత కార్మికుల సమస్యలను దగ్గర్నుంచి చూశా
- వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో చేనేత కార్మికుల రుణమాఫీ చేయించా
- చేనేత కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తా
- చేనేత సహకార సొసైటీ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

**మునుగోడు వెలుతురు జూలై 20:**
చేనేత కార్మికులకు ప్రభుత్వానికి వారధి లాగా చేనేత సహకార సంఘాలు పనిచేయాలని అన్నారు గౌరవ మునుగోడు శాసనసభ్యులు శ్రీ కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి గారు... మునుగోడు మండల కేంద్రంలోని మునుగోడు చేనేత సహకార సంఘం ఉత్పత్తి క్రయవిక్రయ సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరై నూతనంగా ఎన్నికైన పాలకవర్గ సభ్యులకు అభినందనలు తెలిపారు... తమ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరైన గౌరవ ఎమ్మెల్యేకి ఘనస్వాగతం పలికి సన్మానించారు పాలకవర్గ సభ్యులు. మునుగోడు నియోజకవర్గం చేనేత పనికి, చేనేత కార్మికులకు పెట్టింది పేరని మర మగ్గాలు వచ్చిన తర్వాత చేనేత కార్మికుల జీవనాలు కొంత అస్తవ్యంగా తయారయ్యాయని పని దొరకడం లేదని దొరికిన పనికి సరైన ఉపాధి రావట్లేదని ఆవేదన చెందారు.. తాను రాజకీయాలలోకి రాకమునుపే వైయస్ రాజశేఖర్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు నేత కార్మికులకు రుణమాఫీ చేయించాలని గుర్తు చేశారు... మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న చేనేత సహకార సంఘాల పాలకవర్గ సభ్యులతో మాట్లాడి చేనేత కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి విడతల వారీగా పరిష్కరిస్తారని హామీ ఇచ్చారు.

# గుడిపాటికి దాశరథి పురస్కారం

**హైదరాబాద్, వెలుతురు జూలై 20:**

దాశరథి కృష్ణమాచార్య జయంతి సందర్భంగా ఆయన పేరుతో ప్రతిఏటా ప్రకటించే ప్రతిష్ఠాత్మక 'దాశరథి కృష్ణమాచార్య సాహిత్య పురస్కారం' ఈ ఏడాదికిగాను ప్రముఖ కవి, రచయిత, విమర్శకులు, పాలపిట్ట సాహిత్య పత్రిక సంపాదకులు గుడిపాటికి లభించింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం సోమవారం ప్రకటించింది.ఈ నెల 27న రవీంద్రభారతిలో జరిగే కృష్ణమాచార్య జయంతి ఉత్సవాల సందర్భంగా గుడిపాటికి పురస్కారంతోపాటు రూ. 1,01,116 నగదు బహుమతితో సత్కరిస్తారు. దాశరథి కృష్ణమాచార్య సాహిత్య పురస్కారానికి ఎంపికైన గుడిపాటికి పలువురు కవులు, రచయితలు శుభాకాంక్షలు తెలిపారు.



## కోటేశ్వరమ్మ చిత్రపటానికి విక్రమ్ గౌడ్ పూలమాల వేసి నివాళులు

**హైదరాబాద్ వెలుతురు జూలై 20:**
కొండవీటి కోటేశ్వరమ్మ గారి దశదినకర్మ కార్యక్రమానికి బీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షుడు తాటికొండ విక్రమ్ గౌడ్ హాజరై, ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా కోటేశ్వరమ్మ గారిని స్మరించుకున్నారు.అనంతరం ఆమె కుమారులు కొండవీటి కోటేశ్వరరావు, కొండవీటి శ్రీహరిబాబులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కోటేశ్వరమ్మ గారి ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని విక్రమ్ గౌడ్ ఆకాంక్షించారు.



# జిల్లా అధికారులు మిషన్ మోడ్ లో పని చేయాలి

- త్రాగునీరు, విద్యుత్ అవసరం మేరకే ఉపయోగించుకోవాలి.
- తాగునీరు, విద్యుత్ సరఫరా, ప్రజారోగ్య పరిరక్షణకు సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలి.
- ఎల్ నినో పరిస్థితులపై హైదరాబాద్ జిల్లా సమగ్ర సమీక్ష
- "సంక్షోభం వచ్చిన తర్వాత స్పందించడం కాదు... ముందస్తు ప్రణాళికతోనే ముందుకు సాగాలి."
- హైదరాబాద్ జిల్లా ఇన్చార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్.
- "హైదరాబాద్ జిల్లాలో తాగునీటి సరఫరా, విద్యుత్ సరఫరా, ప్రజారోగ్య పరిరక్షణకే అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి."
- "ప్రతి నీటి బొట్టు అమూల్యమైనది... లీకేజీలు, వృథా, కాలుష్యాన్ని పూర్తిగా నివారించాలి."
- మంత్రి మహమ్మద్ అజహరుద్దీన్




**హైదరాబాద్ వెలుతురు జూలై 20:**
నైరుతి రుతుపవనాలపై ఎల్ నినో ప్రభావం, జిల్లాలో నెలకొన్న వర్షపాత లోటు నేపథ్యంలో హైదరాబాద్ జిల్లా స్థాయి కంటింజెన్సీ సమీక్ష సమావేశం ప్రజాభవన్‌లో హైదరాబాద్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి, రవాణా మరియు మంత్రి పొన్నం ప్రభాకర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో మైనార్టీ సంక్షేమ, ప్రభుత్వ రంగ సంస్థల శాఖ మంత్రి మహమ్మద్ అజహరుద్దీన్, ప్రభుత్వ విప్‌లు అడ్డంకి దయాకర్, బాల్మూరి వెంకట్, ఎమ్మెల్యేలు జుల్ఫికర్ అలీ, కౌసర్ మొహియుద్దీన్, మహమ్మద్ ముబీన్, మజీద్ హుస్సేన్, శ్రీ గణేష్ పాల్గొన్నారు.సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, ఎల్ నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు అన్ని శాఖలు సమస్యలు తలెత్తిన తర్వాత స్పందించే విధానానికి బదులుగా ముందస్తు ప్రణాళికతో పనిచేయాలని మంత్రి ఆదేశించారు. హైదరాబాద్ జిల్లాలో వ్యవసాయం, సాగునీటి అవసరాలు లేనందున ముఖ్యంగా తాగునీటి సరఫరా, నిరంతర విద్యుత్ సరఫరా, ప్రజారోగ్య పరిరక్షణకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి, ముందుగానే సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి, తగిన ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు.భూగర్భ జలాల పరిరక్షణను ప్రజా ఉద్యమంగా తీర్చిదిద్దాలని మంత్రి పేర్కొన్నారు. విస్తృత స్థాయిలో ప్రజా చైతన్యం, కమ్యూనిటీ అవుట్‌రీచ్, అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. సాంస్కృతిక శాఖ కళాబృందాలతో అలా ప్రదేశం నిర్వహించి నీటి సంరక్షణ, విద్యుత్ పొదుపు పై విస్తృత ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. మంత్రుల నివాసాలు, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ సంస్థల్లో వర్షపు నీటి ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసి ప్రభుత్వమే ఆదర్శంగా నిలవాలని ఆదేశించారు.మంత్రి మహమ్మద్ అజహరుద్దీన్ మాట్లాడుతూ, ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో ప్రతి నీటి బొట్టు అత్యంత విలువైనదిగా మారిందన్నారు. తాగునీటి లీకేజీలు, వృథా, కలుషితాన్ని పూర్తిగా నివారించాలని సంబంధిత శాఖలను ఆదేశించారు. బాధ్యతాయుతమైన నీటి వినియోగంపై ప్రజల్లో అవగాహన పెంచాలని సూచించారు. విద్యుత్ అంతరాయాలు సంభవించినప్పుడు వెంటనే పునరుద్ధరణ చర్యలు చేపట్టి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా విద్యుత్ శాఖ స్పందించాలని ఆదేశించారు.ప్రభుత్వ ఎమ్మెల్యేలు తమ తమ నియోజకవర్గాలకు సంబంధించిన సమస్యలను సమావేశం దృష్టికి తీసుకువచ్చి, సంబంధిత శాఖలు నిరంతర పర్యవేక్షణ, ముందస్తు సన్నద్ధతతో ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలని సూచించారు.హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు మేనేజింగ్ డైరెక్టర్ అశోక్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో తాగునీటి లభ్యత, జలాశయాల్లో నిల్వలు, పంపిణీ వ్యవస్థ, కార్యాచరణ సన్నద్ధతపై వివరించారు. సింగూర్, మంజీరా, ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్, నాగార్జున సాగర్, శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టులలోని నీటి లభ్యతను సమీక్షించినట్లు తెలిపారు. భవిష్యత్ నీటి లభ్యత, పంపింగ్ కార్యకలాపాలు, పైప్‌లైన్ నిర్వహణ, మౌలిక సదుపాయాల నిర్వహణ, ఎల్ నినో పరిస్థితులకు అనుగుణంగా ప్రత్యామ్నాయ కార్యాచరణ ప్రణాళికపై వివరించారు. నీరు అధికంగా ఉన్న ప్రాంతాల నుంచి కొరత ఉన్న ప్రాంతాలకు మళ్లింపు, బోర్‌వెల్లు, ఇతర మౌలిక సదుపాయాల మరమ్మతులు, క్షేత్రస్థాయి సమస్యలపై తక్షణ నివేదికలు, అంతరాయం లేకుండా తాగునీటి సరఫరా కొనసాగించేందుకు చేపట్టాల్సిన చర్యలపై చర్చించారు.తెలంగాణ సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ జితేష్ పాటిల్ మాట్లాడుతూ, రాష్ట్ర లోడ్ డిస్పాచ్ సెంటర్ ద్వారా సమర్థవంతమైన లోడ్ నిర్వహణతో రానున్న నెలల్లో విద్యుత్ అవసరాలను తీర్చేందుకు తెలంగాణ సిద్ధంగా ఉందన్నారు. తాగునీటి పంపింగ్, వేసవి అవసరాల కారణంగా విద్యుత్ డిమాండ్ పెరిగే అవకాశం ఉన్నప్పటికీ పెద్ద ఎత్తున విద్యుత్ కొరత ఉండదని తెలిపారు. స్థానిక మరమ్మతులకు అధికారాల వికేంద్రీకరణ, ఫీడర్లు, ట్రాన్స్‌ఫార్మర్ల మ్యాపింగ్, సాంకేతిక సమన్వయం, శాస్త్రీయ పద్ధతిలో చెట్ల కొమ్మల తొలగింపు, సబ్‌స్టేషన్ల ఆధునికీకరణ, విద్యుత్ భద్రతపై వినియోగదారుల అవగాహన కార్యక్రమాల గురించి వివరించారు. ఉదయం, సాయంత్రం 4:30 నుండి 6:30 గంటల వరకు విద్యుత్ వినియోగాన్ని తగ్గించి లోడ్ సమతుల్యతకు ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్ మాట్లాడుతూ, వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని తాగునీటి నిర్వహణ, పట్టణ వరదలు, ట్రాఫిక్ నియంత్రణ, పారిశుధ్యం, ప్రజారోగ్యానికి సంబంధించి సమగ్ర ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. డెంగ్యూ, మలేరియా తదితర దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల నియంత్రణకు జీహెచ్ఎంసీ, వైద్య ఆరోగ్య శాఖలు సమన్వయంతో ప్రత్యేక కృషి చేస్తుందని అన్నారు. విపత్తు నిర్వహణ బృందాలు అప్రమత్తంగా ఉన్నాయని, దోమల వ్యాప్తి నివారణ చర్యలను మరింత వేగవంతం చేశామని, ఇంజినీరింగ్ లోపాలను సత్వరమే పరిష్కరిస్తున్నామని తెలిపారు.భూగర్భ జలాల శాఖ అధికారులు మండలాల వారీగా భూగర్భ జలాల స్థాయిలను అంచనా వేసి నిరంతర పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు. భూగర్భ జలాల పర్యవేక్షణ, సంరక్షణను బలోపేతం చేసేందుకు జిల్లా స్థాయి గ్రౌండ్ వాటర్ టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. వాల్టా చట్టం అమలు, భూగర్భ జలాల వినియోగ నియంత్రణ, రోజువారీ భూగర్భ జలాల పర్యవేక్షణ, వర్షపు నీటి సంరక్షణ , అవసరం లేని కొత్త బోర్‌వెల్ల తవ్వకాలను నిలిపి వేయడం జరుగుతుందని అన్నారు. చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ సురేందర్ మాట్లాడుతూ, జిల్లాలో సాధారణంగా ఈ కాలానికి 214.1 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా 124.3 మిల్లీమీటర్ల వర్షపాతం మాత్రమే నమోదై 42 శాతం వర్షపాత లోటు ఉన్నట్లు తెలిపారు. 2.5 మిల్లీమీటర్లకు పైగా వర్షం కురిసిన రోజులను పరిగణనలోకి తీసుకుంటే ఇప్పటివరకు కేవలం 10 వర్షపు రోజులు మాత్రమే నమోదయ్యాయని, గత ఏడాది ఇదే కాలంలో 165.3 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైందన్నారు. మండలాల వారీగా గోల్కొండ, బహదూర్‌పురా మండలాల్లో మాత్రమే సాధారణానికి సమీప వర్షపాతం నమోదైందని, మిగిలిన 12 మండలాల్లో వర్షపాత లోటు ఉందని, ఎల్ నినో ప్రభావంతో ఉష్ణోగ్రతలు 2 నుండి 3 డిగ్రీల సెల్సియస్ వరకు పెరగడం వల్ల వాతావరణం లో మార్పులు చోటుచేసుకుని వర్షపాతం తగ్గడంతో పాటు భూగర్భ జలాల పునర్భరణ కూడా తగ్గుతోందని అధికారులు వివరించారు.జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ, డెంగ్యూ, మలేరియా తదితర దోమల ద్వారా వ్యాపించే వ్యాధులు, సీజనల్ వ్యాధులపై నిఘాను మరింత బలోపేతం చేసినట్లు తెలిపారు. జీహెచ్ఎంసీతో పాటు ఇతర శాఖల సమన్వయంతో వ్యాధుల పర్యవేక్షణ, దోమల నియంత్రణ, ముందస్తు గుర్తింపు, వేగవంతమైన స్పందన, ప్రజారోగ్య సన్నద్ధత చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు.చీఫ్ రేషనింగ్ ఆఫీసర్ రాజిరెడ్డి, పౌర సరఫరాల శాఖ అధికారులు ప్రజా పంపిణీ వ్యవస్థ కింద చేపట్టిన సన్నద్ధతను సమీక్షిస్తూ, నిత్యావసర వస్తువుల తగిన బఫర్ నిల్వలు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ఎలాంటి పరిస్థితుల్లోనైనా నిత్యావసర వస్తువుల సరఫరా, పంపిణీ నిరంతరాయంగా కొనసాగేందుకు అవసరమైన ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసినట్లు వివరించారు.జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా మాట్లాడుతూ ప్రభుత్వ సూచనలకు అనుగుణంగా ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేస్తూ ముందస్తు ప్రణాళికలతో సంసిద్ధంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. అలాగే విద్యుత్ త్రాగు నీటి నిలువలు సరఫరా విధానాన్ని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ప్రజలలో విస్తృత అవగాహన కల్పిస్తామని వృధాను నివారించటమే ముఖ్య ఉద్దేశంగా పటిష్ట చర్యలు చేపట్టడం జరుగుతుందని కలెక్టర్ వివరించారు. అలాగే మంత్రులు, ప్రజాప్రతినిధుల సూచనలు, శాఖల అభిప్రాయాలను సమగ్ర జిల్లా కంటింజెన్సీ కార్యాచరణ ప్రణాళికలో పొందుపరుస్తామని తెలిపారు. ఈ కార్యాచరణ ప్రణాళికలో సమస్యాత్మక ప్రాంతాలు, తాగునీటి నిర్వహణ, భూగర్భ జలాల సంరక్షణ, విద్యుత్ నిర్వహణ, ప్రజారోగ్య సన్నద్ధత, నిత్యావసర వస్తువుల నిర్వహణ, అంతర్‌శాఖ సమన్వయం వంటి అంశాలను పొందుపరుస్తామని తెలిపారు. భూగర్భ జలాల పర్యవేక్షణ, ప్రజా అవగాహన, బోర్ వేల్స్ నియంత్రణ, సంరక్షణ చర్యలను మరింత బలోపేతం చేసి జిల్లా ఇన్‌చార్జి మంత్రికి, అనంతరం ప్రభుత్వానికి కార్యాచరణ ప్రణాళికను సమర్పిస్తామని కలెక్టర్ వివరించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) జితేందర్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి నారాయణ, ఆర్‌డీఓలు సాయిరాం, రామకృష్ణ, ఖైరతాబాద్ తహసీల్దార్ ప్రేమ్ కుమార్, చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ డా .సురేందర్, సి ఆర్ ఓ రాజిరెడ్డి, జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనివాస్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పి. శ్రీనివాస్, భూగర్భ జలాల శాఖ అధికారులు, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి ప్రవీణ్, జీహెచ్ఎంసీ అదనపు కమిషనర్లు, జోనల్ కమిషనర్లు, మెట్రో వాటర్ బోర్డు, భూగర్భ జలాలు, ప్రణాళిక, రెవెన్యూ, వైద్య ఆరోగ్య, పౌర సరఫరాలు తదితర శాఖల సీనియర్ అధికారులు పాల్గొన్నారు.



# రామనీతి - కృష్ణనీతి




భారతదేశ సాంస్కృతిక విశిష్టతలో శ్రీరాముడు, శ్రీకృష్ణుడు ఇద్దరూ మహావిష్ణువు అవతారాలుగా నీరాజనాలు అందుకుంటున్నప్పటికీ, వారి జీవన యానాలు, పాలనా రీతులు, రాజకీయ వ్యూహాలు పరస్పర విరుద్ధమైన కోణాలను ఆవిష్కరిస్తాయి. ఒకరు నిశ్చలమైన నియమనిష్ఠలకు అద్దం పడితే, మరొకరు చతురతతో కూడిన వ్యూహాత్మక ఆలోచనకు నిదర్శనంగా నిలుస్తారు. ఈ వ్యత్యాసాన్ని కేవలం పౌరాణిక ఘట్టాల స్వభావ భేదంగా మాత్రమే చూడకూడదు. ఈ రెండు భిన్నమైన రాజకీయ నమూనాలను సమగ్రంగా విశ్లేషిస్తే, ఆధునిక పరిపాలనా రంగానికి, నేటి ప్రజాస్వామ్య వ్యవస్థలకు ఎన్నో అద్భుతమైన రాజకీయ పాఠాలు, మార్గదర్శకాలు లభిస్తాయని ప్రముఖ విశ్లేషకులు స్పష్టం చేస్తున్నారు.శ్రీరాముడిని జగమంతా మర్యాదా పురుషోత్తముడు అని అత్యంత పవిత్రంగా పిలవడం వెనుక లోతైన ధర్మసూత్రాలు దాగి ఉన్నాయి. రాముడి సమగ్ర జీవిత ప్రయాణం కేవలం సంప్రదాయ నియమాలకు కట్టుబడి, ఎలాంటి క్లిష్ట పరిస్థితుల్లోనూ వాటిని దాటని కఠినమైన నిబద్ధతతో సాగింది. తండ్రి ఇచ్చిన మాటను నిలబెట్టడం కోసం త్యజించి, ఏకవస్త్రంతో రాజ్యాన్ని వదులుకుని అడవులకు వెళ్లడం రామచరిత్రలో అత్యంత కీలకమైన అధ్యాయం. అలాగే ప్రజాభిప్రాయాన్ని అత్యున్నతంగా గౌరవిస్తూ సీతాదేవిని కాననాలకు పంపడం వంటి చారిత్రాత్మక నిర్ణయాలు ఆయన పాలనా విధానంలోని ఒక ముఖ్యమైన సూత్రాన్ని సుస్పష్టం చేస్తాయి. వ్యక్తిగత సుఖసంతోషాల కంటే సమాజ వ్యవస్థాగత విలువలకే రాజ్యాంగబద్ధ ప్రాధాన్యం ఇవ్వాలని రాముడి ప్రవర్తన చాటిచెప్పింది.రామరాజ్యమనే భావన ఈనాటికీ ప్రపంచవ్యాప్తంగా ఆదర్శవంతమైన పరిపాలనకు ఒక గొప్ప కొలమానంగా నిలుస్తోంది. రాజ్యాధికారం చెలాయించే పాలకుడు కేవలం అధికార బలంతో, సైన్యంతో కాదు, తన సొంత ప్రవర్తన, ఆదర్శవంతమైన తీరు ద్వారానే సమాజాన్ని నడిపించాలి అనే ప్రాథమిక సూత్రం ఇక్కడ కేంద్రబిందువుగా ఉంటుంది. రాముడి నమూనాలో రాజు ప్రజలకు నిత్యం ఒక మార్గదర్శిగా జీవించాలి. తన వ్యక్తిగత జీవితంలో సైతం అవే కఠిన నిబంధనలను పాటించాల్సి ఉంటుంది. ఈ కారణంగానే రాముడి పాలనా శైలిని రూల్–బేస్డ్ లేదా నియమాధారిత రాజకీయ నమూనాగా రాజనీతి నిపుణులు అభివర్ణిస్తారు. ఇక్కడ చట్టం, ధర్మం, సమాజ సంప్రదాయం అనేవి ఎప్పటికీ మార్చలేని దిశానిర్దేశకాలు.

అయితే ఈ నియమాధారిత నమూనాలో ఒక తీవ్రమైన సంక్లిష్టత కూడా ఉంది. నియమాలను, చట్టాలను కచ్చితంగా పాటించాలనే కఠినమైన తాపత్రయంలో కొన్నిసార్లు వ్యక్తిగత న్యాయం త్యాగం కాక తప్పదు. సీతా పరిత్యాగం ఘట్టం ఇందుకు స్పష్టమైన ఉదాహరణగా నిలుస్తుంది. ప్రజాభిప్రాయానికి ప్రాధాన్యమిచ్చే ప్రజాస్వామ్య స్ఫూర్తి ఇందులో కొట్టొచ్చినట్లు కనిపించినప్పటికీ, అదే సమయంలో వ్యక్తిగత బంధాలపై వ్యవస్థ రుద్దే అపరిమిత ఒత్తిడిని కూడా ఇది ఎత్తిచూపుతుంది. రాముడి పరిపాలనా నమూనా అత్యంత ఆదర్శవంతమైనదే అయినప్పటికీ, అది కొంతవరకు కఠినమైనదిగా, మారుతున్న కాలానికి అనుగుణంగా మారలేని మొండిదిగా కూడా కనిపిస్తుంది.దీనికి పూర్తిగా భిన్నమైన శైలితో శ్రీకృష్ణుడి చారిత్రాత్మక జీవితం సాగుతుంది. కృష్ణుడు స్వయంగా ఎలాంటి రాజ్యాధికార పీఠాన్ని అధిరోహించకపోయినప్పటికీ, ద్వాపరయుగపు సంక్లిష్ట రాజకీయాలలో అత్యంత కీలకమైన దౌత్య శక్తిగా నిలిచాడు. ఆయన రాజకీయ వ్యూహం ఎప్పుడూ ఒకే రకమైన మూసలో బంధించి ఉండదు. అది సమయస్ఫూర్తిని బట్టి, సందర్భాన్ని బట్టి రూపాంతరం చెందుతుంది. మహాభారత కురుక్షేత్ర సంగ్రామంలో అర్జునుడికి బోధించిన పవిత్ర గీతోపదేశం మొదలుకొని, శిశుపాలుని వధ వరకు కృష్ణుడి ప్రతి ముందడుగు అంతిమ ఫలితాన్ని దృష్టిలో పెట్టుకుని తీసుకున్నదే తప్ప, కేవలం యాంత్రికంగా పాత నియమాలను అనుసరించి తీసుకున్నది కాదు.

కృష్ణుడి రాజనీతి సూత్రాలలో అంతిమ ధర్మ సంరక్షణ కోసం ఏ మార్గాన్ని ఎంచుకున్నా అది న్యాయసమ్మతమే అనే కీలక భావన స్పష్టంగా కనిపిస్తుంది. భీష్ముడు, ద్రోణుడు, కర్ణుడు వంటి ధనుర్విద్యారథులను ఓడించడానికి కృష్ణుడు అనుసరించిన యుక్తికరమైన వ్యూహాలు బాహ్యంగా వివాదాస్పదంగా అనిపించినప్పటికీ, మహాభారత కథా సందర్భంలో వ్యవస్థకు జరిగే పెద్ద అన్యాయాన్ని అరికట్టేందుకు అవి అత్యంత ఆవశ్యకమైన సాధనాలుగా చిత్రీకరించబడ్డాయి. ఇక్కడ లక్ష్యం, అంతిమ ఫలితం మాత్రమే ప్రధాన ప్రాధాన్యతను సంతరించుకుంటాయి. ఎంచుకునే మార్గం అనేది మారుతున్న పరిస్థితులను బట్టి మారే ఒక ప్రక్రియ మాత్రమే.ఈ కోణంలో విశ్లేషిస్తే కృష్ణుడి పరిపాలనా నమూనాను ఫలితాధారిత లేదా వ్యూహాత్మక రాజకీయ నమూనాగా చెప్పుకోవచ్చు. ఇది ఆధునిక కాలంలో దౌత్యవేత్తలు, రాజనీతిజ్ఞులు అనుసరించే వాస్తవిక రాజకీయ (రియల్‌పాలిటిక్) దృక్పథాన్ని పోలి ఉంటుంది. ఎక్కడ నైతికత, అవసరం రెండూ సమతూకంలో ఉంటాయో అక్కడ కృష్ణతత్వం ప్రత్యక్షమవుతుంది. అయితే ఇది కేవలం స్వార్థపూరిత అవకాశవాదం మాత్రం కాదు. ధర్మమనే అంతిమ పరమార్థాన్ని ఎప్పుడూ విస్మరించకుండా, దానిని సాధించే మార్గాన్ని మాత్రం సమయానుకూలంగా మలుచుకోవడం దీని ప్రత్యేకత.ఈ రెండు భిన్న నమూనాలను నిశితంగా పరిశీలిస్తే, ఇవి పైకి విరుద్ధంగా కనిపించినా, రాజనీతి శాస్త్రంలో రెండు అత్యంత ఆవశ్యకమైన కోణాలని బోధపడతాయి. రాముడి విధానం ప్రభుత్వ వ్యవస్థకు స్థిరత్వాన్ని, జనుల్లో విశ్వసనీయతను తెచ్చిపెడుతుంది. పాలకుడు తన మాటకు, చట్టానికి కట్టుబడి ఉంటాడనే భరోసా ప్రజల్లో నిండుతుంది. కానీ మారుతున్న అత్యవసర పరిస్థితులకు తక్షణమే స్పందించలేని పరిమితి దీనిలో ఉంటుంది. మరొకవైపు కృష్ణుడి విధానం అనువర్తనీయతను, సృజనాత్మకతను ప్రోత్సహిస్తుంది. తీవ్ర సంక్షోభ సమయాల్లో, అనుకోని అత్యవసర పరిస్థితుల్లో సరికొత్త పరిష్కారాలు కనుగొనేందుకు ఇది వీలుకల్పిస్తుంది. కానీ దీని దుర్వినియోగానికి అవకాశాలు చాలా ఎక్కువగా ఉంటాయి. లక్ష్యం నెరవేరితే మార్గం సమర్థనీయమే అనే ధోరణి చివరికి స్వేచ్ఛాయుత నియంతృత్వానికి దారితీసే ప్రమాదముంది.ఏ ఆధునిక ప్రజాస్వామ్య పరిపాలనా వ్యవస్థ అయినా పూర్తిగా ఒకే నమూనాపై ఆధారపడి నడవలేదు. రాజ్యాంగబద్ధత, చట్టబద్ధ పాలన అనేవి రామతత్వానికి సూచికలైతే, అంతర్జాతీయ దౌత్యనీతి, సంక్షోభ నిర్వహణ, సమయోచిత నిర్ణయాలు అనేవి కృష్ణతత్వానికి ప్రతీకలు. గొప్ప నాయకుడనేవాడు ఈ రెండు తత్వాల మధ్య నిరంతరం సమతూకాన్ని కాపాడుకోగలగాలి.ప్రస్తుత ఆధునిక ప్రజాస్వామ్య వ్యవస్థలలో నూతన పాలకులు తరచూ ఈ రెండు ధోరణుల మధ్య తీవ్రమైన ఒత్తిడిని ఎదుర్కొంటున్నారు. చట్టబద్ధత, పారదర్శకత పాటించాలనే సామాజిక ఒత్తిడి ఒకవైపు ఉంటే, దేశీయ భద్రత, రాజకీయ మనుగడ కోసం వ్యూహాత్మక నిర్ణయాలు తీసుకోవాల్సిన ఆవశ్యకత మరొకవైపు ఉంటుంది. అతిగా రామతత్వాన్ని అనుసరిస్తే పరిపాలన వేగం తగ్గి, మారుతున్న కాలానికి అనుగుణంగా లేనిదిగా మారే ప్రమాదముంది. అలాగే అతిగా కృష్ణతత్వాన్ని అనుసరిస్తే వ్యవస్థాగత విలువలు క్షీణించి, అధికార దుర్వినియోగానికి మార్గం సుగమమవుతుంది.కాబట్టి శ్రీరాముడు, శ్రీకృష్ణుడు అనేవారు కేవలం పౌరాణిక పాత్రలు మాత్రమే కాదు. వారు పరిపాలనా తత్వశాస్త్రంలోని రెండు ధ్రువాలను సూచించే సజీవ ప్రతీకలు. ఒకటి స్థిరత్వాన్ని ఇస్తే, మరొకటి అనువర్తనీయతను అందిస్తుంది. వీటిలో ఏది గొప్పది అని తేల్చడం కంటే, ఏ సందర్భంలో ఏ శైలి అవసరమో సరైన సమయంలో గుర్తించగలగడమే నిజమైన రాజనీతిజ్ఞత. చివరగా, భారతీయ సమాజం ఈ రెండు నమూనాలనూ ఏకకాలంలో ఆరాధించడం వెనుక లోతైన తత్వముంది. ధర్మం అనేది ఒకవైపు స్థిరమైనదిగానూ, మరొకవైపు సందర్భానుసారంగా వ్యాఖ్యానించదగినదిగానూ ఉండాలనే అవగాహనను ఇది ప్రతిబింబిస్తుంది. రాముడి నిష్ఠ, కృష్ణుడి చతురత ఈ రెండింటినీ సమర్థవంతంగా సమన్వయం చేసుకునే నాయకత్వమే నేటి ప్రపంచానికి అత్యంత అవసరం.



**డా. సూర్యదేవర రామకృష్ణ ,**
**Moral Philosopher, 9490754169**

# కుల వ్యవస్థ ఉన్నంత వరకు జాతీయ సంపద అందరిదీ కాదు..!

"జాతీయ సంపదను అందరికీ సమంగా పంచాలి" అనే ప్రతిపాదనపై మాజీ ఐపీఎస్ అధికారి ప్రవీణ్ కుమార్, మాజీ ఐఏఎస్ అధికారి మరియు మాజీ శాసనసభ్యుడు డాక్టర్ జయప్రకాష్ నారాయణ వ్యక్తం చేసిన అభిప్రాయాలు భారత సమాజంలోని లోతైన వైరుధ్యాలను బయటపెడుతున్నాయి. ఒకే దేశంలో, ఒకే రాజ్యాంగం పరిధిలో, ఉన్నత విద్య, పరిపాలనా అనుభవం కలిగిన ఇద్దరు వ్యక్తులు ఒకే అంశంపై పూర్తి భిన్నమైన అభిప్రాయాలను వ్యక్తం చేయడం యాదృచ్ఛికం కాదు. దీనిని కేవలం వ్యక్తిగత మేధస్సు, ఆర్థిక సిద్ధాంతాలు లేదా రాజకీయ అభిరుచుల తేడాగా చూడటం సరైన విశ్లేషణ కాదు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చూపించిన సామాజిక దృష్టిలో చూస్తే, భారతదేశంలో ప్రతి ఆలోచన వెనుక నిలిచిన అతిపెద్ద నిర్మాణం కుల వ్యవస్థ.అంబేద్కర్ తన జీవితమంతా ఒక ప్రాథమిక ప్రశ్నకు సమాధానం వెతికారు. భారతదేశం ఎందుకు సమానత్వ సమాజంగా మారడం లేదు? ఆయన సమాధానం స్పష్టమైనది. అసమానతకు మూల కారణం కేవలం ఆర్థిక వ్యవస్థ కాదు, కుల వ్యవస్థ. పేదరికం అనేది ఫలితం మాత్రమే, కారణం కాదు. కారణం కులం ద్వారా అవకాశాల పంపిణీ, గౌరవం, విద్య, ఆస్తి, అధికారాన్ని నియంత్రించిన సామాజిక నిర్మాణం."Annihilation of Caste"లో అంబేద్కర్ చేసిన అత్యంత గొప్ప విశ్లేషణ ఏమిటంటే, కుల వ్యవస్థ అనేది శ్రమ విభజన కాదు, శ్రమ చేసే మనుషుల విభజన. ప్రతి సమాజంలో పనుల విభజన ఉంటుంది. కానీ భారతదేశంలో పనులు మాత్రమే కాదు, ఆ పనులు చేసే మనుషుల జీవితాలనే జన్మతో శాశ్వతంగా బంధించారు. ఒకరు చదవాలి, ఒకరు పాలించాలి, ఒకరు వ్యాపారం చేయాలి, పెట్టుబడుదారులకు బానిసగా బతకాలి, మరొకరు సేవ చేయాలి అనే క్రమాన్ని ధర్మం పేరుతో స్థిరపరిచారు. ఇక్కడ ప్రతిభకు విలువ లేదు, జన్మకే విలువ ఉంది.ఈ నేపథ్యంలో జాతీయ సంపదను సమానంగా పంచాలనే ప్రశ్నను పరిశీలిస్తే, ముందుగా మరో ప్రశ్న అడగాలి. ఈ జాతీయ సంపద ఎవరి శ్రమతో ఏర్పడింది? రైతు, కార్మికుడు, చేతివృత్తిదారుడు, గని కార్మికుడు, పారిశుద్ధ్య కార్మికుడు, కూలీ — వీరి శ్రమ లేకుండా ఏ దేశమూ సంపదను సృష్టించలేదు. అయితే శ్రమ సామూహికమైతే, సంపదపై హక్కు ఎందుకు కొద్దిమందికే కేంద్రీకృతమైంది? అంబేద్కర్ దృష్టిలో దీనికి సమాధానం కుల వ్యవస్థే.భారతదేశంలో భూమి, విద్య, మూలధనం, పాలనా అధికారం, సామాజిక గౌరవం తరతరాలుగా కొన్ని వర్గాల చేతుల్లోనే కేంద్రీకృతమయ్యాయి. మరోవైపు ఉత్పత్తి చేసే వర్గాలు సంపదను సృష్టించాయి కానీ యాజమాన్యాన్ని పొందలేదు. అందువల్ల ప్రస్తుత సంపద పంపిణీని సహజమైనదిగా చూపించడం చరిత్రను విస్మరించడం అవుతుంది.

"States and Minorities"లో అంబేద్కర్ మరింత ముందుకు వెళ్లి ఆర్థిక ప్రజాస్వామ్యానికి స్పష్టమైన రూపకల్పన చేశారు. కీలక పరిశ్రమలు, బీమా, ప్రధాన ఆర్థిక రంగాలు ప్రభుత్వ యాజమాన్యంలో ఉండాలని, భూమి జాతీయ ఆస్తిగా మారాలని, వ్యవసాయం సామూహిక పద్ధతిలో సాగాలని ఆయన ప్రతిపాదించారు. ఈ ఆలోచనల ఉద్దేశ్యం సంపదను ఎవరి నుంచి లాక్కోవడం కాదు, సంపదపై చారిత్రకంగా ఏర్పడిన ఏకాధికారాన్ని విచ్ఛిన్నం చేయడం. ఆయనకు రాజకీయ ప్రజాస్వామ్యం మాత్రమే సరిపోదు. ఆర్థిక ప్రజాస్వామ్యం లేకపోతే రాజకీయ ప్రజాస్వామ్యం కూడా కొద్దిమందికే ఉపయోగపడుతుందని ఆయన హెచ్చరించారు.ప్రవీణ్ కుమార్, జయప్రకాష్ నారాయణల అభిప్రాయ భేదాన్ని కూడా ఈ కోణంలో అర్థం చేసుకోవాలి. ఇది ఇద్దరి వ్యక్తిగత నైతికతల మధ్య పోటీ కాదు. భారత సమాజంలోని రెండు అనుభవాల మధ్య ఉన్న వైరుధ్యం. ఒక వర్గానికి ప్రస్తుత వ్యవస్థ సహజంగా కనిపిస్తుంది. మరో వర్గానికి అదే వ్యవస్థ చారిత్రక అన్యాయంగా కనిపిస్తుంది. అంబేద్కర్ దీనినే "గ్రేడెడ్ ఇనీక్వాలిటీ" అని పిలిచారు. భారతదేశంలో అసమానత రెండు వర్గాల మధ్య మాత్రమే ఉండదు. ప్రతి స్థాయిలో ఒక వర్గం మరొక వర్గంపై ఆధిపత్యం కలిగి ఉండేలా కుల వ్యవస్థ నిర్మించబడింది.అంబేద్కర్ రాజ్యాంగ సభలో చేసిన ప్రసంగాలలో ఒక ముఖ్యమైన హెచ్చరిక చేశారు. రాజకీయ సమానత్వం రాజ్యాంగం ఇస్తుంది. కానీ సామాజిక, ఆర్థిక అసమానతలను సమాజం కొనసాగిస్తే ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడుతుంది. ఓటు హక్కు అందరికీ ఉండవచ్చు. కానీ విద్య, భూమి, ఉద్యోగం, గౌరవం, అవకాశాలు కొద్దిమందికే పరిమితమైతే ప్రజాస్వామ్యం కేవలం రూపకల్పనగా మిగిలిపోతుంది.అందుకే ఆయన స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం అనే మూడు విలువలను విడదీయరాని సిద్ధాంతాలుగా పేర్కొన్నారు. సమానత్వం లేకుండా స్వేచ్ఛ బలవంతుల ఆయుధమవుతుంది. సౌభ్రాతృత్వం లేకుండా సమానత్వం నిలవదు. కుల వ్యవస్థ ఈ మూడు విలువలకు విరుద్ధమైన నిర్మాణం.

ఇక్కడ అత్యంత ముఖ్యమైన ప్రశ్న ఏమిటంటే, కుల వ్యవస్థ కొనసాగుతున్నంత కాలం జాతీయ సంపదను సమానంగా పంచడం సాధ్యమా? అంబేద్కర్ సమాధానం "కాదు". ఎందుకంటే సంపద అనేది కేవలం డబ్బు కాదు. విద్య సంపదే. భూమి సంపదే. ఉద్యోగ అవకాశాలు సంపదే. సామాజిక గౌరవం కూడా సంపదే. ఇవన్నీ కుల ఆధారంగా పంపిణీ అవుతున్నప్పుడు కేవలం ఆదాయాన్ని పంచడం ద్వారా సమానత్వం రాదు.

కాబట్టి కుల నిర్మూలన సామాజిక సంస్కరణ మాత్రమే కాదు, అది ఆర్థిక విప్లవానికి కూడా పునాది. కుల వ్యవస్థ కూలిపోకపోతే సంపద సమాన పంపిణీ అసాధ్యం. సంపద సమానంగా పంచకపోతే ప్రజాస్వామ్యం అసంపూర్ణం. అందుకే అంబేద్కర్ సామాజిక విప్లవాన్ని రాజకీయ విప్లవం కంటే ముందుగా ఉంచారు.ఈ నేపథ్యంలో జాతీయ సంపద పంపిణీపై జరుగుతున్న చర్చను వ్యక్తుల మధ్య వాదనగా కాకుండా భారత సమాజ నిర్మాణంపై చర్చగా చూడాలి. వ్యక్తులు మారవచ్చు. ప్రభుత్వాలు మారవచ్చు. కానీ కుల వ్యవస్థ కొనసాగితే అసమానత కొత్త రూపాల్లో తిరిగి పుడుతుంది. అందువల్ల భారతదేశం నిజమైన రాజ్యాంగ రాజ్యంగా మారాలంటే కుల వ్యవస్థను పూర్తిగా నిర్మూలించే దిశగా చట్టపరమైన, విద్యాపరమైన, సామాజిక, ఆర్థిక చర్యలు తీసుకోవాలి. నాణ్యమైన విద్య అందరికీ హక్కు కావాలి. భూమి, మూలధనం, ఉపాధి అవకాశాలు కొద్దిమందికే పరిమితం కాకూడదు. సామాజిక గౌరవం జన్మ ఆధారంగా కాకుండా మానవత్వం ఆ ధార ంగా నిర్ణయించబడాలి.డాక్టర్ అంబేద్కర్ ఒక సందర్భంలో ప్రజాస్వామ్యాన్ని ,సహజీవనం చేసే విధానం గా అభివర్ణించారు. ఆ సహజీవనం కుల వ్యవస్థలో అసాధ్యం. ఎందుకంటే కులం సమాన మనుషులను అంగీకరించదు. అది శాశ్వత అసమానతను ధర్మంగా ప్రకటిస్తుంది. అలాంటి సమాజంలో జాతీయ సంపద గురించి మాట్లాడటం అంటే అసమాన పునాదిపై సమాన భవనం కట్టాలని ప్రయత్నించినట్టే. కాబట్టి "జాతీయ సంపదను అందరికీ సమంగా పంచాలి" అనే నినాదం కేవలం ఆర్థిక నినాదం కాదు. అది సామాజిక న్యాయం కోసం చేసే పిలుపు. అయితే ఆ పిలుపు సార్థకమవ్వాలంటే ముందుగా కుల వ్యవస్థ అనే మూల సమస్యను ఎదుర్కోవాలి. కుల నిర్మూలన లేకుండా సంపద సమాన పంపిణీ జరగదు. సంపద సమాన పంపిణీ లేకుండా రాజ్యాంగం ప్రకటించిన సామాజిక, ఆర్థిక న్యాయం వాస్తవం కాదు. ఇదే అంబేద్కర్ చూపించిన మార్గం. ఇదే భారతదేశం సమానత్వ రాజ్యంగా మారడానికి అవసరమైన చారిత్రక కర్తవ్యం.



**మన్నారం నాగరాజు**
**సామాజిక రాజకీయ విశ్లేషకులు**

# దండుమైలారం గ్రామంలో కబ్జాకు గురైన గ్రామ కంఠ భూమిని ఇళ్ల స్థలాలకు కేటాయించాలి

- **సిపిఎం పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య డిమాండ్**



**ఇబ్రహీంపట్నం వెలుతురు జూలై 20:**

ఇబ్రహీంపట్నం దండు మైలారం గ్రామంలో కబ్జాకు గురైన గ్రామకంఠం భూమిని కాపాడి ఇళ్ల స్థ లాల కు కేటాయించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం రెవెన్యూ డివిజ నల్ అధికారి శ్రీనివాస్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు ఈసందర్భంగా సిపిఎం పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య మాట్లాడుతూ దండుమైలారం గ్రామంలో జనార్ధన్ రెడ్డి క బ్జా చేసిన గ్రామకంఠ భూమిని ఇంటి స్థలాలకు కేటాయించాలన్నారు నిజాం నవాబు కింద భూ స్వామిగా ఉన్న తం గడపల్లి అనంతరెడ్డి గ్రామంలో 500 ఎకరాల పట్టాదారన్నారు దున్నేవానికి భూమి కావాలని జరిగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంతో అనంతరెడ్డి దండుమైలార ని వదిలి వెళ్లాడన్నారు కబ్జాకు గురైన భూమిలో భూస్వామి అనంతరెడ్డి గెస్ట్ హౌస్ నిర్మించారు అందులో వెట్టి చాకిరి చేయని వారిపై అనేక కఠినమైన శిక్షలు విధించే వారిని ఆవేదనవ్యక్తం చే శారు దండుమైలారం ప్రాంత నుంచి 1955 సంవత్సరంలో వెళ్లి పోయిన అనంతరెడ్డి ఆస్తులను దండుమైలారం గ్రామానికి చెందిన తాడూరు నారాయణరెడ్డి ఆక్రమించారన్నారు అనంతరం త న కుమారుడైన తాడూరు జనార్ధన్ రెడ్డి అధీనంలో ఉందన్నారు జనార్ధన్ రెడ్డి కబ్జాలో ఉన్న4ఎ కరాల గ్రామకంఠ భూమిని ఇళ్ల స్థలాలకు కేటాయించాలన్నారు 2007 సంవత్సరంలో దాదాపు 200 మంది కి దండుమైలారంలో ఇండ్లస్థలాల ప్రభుత్వం పట్టాలు మంజూరు చేశారు ఇప్పటికీ స్థలం కేటాయించ లేదు వారికి ఈగ్రామకంఠ భూమిని కేటాయించాలి ఇంకా ఇంటి స్థలాలు లేని నిరుపేదలను గుర్తించి అర్హులైన వారికి ఇండ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు ఈకా ర్యక్ర మంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సామెల్ మండల కార్యదర్శి బుగ్గరాములుజిల్లా క మిటీ సభ్యులు చాతళ్లజంగయ్య జగన్ మండల కమిటీ సభ్యులు గుడేటి జంగయ్య లింగస్వామి సి పిఎం నాయకులు యాదగిరి కాకి రమేష్ కాస మల్లేష్ మంకు జంగయ్య లింగం తదితరులు పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం విద్యార్థుల ఆధ్వర్యంలో ఆరుట్ల గ్రామ అంగన్ వాడిలో తల్లులకు అవగాహన కార్యక్రమం

**మంచాల వెలుతురు జూలై 20:**



మంచాల మండలం ఆరుట్ల గ్రామంలోని 2వ అంగన్‌వాడి కేంద్రంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం కాలేజ్ ఆఫ్ కమ్యూనిటీ సైన్స్ సైఫాబాద్ హైదరాబా ద్‌కు చెందిన బిఎస్‌సి నాలుగో సంవత్సరం విద్యార్థులు గ్రామీణ అవుట్‌రీచ్ కార్యక్రమంలో భా గంగా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈకార్యక్రమాన్ని మానవ అభివృద్ధి మరియు కుటుంబ అధ్యయనాలు విభాగం మరియు ఆహారం మరియు పోషణ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించారు మానవ అభివృద్ధి మరియు కుటుంబ అధ్యయనాలు విభాగం విద్యార్థులు పి ల్లల మొదటి సంవత్సరం ఎదుగుదల దశలు శిశు సంరక్షణపిల్లల శారీరక మానసిక ఎదుగుదల ప్రాముఖ్యతపై తల్లులకు అవగాహన కల్పించారు పిల్లల ఎదుగుదలలో ఏవైనా ఆలస్యాలు క నిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారుఅదేవిధంగా ఆహారం మరియు పోషణ విభాగం విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత చేతులు శుభ్రంగా కడుక్కోవడం పరిశుభ్రమైన ఆహా రం తీసుకోవడం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం వంటి అంశాలపై వివరించారు తల్లి మరి యు బిడ్డఆరోగ్య రక్షణలో వ్యక్తిగత పరిశుభ్రత కీలకపాత్ర పోషిస్తుందని తెలిపారు కార్యక్ర మం లో చార్టులు చేతితో గీసిన చిత్రాలు రంగుల బొమ్మలను ఉపయోగించి సులభమైన భాషలో అంశాలను వివరించడంతో తల్లులు ఆసక్తిగా పాల్గొని తమ సందేహాలను నివృత్తి చేసుకున్నా రుఈకార్యక్రమంలో అంగన్‌వాడి టీచర్ ఆశాకార్యకర్తలు, ఏఎన్‌ఎం గర్భిణీలు బాలింత లు.ప్రీ – స్కూల్ పిల్లల తల్లులు మరియు కాలేజ్ ఆఫ్ కమ్యూనిటీ సైన్స్ విద్యార్థులుపాల్గొన్నా రు.గ్రామీ ణ మహిళల్లో శిశు సంరక్షణ పిల్లల ఎదుగుదల మరియు వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన పెం పొందించడంలో ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగకరంగా నిలిచిందని అభిప్రాయపడ్డారు.

# చింతపట్ల గ్రామంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో వీధుల్లో తిరుగుతూ సమస్యలు తెలుసు తెలుసుకున్న నాయకులు

- **సమస్యల సుడిగుండంలో చింతపట్ల గ్రామం సిపిఎం పార్టీ గ్రామ ఉపసర్పంచ్ కాయితి శ్రీనివాస్ రెడ్డి**



**యాచారం వెలుతురు జులై 20;**

యాచారం మండల పరిధిలోని చింతపట్ల గ్రామంలో నెలకొన్న స్థానిక సమస్యలపైన సిపిఎం పా ర్టీ బృందం పరిశీలన,చింతపట్ల గ్రామ సిపిఎం పార్టీ ఉపసర్పంచ్ కాయితి శ్రీనివాస్ రెడ్డి మా ట్లా డుతూ గ్రామంలో అనేకరకాల సమస్యలు ఎన్నోఉన్నాయని వాటిని సిపిఎం పార్టీ బృందంతో సోమవారం రోజున గ్రామం మొత్తం తిరిగి పరిశీలన చేసాము అన్నారు గ్రామంలో అండర్ డ్రైనే జీలు సమస్య ఎంతగానో ఉందనిఎస్సీ వాడలో అంగన్వాడి నుంచి మొదలుకొని చెక్కలక్ష్మమ్మ ఇంటి వరకు ఈ అండర్ డ్రైనేజీ సమస్య ఇంకా కొనసాగుతూనే ఉంది అన్నారు అట్లాగే గ్రామం లో వార్డుల వారీగా తిరిగిన క్రమంలో 9వ వార్డులో కనుక చూస్తే వీరబొమ్మల వెంకటయ్య ఇంటి నుంచి ఎస్సీవాడలో పసుల ఆసుపత్రి వరకు పెద్దఅండర్ డ్రైనేజీ ఇప్పటివరకు ఎలాంటి పను లు చేయడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు గత రెండు మూడు దశాబ్దాల నుంచి ఈ అండర్ డ్రైనేజ్ కి మోక్షం ఇప్పటివరకు లేదని దాదాపుగా 20,30 సంవత్సరాల నుంచి ఓపెన్ గా ఉన్నటువంటి ఈ డ్రైనేజీని అధికారులు పట్టించుకోవాలని అన్నారు. ఎస్సీ వాడలో రెండు బోర్లు వాడకంలో లేవు జోగు రాములయ్య ఇంటి వద్ద ఉన్న బోరు బావి వాడుకలోకి తేవాలని ఎస్సీ కాలనీవాసులు కోరుతున్నారు బీసీ ఏరియాలో పరిస్థితి ఇంకా అదో పరిస్థితిలో ఉంది అ న్నారు పిరాటి వెంకటయ్య ఇంటి నుంచి కాక్లారం లక్ష్మారెడ్డి ఇంటి వరకు సిసి రోడ్డు ఇప్పటికి పెండింగ్లో ఉంది అన్నారు. మన గ్రామంలో సమస్యలు వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను సిపిఎం పార్టీగా మేము డిమాండ్ చేస్తున్నాము అన్నారు ఏడో వార్డులో పరిస్థితి వీధిలైట్లు దూరంగా ఉన్నట్టు సిపిఎం పార్టీ బృందం గుర్తించింది మహమ్మద్ షకీల్ ఇంటి నుంచి దేశిడి యాదయ్య ఉంటున్న ఈ ఏరియాలో వీధి తంబాల సమస్య నెలకొన్నది ఈ సమస్యలు అన్నింటిని ఉన్నత అధికారులు మండల అధికారులు గ్రామ అధికారులు తక్షణమే ఈ సమస్య ను పరిష్కరించాలని ఆయన కోరారు లేనియెడల సిపిఎంపార్టీ చింతపట్ల గ్రామశాఖల తరపున పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని డిమాండ్ చేశారుఈకార్యక్రమంలో మండల కమిటీ సభ్యుడు పిరాటి వెంకటయ్య, ఆలంపల్లి జంగయ్యచింతపట్ల సిపిఎం శాఖ కార్యదర్శిలు సిహెచ్ సత్యం కుంటుర గిరికాంత్,అచ్చును రమేష్ మోత్కుపల్లి రమేష్ మస్కుశివలీల గణేష్ కోరింక రమేష్ కొండ్రు శీను కాకులారం యాదగిరి జి ప్రభాకర్ నారుమల్ల నరసింహ జిల్లా శేఖర్ సిద్ధగొని కాటంరాజు మస్కు ప్రశాంత్ సిపిఎం పార్టీ కార్యకర్తలు తదితర గ్రామ ప్రజలతో కలిసి కార్యక్రమాన్ని కొనసాగించారు.

# ఆరుట్ల గ్రామంలో శ్రీశ్రీశ్రీ కంతమహేశ్వరస్వామి దేవాలయంలో శివ స్వాముల గురుస్వామి లొంగరీ యాదగిరి ఆధ్వర్యంలో 20వ సోమవారం అన్నదాన కార్యక్రమం

- **అన్నదాన ప్రభువు గంటరవీందర్ రెడ్డి**



**మంచాల వెలుతురు జూలై 20:**

మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో శ్రీశ్రీశ్రీకంతమహేశ్వరస్వామి దేవాలయంలో ప్రతిసోమ వా రం రోజు గౌడసంఘం పెద్దలు దాతల సహకారంతో శివస్వాముల గురుస్వామి లొంగరీ యాదగి రి అన్నదాన కార్యక్రమం ఏర్పాటుచేస్తున్నారు ఈసోమవారం అన్నదాన ప్రభువు గంట రవీందర్ రెడ్డి ముందుగా కంతమహేశ్వరస్వామికి శివ లింగానికి ప్రత్యేక పూజలు చేసిన అన్నదానప్రభువు గంట రవీందర్ రెడ్డి కుటుంబసభ్యులు.శివస్వాముల గురుస్వామి లొంగరి యాదగిరి అయ్యప్ప స్వాముల గురుస్వామి కావలి శ్రీనివాస్ ముదిరాజ్ భక్తులు వేదిరే రమణరెడ్డి అనంతరం అన్న దాన కార్యక్రమం ప్రారంభించారు ఈకార్యక్రమంలోఅంతటి రాజుగౌడ్ వైయస్సార్ మాధగోని జం గయ్యగౌడ్ అంతటి దశరథ గౌడ్ పాశంబాలరాజు గౌడ్ కాసుల జంగయ్య బుస్సు నరేష్ ముది రాజ్ దొడ్డి జంగయ్య గంట సంతోష్ రెడ్డి రాఘవేందర్ రెడ్డి రావుల పర్వతాలు భక్తులు పెద్దఎ త్తున పాల్గొని అన్నదానప్రసాదం స్వీకరించారు.

# ద్వారకామై నగర్ సంక్షేమ సంఘం ఎన్నికల్లో రాచకొండ కిష్టయ్య ప్యానెల్ ఘన విజయం





**హయత్‌నగర్ వెలుతురు జూలై 20:**

హయత్‌నగర్‌లోని ద్వారకామై నగర్ నివాసుల సంక్షేమ సంఘం ఎన్నికల్లో రాచకొండ కిష్టయ్య ప్యానెల్ ఘన విజయం సాధించింది. సంఘం అధ్యక్ష పదవికి పోటీ చేసిన రాచకొండ కిష్టయ్య తన సమీప ప్రత్యర్థి సురేందర్‌పై 142 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు.ఈ ఎన్నికల్లో రాచకొండ కిష్టయ్య ప్యానెల్‌కు చెందిన ఎనిమిది మంది అభ్యర్థులు అత్యధిక మెజారిటీతో గెలుపొందారు. వైస్ ప్రెసిడెంట్లుగా వి. మనోహర్ దేవి, పి. వెంకటేష్ యాదవ్, ప్రధాన కార్యదర్శిగా ఎం.ఎం. రావు, ఆర్గనైజింగ్ సెక్రటరీగా జి. మల్లేష్ గౌడ్, జాయింట్ సెక్రటరీలుగా శ్రీ విష్ణుమూర్తి, వై. రాజ్‌కుమార్, ట్రెజరర్‌గా కే. సునీత ఎన్నికయ్యారు.రాచకొండ కిష్టయ్య ప్యానెల్‌కు చెందిన ఎనిమిది మంది అభ్యర్థులు విజయం సాధించడంపై కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు రాచకొండ కిష్టయ్య మాట్లాడుతూ, ద్వారకామై నగర్ కాలనీ సమగ్ర అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు. కాలనీవాసులకు ఎలాంటి సమస్య వచ్చినా ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి సేవలందిస్తానని హామీ ఇచ్చారు.

రాచకొండ కిష్టయ్య గతంలో గుండ్రంపల్లి సర్పంచ్‌గా, సింగిల్ విండో చైర్మన్‌గా పనిచేసిన అనుభవం కలిగి ఉన్నారు.ఈ కార్యక్రమంలో మన్నె రాజేందర్ రెడ్డి, బి. శ్రీనివాసరావు, ఏ.వి. సుబ్బారెడ్డి, రామచంద్రరావు, శ్రీనివాస్ మూర్తి తదితరులు పాల్గొని నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను అభినందించారు.

# ఆరుట్ల గ్రామంలో వర్షం రాక కోసం శివాలయంలో వరుణయాగం శివలింగానికి ప్రత్యేక పూజలు





- **వరుణ యాగంలో పాల్గొన్న ఆరుట్ల గ్రామసర్పంచ్ మానిపాటి శోభాకుమార్, ఉపసర్పంచ్ నూకం రాజు ముదిరాజ్**

**మంచాల వెలుతురు జులై 20:**

మంచాల మండలం ఆరుట్ల గ్రామంలోని శివాలయంలో వర్షం కురవాలని ఆదేవుని వేడుకుం టూ శివలింగానికి ప్రత్యేక పూజలు వరుణ యాగం కార్యక్రమం ఏర్పాటు చేశారు గ్రామసర్పంచ్ మానిపాటి శోభాకుమార్ ఉపసర్పంచ్ నూకంరాజు ముదిరాజ్ గ్రామపంచాయతీ పాలకమండ లి సభ్యులు గ్రామస్థులతో కలిసి శివలింగానికి ప్రత్యేక పూజలు చేసి అనంతరం వరుణ యాగం లో పాల్గొన్నారు ఈసందర్భంగా గ్రామసర్పంచ్ మానిపాటి శోభా కుమార్ మాట్లాడుతూ సమ యానికి వర్షాలు కురవక రైతులు వర్షం కోసం ఎదురు చూస్తూ ఆందోళన చెందుతున్నారు పంట లు వేశారు వర్షాలు లేవు ఎలా జీవనం గడిచేది ఎలా రైతులు ఆవేదన చెందుతున్నారు అనిఅ న్నారు వర్షాల కోసం ఆనాడు దేవతలు యాగం చేయడం వల్ల వర్షాలు పడేవి అని పురాణంలో ఉన్నది అనే నమ్మకంతో నమ్మకంతో.అందుకే దేవుడి కటా క్షం కోసం వర్షం పడాలని వరణ యా గం ఏర్పాటు చేశాం అని అన్నారు ఈయాగం శుక్రవారం వరకు జరుగుతుంది అన్నారు ఈ సం దర్భంగా ఆలయ కమిటీసభ్యులు మాడుగుల కృష్ణగౌడ్ మాట్లాడుతూ వరుణయాగం శుక్రవారం వరకు పున్నం రాము.దంపతులు మాడుగుల బాలమణి కృష్ణగౌడ్ మొర్రిపద్మ ఐల య్య గ్రామస్తులు గుడ్డిమల్ల చంద్రయ్యముదిరాజ్ దంపతులు దంటు మధుసూదన్ రెడ్డి దంప తులు వైయస్సార్ మాధగోని జంగయ్యగౌడ్ ప్రజాగలం దామెరభూపాల్ తదితరులు పాల్గొన్నా రు.

# ఆలయ భూములను స్వాధీనం చేసుకోండి: సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్

**కుత్బుల్లాపూర్ (వెలుతురు ప్రతినిధి) జూలై 20:**



హైకోర్టు ఆదేశాల ప్రకారం జగత గిరిగుట్ట శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి ఆలయం పరిధిలోకి వచ్చే ప్రభుత్వ స్థలాన్ని సుమారు 14 ఎకరాల భూమిని స్వాధీనం చేసుకోవలసీ హైకోర్ట్ ఇచ్చిన తీర్పును అమలు చెయ్యాలని కోరుతూ నేడు ప్రజవానిలో మేడ్చల్ జిల్లా కలెక్టర్ గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు మే నెలలో హై కోర్టు తీర్పునిస్తే ఇప్పటివరకు ఎలాంటి చర్యలకు పునుకోలేదని దాని వల్ల మిగితా భూమి కూడా కబ్జాకు గురయ్యే ప్రమాదం ఉందని కావున వెంటనే హై కోర్టు ఇచ్చిన తీర్పుని అనుసరించి భూమిని వెంటనే స్వాధీనం చేసుకోవలసీ కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర నాయకులు ఏసురత్నం, జిల్లా కార్యవర్గ సభ్యులు శంకర్,కౌన్సిల్ సభ్యులు శ్రీనివాస్,బాబు,సదానందం తదితరులు పాల్గొన్నారు.

# హయత్‌నగర్‌లో ఏ ఆర్ జెడ్ కిడ్స్ వేర్ ఘనంగా ప్రారంభం

- **10% డిస్కౌంట్ ఆఫర్ ప్రకటన**



**హయత్‌నగర్ వెలుతురు జూలై 20:**

హయత్‌నగర్ మాజీ కార్పొరేటర్ సామా రంగారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి షోరూమ్‌ను ప్రారంభించారు.ఎల్బీనగర్ ,జులై 20 , హయత్ నగర్ లో కృష్ణవేణి హాస్పిటల్ ఎదురుగా ఏ ఆర్ జెడ్ కిడ్స్ వేర్ నూతనంగా ప్రారంభించారు ఈ కార్యక్రమానికి మాజీ కార్పొరేటర్ సామ తిరుమల రెడ్డి హాజరై షోరూమ్ నిర్వాహకులు మహమ్మద్ అజ్మత్, మహమ్మద్ ఇలియాజ్★ లను అభినందించారు.ఈ సందర్భంగా , మహమ్మద్ అజ్మత్, మహమ్మద్ ఇలియాజ్ మాట్లాడుతూ, "మా షోరూమ్ ప్రత్యేకత 5 సంవత్సరాల వరకు పిల్లలకు మాత్రమే ప్రత్యేకంగా న్యూ బ్రాండ్స్ కిడ్స్ వేర్ అందుబాటులో ఉంటుంది" అని తెలిపారు.ప్రారంభోత్సవం సందర్భంగా ఒక వారం పాటు అన్ని వస్తువులపై 10% డిస్కౌంట్ ఇస్తున్నట్లు ప్రకటించారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ప్రముఖ సంఘ సేవకుడు బజారు బిక్షపతికి పీవీ నరసింహారావు ఎక్స్ లెన్సీ అవార్డు

**ఇబ్రహీంపట్నం వెలుతురు జూలై 20:**




ఇబ్రహీంపట్నం భారతరత్న ఇండియా పూర్వ ప్రధాని డాక్టర్ పివి నరసింహారావు 105వ జయం తి సందర్భంగా ,నగరంలోని తెలంగాణ సారస్వత పరిషత్ హాలులో జరిగిన అవార్డుల ప్రధానో త్సవంలో మండల పరిధిలోని ఎలిమినేడు గ్రామానికి చెందిన ప్రముఖ సంఘ సేవకులు బజా రు బిక్షపతి,పోచారం గ్రామానికి చెందిన బండి శ్రీరాములు ఆదివారం సాయంత్రం రోజున కళాని లయం సేవా సంస్థ ఆధ్వర్యంలో అవార్డును పలువురు ప్రముఖుల అందజేయడం జరిగింది ఈ సందర్భంగా అవార్డు గ్రహీతలు మాట్లాడుతూ అవార్డు అందుకోవడం చాలా సం తోషంగాఉంది అదేవిధంగా మన ముందు మరిన్ని సేవా కార్యక్రమా లు చేస్తూ పేద విద్యార్థులకు చే యూతని స్తూ వారికి పాఠ్యపుస్తకాలు నోట్ బుక్స్ అందజేయడంతో పాటు పేద విద్యార్థులకు తమ వం తు ఎల్లవేళలా సహాయక సహకారాలు ఉంటాయన్నారు తమను అవార్డుకు ఎంపిక చేసిన క ళానిలయం సేవా సంస్థ ఫౌండర్ సురేందర్ కి కృతజ్ఞతలు తెలిపారు.

# అన్నపూర్ణ టిఫిన్ సెంటర్ ప్రారంభోత్సవం

- **హయత్ నగర్ సన్రైజ్ హాస్పిటల్ సమీపంలో**

**ఎల్బీనగర్ వెలుతురు జులై 20:**

అన్నపూర్ణ టిఫిన్ సెంటర్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథి: హయత్‌నగర్ మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి హాజరై రిబ్బన్ కట్ చేసి టిఫిన్ సెంటర్‌ను ప్రారంభించారు.వారు మొదటగా టిఫిన్ సెంటర్ నిర్వాహకులు ఎన్. నరసింహ కి శుభాకాంక్షలు తెలిపారు–వారు మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన ఆహారం, మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు.యువత స్వయం ఉపాధి వైపు అడుగులు వేయడం అభినందనీయం అని పేర్కొన్నారు.ఇలాంటి సంస్థలు మరెందరికో ఉపాధికల్పిస్తాయని అన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు:పాండల శ్రీధర్, స్థానిక బీజేపీ నాయకులు, కాలనీవాసులు తదితరులు. పాల్గొన్నారు.



# ఈశ్వరమ్మ యాదవ్ కు జక్కిడి శివ చరణ్ రెడ్డి తక్షణమే బహిరంగ క్షమాపణ చెప్పాలి

- **ఉస్మానియా జేఏసీ నాయకులు డా" బుషిపాక గణేష్.**

**మోత్కూర్, జులై 20,వెలుతురు న్యూస్ :**



ఒక BC ఆడబిడ్డ పైన, అగ్రకుల అహంకారంతో అసభ్య పదజాలంతో మాట్లాడిన యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శవ చరణ్ రెడ్డి తక్షణమే బహిరంగ క్షమాపణ చెప్పాలని OU విద్యార్థి JAC నాయకులు డా,,బుషిపాక గణేష్ డిమాండ్ చేశారు. 80 సంవత్సరాల పై ఉన్న ఒక బీసీ ఆడబిడ్డపై అసభ్యంగా మాట్లాడుతూ కుల అహంకారాన్ని ప్రదర్శించిన శివ చరణ్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీ నుండీ సస్పెండ్ చేయకుండా మరియు నోటీస్ కూడా ఇవ్వకుండా ఆ దుర్మార్గునికి అదనంగా ఇద్దరిని గన్ మెన్ లని కల్పించడమంటే కాంగ్రెస్ ప్రభుత్వం SC ST బీసీ లని ఎంత చిన్న చూపు చూస్తుందో అర్థం చేసుకోవాలన్నారు. కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు షబ్బీర్ అలీ కి సంబంధించిన ఒక ఆడియో సోషల్ మీడియాలో వైరల్ అయితే తక్షణమే కాంగ్రెస్ పార్టీ నోటీసులు ఇచ్చింది మరి శివ చరణ్ రెడ్డి కి మాత్రం భద్రతని కల్పించింది అంటే కాంగ్రెస్ ప్రభుత్వం లో SC ,ST BC మైనారిటీ లు అంటే ఎంత చిన్న చూపో అర్థం చేసుకోవాలన్నారు. ఈశ్వరమ్మ యాదవ్ కు శివ చరణ్ రెడ్డి క్షమాపణ చెప్పే వరకు మరియు ఈశ్వరమ్మకు భద్రత కల్పించే వరకు SC ST BC లు ఉమ్మడి పోరాటం చెయ్యాలని పిలుపు నిచ్చారు. కాంగ్రెస్ పార్టీ లో అగ్ర కుల నాయకులు ఎన్ని తప్పులు చేసిన వారికి నోటీసులు శిక్షలు ఉండవని, SC ST బీసీ మైనారిటీ నాయకులకు మాత్రం శిక్షలు ఉంటాయని తెలిపారు, ఒక బీసీ మహిళను ఇంత ఘోరంగా అవమానించిన కాంగ్రెస్ పార్టీకి దళిత బహుజన బిడ్డలు తగిన గుణపాఠం చెప్పాలని పిలునిచ్చారు ఈ కార్యక్రమంలో OU సీనియర్ నాయకులు రుద్రవరం సునిల్, మధు, రాంచందర్ ,శ్యామ్ , ప్రవీణ్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# చెర్వుగట్టు దేవస్థానంపై తప్పుడు ప్రచారాలను నమ్మొద్దు

- **చెరువుగట్టు దేవస్థానం ఛైర్మన్ వారల రమేష్**

**నార్కట్ పల్లి వెలుతురు జూలై 20:**

తెలంగాణ రాష్ట్రంలో రెండో శ్రీశైలం పుణ్యక్షేత్రంగా ప్రసిద్ధి చెందిన చెర్వుగట్టు శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానంపై వస్తున్న తప్పుడు వార్తలు, అసత్య కథనాలు, న్యూస్ ప్రసారాలను భక్తులు నమ్మవద్దని దేవస్థానం అభివృద్ధి కమిటీ ఛైర్మన్ వరాల రమేష్ విజ్ఞప్తి చేశారు.గుట్టపై ఉన్న మూడు గుండ్ల శివలింగానికి అభిషేకం చేసిన అనంతరం నిల్వ ఉన్న నీటిలో పురుగులు, కీటకాలు వస్తున్నాయనే ప్రచారం పూర్తిగా అవాస్తవమని ఆయన స్పష్టం చేశారు. ఆ ప్రాంతాన్ని ప్రతిరోజూ పరిశుభ్రమైన నీటితో శుభ్రపరుస్తూ, పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు.గతంలో ఉన్న బాత్రూములు భక్తుల అవసరాలకు సరిపోకపోవడంతో కొత్తగా 66 బాత్రూములను నిర్మించామని, దేవాదాయ శాఖ కమిషనర్ ఆదేశాలు వచ్చిన వెంటనే స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ వేముల వీరేశం చేత ప్రారంభించనున్నట్లు వెల్లడించారు.భక్తుల అభిషేక పూజ టికెట్ రూ.1,116కు



రెండు లడ్డూ ప్రసాదాలు, ఒక కండువా అందిస్తున్నామని, అదేవిధంగా క్యూ లైన్‌లో ఉన్న భక్తులకు కూడా ప్రసాదం పంపిణీ చేస్తున్నామని తెలిపారు. గతంలో ఎన్నడూ లేని విధంగా భక్తులకు మెరుగైన సేవలు అందిస్తున్నామని పేర్కొన్నారు.అన్నదాన కార్యక్రమాన్ని కూడా విస్తరించినట్లు తెలిపారు. మంగళ, బుధ, శనివారాల్లో గతంలో 150 మంది భక్తులకు అన్నదానం నిర్వహించగా, ప్రస్తుతం అదనంగా 50 మందికి పెంచామని, సోమ, శుక్ర, ఆదివారాల్లో గతంలో 300 మందికి నిర్వహించిన అన్నదానాన్ని ఇప్పుడు 400 మందికి అందిస్తున్నామని వివరించారు.గుట్టపై భక్తుల సౌకర్యార్థం త్వరలో ప్రతి ప్రధాన ప్రాంతంలో తాగునీటి వసతి కల్పించనున్నట్లు తెలిపారు. ప్రతిరోజూ ఉదయం 5:00 గంటల నుంచి మధ్యాహ్నం 1:00 గంట వరకు, తిరిగి మధ్యాహ్నం 3:00 గంటల నుంచి రాత్రి 7:00 గంటల వరకు స్వామివారి పూజా కార్యక్రమాలు జరుగుతాయని, అమావాస్య రోజున 24 గంటల పాటు ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని చెప్పారు.పార్వతమ్మ తల్లి ఆలయం సమీపంలో సుమారు 25–30 సంవత్సరాల క్రితం నిర్మించిన పాత భక్తుల వసతి గదులను తొలగించి, వాటి స్థానంలో మూడు అంతస్తుల నూతన భవనం, బాత్రూములు, లేట్రిన్‌ల నిర్మాణానికి చర్యలు చేపడుతున్నామని తెలిపారు.అలాగే గుట్ట దిగువన నంది సర్కిల్ వద్ద సుమారు వెయ్యి మంది భక్తులు ఒకేసారి విశ్రాంతి తీసుకునేలా భారీ షెడ్ నిర్మాణానికి పాలకమండలి సభ్యులంతా కలిసి నిర్ణయం తీసుకున్నట్లు ఛైర్మన్ వరాల రమేష్ వెల్లడించారు.ఈ కార్యక్రమంలో చెర్వుగట్టు దేవస్థానం అభివృద్ధి కమిటీ ఛైర్మన్ వరాల రమేష్, డైరెక్టర్లు రెగట్టే శ్రీనివాస్ రెడ్డి, పాల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శివలింగ జలధిగ్భంధన మహోత్సవం

**నార్కట్ పల్లి వెలుతురు జూలై 20:**



నార్కట్‌పల్లి పట్టణ కేంద్రంలోని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి సన్నిధిలో సోమవారం కాశీ విశ్వేశ్వర స్వామివారికి శివలింగ జలధిగ్బంధన మహోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం వ్యవస్థాపకులు పెందోట సోము, వారి ధర్మపత్ని ఉమా, నార్కట్‌పల్లి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ జేరిపోతుల భరత్ కుమార్, వారి ధర్మపత్ని నాగలక్ష్మి పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు స్వయంగా శివలింగ జలధిగ్బంధన కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొని భక్తిభావాన్ని చాటారు.అనంతరం మధ్యాహ్నం 12:30 గంటలకు స్వామివారి అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ అన్నప్రసాద కార్యక్రమానికి దాతలుగా సర్పంచ్ జేరిపోతుల భరత్ కుమార్, నాగలక్ష్మి దంపతులు మరియు వారి కుటుంబ సభ్యులు వ్యవహరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.స్వామివారి ప్రత్యేక పూజలను దేవస్థానం అర్చకులు బ్రహ్మశ్రీ ఉత్తరపల్లి అనంత ఆచార్యులు వేదోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థానం అన్నప్రసాద కార్యక్రమం ఫౌండర్, అన్నదాన శ్రీధర్మ సేవకులు గడగోజు సత్యనారాయణ చారి మాట్లాడుతూ, సకాలంలో వర్షాలు కురవాలని, లోకక్షేమం చేకూరాలని, పంటలు సమృద్ధిగా పండాలని ఆకాంక్షిస్తూ ప్రతి ఏడాది శివలింగ జలధిగ్బంధన మహోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం ఛైర్మన్ చోలేటి బ్రహ్మాచారి, వారి ధర్మపత్ని సుభద్ర, వైస్ ఛైర్మన్ రమేష్, వారి ధర్మపత్ని సౌజన్యతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు.

# చేనేతకు చేయూతనిచ్చిన రేవంత్ సర్కార్

- **పున్న కైలాష్ నేత**

**మునుగోడు,జూలై 20(వెలుతురు):**

చేనేత రంగాన్ని ఆదుకోవడంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపుతోందని డీసీసీ అధ్యక్షుడు పున్న కైలాష్ నేత అన్నారు. సోమవారం మునుగోడు పట్టణంలో నిర్వహించిన చేనేత సహకార సంఘం పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేనేత రంగానికి తగిన ప్రాధాన్యం దక్కలేదని, హామీలు మాత్రమే ఇచ్చి కార్మికులను నిరాశపరిచారని విమర్శించారు. గత రెండున్నరేళ్లలో రాష్ట్ర ప్రభుత్వం సుమారు రూ.2,000 కోట్లను చేనేత రంగానికి కేటాయించి కార్మికులను ఆదుకుందని తెలిపారు.చేనేత బకాయిల చెల్లింపు, రుణమాఫీ, ఇందిరమ్మ చీరల పథకం, నేతన్న భీమా, మగ్గం కలిగిన కుటుంబాలకు ఆర్థిక సహాయం వంటి కార్యక్రమాల ద్వారా ప్రభుత్వం చేనేత కుటుంబాలకు అండగా నిలిచిందన్నారు. గతంలో చేనేత చీరల పేరుతో సూరత్ మిల్లు వస్త్రాలు పంపిణీ చేశారని ఆరోపించారు.చేనేత పద్మశాలి వర్గాల తరపున సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, భవిష్యత్తులో కూడా చేనేత సంక్షేమానికి ప్రభుత్వం మరింత ప్రాధాన్యం ఇస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. 2029 ఎన్నికల్లో చేనేత వర్గాల ఆశీస్సులు కాంగ్రెస్ ప్రభుత్వానికే ఉంటాయని పున్న కైలాష్ నేత ధీమా వ్యక్తం చేశారు.




# ఘనంగా బిక్షమయ్య గౌడ్ జన్మదిన వేడుకలు

**గుండాల జులై 20(వెలుతురు):**

యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రంలోని వివిధ గ్రామాలతో పాటు మండల కేంద్రంలో ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజి జెడ్పిసి గద్దమీది పాండరి, మాజీ జెడ్పిటిసి మందాడి రామకృష్ణారెడ్డి , బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎండి ఖలీల్, పాల్గొన్నారు ఖలీల్ మాట్లాడుతూ

ఈ ప్రాంతంలో పుట్టి పెరిగి ఈ ప్రాంత సమస్యలే దేయంగా బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి గా ఈ ప్రాంత అభివృద్ధి కోరుకున్న పాటుపడిన ఏకైక వ్యక్తి బూడిద బిక్షమయ్య గౌడ్



అని అన్నారు .ఈ ప్రాంతంలో దేవదూల కాలువ జీడికల్ నుండి గుండాల మోత్కూర్ మీదుగా అమ్మనబోలు వరకు బిటి రోడ్డు కస్తూర్బా మోడల్ స్కూల్ బీసీ ఎస్టీ వసతి గృహాలు ఇలా చెప్పుకుంటూ పోతే మండలంలో మరిపడిగ నుండి సీతారాంపూర్ వరకు గంగాపురం నుండి గుండాల వరకు బీటీ రోడ్డు నవాబు పేట రిజర్వాయర్ నుండి గుండాల మండలంలో ప్రతి గ్రామానికి దేవాలయ కాలువ నిర్మాణం కోసం మండల అభివృద్ధి కోసం కృషి చేసిన వ్యక్తి అని కొనియాడారూ ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల నుండి నుండి వచ్చిన కార్యకర్తలు మాజీ ఎంపిటిసిలు జడ్పిటిసిలు సర్పంచులు ఉప సర్పంచులు వార్డ్ మెంబర్లు పెద్ద ఎత్తున పాల్గొని గుండాల మండల కేంద్రంలోని ఘనంగా వేడుకలు నిర్వహించారు.

# యూత్ కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్‌లో చేరిక

**నార్కట్ పల్లి వెలుతురు జూలై 20:**



చిట్యాల మండలం వెలిమినేడు గ్రామానికి చెందిన పలువురు యూత్ కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ పార్టీ విధానాలకు ఆకర్షితులై, కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై అసంతృప్తితో కాంగ్రెస్ పార్టీని వీడి బీఆర్ఎస్ పార్టీలో చేరారు.నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య సమక్షంలో షేక్ జహంగీర్, అరూరి శివ, మిర్యాల మచ్చగిరి, గోలి సాయి, బొడ్డుపల్లి చింటు బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పుకొని పార్టీలో చేరారు.ఈ సందర్భంగా చిరుమర్తి లింగయ్య వారికి పార్టీ కండువాలు కప్పి ఘనంగా ఆహ్వానిస్తూ, పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. పార్టీ సిద్ధాంతాలు, ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. కొత్తగా చేరిన నాయకులు బీఆర్ఎస్ పార్టీ అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై పార్టీలో చేరినట్లు తెలిపారు.

# సిరిపురం, తుమ్మలగూడెం గ్రామాలలో ప్రత్యేక అవగాహన సదస్సు

- **నిర్వహించిన రామన్నపేట మండల న్యాయ సేవ అధికార సంస్థ**
- **హాజరైన లీగల్ సర్వీసెస్ టీమ్**

**రామన్నపేట వెలుతురు న్యూస్ జూలై 20:**

మండల పరిధిలోని తుమ్మలగూడెం, సిరిపురం గ్రామాలలో ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్యానల్ అడ్వకెట్లు కునూరు శ్రీనివాస్, యాదాసు యాదయ్య లు హాజరయ్యారు. తుమ్మల గూడెం గ్రామంలో సర్పంచ్ గర్దాసు విక్రమ్, సిరిపురం గ్రామ సర్పంచ్ అంబటి ఉపేంద్ర, రవీందర్ రెడ్డి ల అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు ముఖ్యంగా అన్ని రంగాలలో ముందు ఉండాలాంటే తల్లిదండ్రుల ప్రోత్సాహం తప్పని సరిగా ఉండాలని అన్నారు. విద్యా వ్యవస్థ వల్లనే ప్రపంచాన్ని మార్చే అవకాశం ఉంటదనీ, ఎలాంటి సమస్యలు వచ్చిన వెంటనే పరిష్కారం దిశగా అడుగులు వేయాలని సూచించారు. అందరికీ పలు రకాల చట్టాలపై అవగాహన పొందాలని, విద్యా హక్కు చట్టం, బాలకార్మిక నిరోధక చట్టం, బాల్యవివాహాలు, ఫోక్సో చట్టం, లేబర్ చట్టాలు, మాదక ద్రవ్యాలు, అన్ని రకాలుగా ఎలాంటి సమస్య వచ్చిన చట్టాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. పిల్లలకు గాని, పెద్దలకి గాని, వృద్ధులకు గాని ఏ సమస్య ఎదురైన వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ లలో గానీ, మండల స్థాయిలో ఉన్న న్యాయ సేవ అధికార సంస్థ దృష్టికి గాని తీసుకురావాలని, ఎవరు కూడా అధైర్య పడవద్దని సూచించారు. చెడు దారి పట్టించే ఆలోచనలు పక్కకి నెట్టేసి, ఏమి ఆలోచనలు చేసిన మంచి నిర్ణయాలు తీసుకునే విధంగా ఉండాలని అన్నారు. సమాజం పట్ల మంచి అవగాహనతో ఉండాలన్నారు. సమాజంలో మన హక్కులు, బాధ్యతలు




నిర్వహణలో భాగస్వామ్యులు కావాలన్నారు. సిరిపురం ఉప సర్పంచ్ అనూష రమేశ్, ఇరు గ్రామాల పంచాయతీ కార్యదర్శిలు వి. నరేందర్, జ్యోతి, జిపిఓ శ్రీనివాస్, లీగల్ సర్వీసెస్ టీమ్ సభ్యులు బత్తుల గణేష్, కానుగంటి శ్రీశైలం, గ్రామాల ప్రజలు, గ్రామ పంచాయతీ సిబ్బంది, కోర్టు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## అధికార పార్టీ ఆధిపత్యపోరులో ఆగమవుతున్న మోత్కూర్ మున్సిపాలిటీ

- **మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మెన్ కొణతం యాకుబ్ రెడ్డి**

**మోత్కూర్, జులై 20,వెలుతురు న్యూస్ :**



మోత్కూర్ మున్సిపాలిటీకి తేని నిధులను ఎట్లాగూ తెచ్చేదిలేదు. వచ్చిన పైసలను ఖర్చుచేయడానికి వచ్చిన ఇబ్బంది ఏమిటని మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మెన్ కొణతం యాకుబ్ రెడ్డి సోమవారం నాడు విలేకరుల సమావేశంలో అన్నారు.నిజంగా ఎమ్మెల్యే గారికి శిత్తశుద్ధి ఉంటే,అభివృద్ధి చేయాలన్న ఆరాటం ఉంటే బహిరంగ టెండర్ వేయించి పనులు ప్రారంభించాలన్నారు. పేరుకే సామెలన్న ఎమ్మెల్యే పవర్ అంతా కొడుకుల చేతుల్లో ఉందని ప్రజలు అనుకుంటున్నారని అన్నారు . వారు కమిషన్లను ఆశిస్తున్నారు కనుకనే పనులకు అంతరాయం కలుగుతుంది అన్నారు.బి ఆర్. ఎస్ పై బి ఆర్ ఎస్ నాయకులపై చేసే విమర్శల మీద ఉన్న శ్రద్ధ పనులపై లేదన్నారు. నిజంగా ఎమ్మెల్యే గారికి ఈ ప్రాంతంపై నిజమైన ప్రేముంటే 15 కోట్లు లాప్స్ కాకుండా బహిరంగ టెండర్ వేపించి మోత్కూరును అభివృద్ధి చేయాలని, రాజన్నగూడెం రోడ్డున 15 రోజుల్లో పూర్తిచేయాలని డిమాండ్ చేశారు.

# తెలంగాణలో వచ్చేది బిజెపి ప్రభుత్వమే

- **బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రామచంద్రరావు**

**యాదగిరిగుట్ట, జులై 20 వెలుతురు న్యూస్ :**

రానున్న ఎన్నికల్లో తెలంగాణలో వచ్చేది బిజెపి ప్రభుత్వమే అని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రామచంద్రరావు అన్నారు బొమ్మలరామారం మండలంలో నెలకొన్న పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ బిజెపి మండల శాఖ, బిజెపి జిల్లా శాఖల ఆధ్వర్యంలో సోమవారం ఉదయం పాదయాత్ర చేపట్టారు ఈ పాదయాత్ర సాయంత్రానికి మండలంలోని చీకటి మామిడి గ్రామానికి చేరుకుంది ఈ సందర్భంగా చీకటి మామిడి చౌరస్తా వద్ద నిర్వహించిన రోడ్ షో కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు చీకటిమామిడి నుండి వడపర్తి వరకు అద్వానంగా ఉన్న రోడ్డు వల్ల అనేకమంది ఇబ్బంది పడుతున్నారని తక్షణమే నూతన రోడ్డును వేయించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు బొమ్మలరామారం మండలంలో సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మండల పార్టీ జిల్లా పార్టీ ఆధ్వర్యంలో పాదయాత్ర చేయడం అభినందనీయమని మీ పాదయాత్రకు రాష్ట్ర పార్టీ తరపున మద్దతు ప్రకటిస్తున్నామని అన్నారు రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం అన్ని రంగాలలో విఫలం అయిందని అన్నారు రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ బీఆర్ఎస్ పార్టీలు ఘోరంగా పరాజయం పాలవడం ఖాయమని అన్నారు తెలంగాణలో బిజెపి అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు ప్రజలంతా అన్ని జిల్లాల్లో అన్ని మండలాల్లో బిజెపికి బ్రహ్మరథం పడుతున్నారని అన్నారు ప్రజల సమస్యల కోసం నిరంతరం పోరాడుతున్న ఏకైక పార్టీ బిజెపి అని అన్నారు తెలంగాణతో పాటు రానున్న ఎన్నికల్లో దేశంలో తిరిగి అనేక రాష్ట్రాల్లో కేంద్రంలో బిజెపి అధికారంలోకి రావడం ఖాయమని



అన్నారు . అంతకుముందు బొమ్మలరామారం మండలంలో నెలకొన్న పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ బిజెపి మండల జిల్లా శాఖల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున వడపర్తి నుండి చీకటిమామిడి వరకు పాదయాత్ర నిర్వహించారు ఈ పాదయాత్ర ఉదయం ప్రారంభమై సాయంత్రానికి చీకటి మామిడి చౌరస్తాకు చేరుకుంది చీకటిమామిడి చౌరస్తాలో నిర్వహించిన రోడ్ షో కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు హాజరుకాగా ఆయనకు బిజెపి శ్రేణులు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు అనంతరం జరిగిన రోడ్ షో కార్యక్రమంలో పలువురు రాష్ట్ర జిల్లా నేతలు ప్రసంగించారు. సమావేశంలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కాసం వెంకటేశ్వర్లు , జిల్లా అధ్యక్షులు ఉట్కూరి అశోక్ గౌడ్, బొమ్మలరామారం బిజెపి మండల అధ్యక్షుడు మలోవత్ వినోద్ నాయక్ , నాయకులు జగర్ల ఆనంద్ గౌడ్, ఈశ్వర్ గౌడ్, రవీందర్ రెడ్డి, రామా గౌడ్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వివిధ గ్రామాలలో ఎస్ ఐ ఆర్ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియ పర్యవేక్షణ

- **బిజెపి మండల అధ్యక్షుడు బండ మధుకర్ రెడ్డి**

**రామన్నపేట వెలుతురు న్యూస్ జూలై 20:**

కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్నటువంటి ఎస్ఐఆర్ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ లో భాగంగా సర్నేనిగూడెం, వెల్లంకి, సిరిపురం, బోగారం గ్రామాలలో 8నుంచి 19 వరకు 12 బూతులలో ఎస్ ఐ ఆర్ ప్రక్రియ ను బిజెపి మండల అధ్యక్షుడు బండ మధుకర్ రెడ్డి ఆధ్వర్యంలో పరీక్షించడం జరిగింది. వీరు మాట్లాడుతూ ఓటు అనేది భారత ప్రజాస్వామ్య వ్యవస్థలో ఒక తిరుగులేని శక్తి ఓటు హక్కు అనేది నిజమైన భారత పౌరులు ప్రతి ఒక్కరూ పొందవలసిన అవసరం ఉంది. ఓటు అనేది న్యాయబద్ధంగా ప్రతి ఒక్కరు పొందే విధంగా మనమందరం చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలలో



స్టేట్ కౌన్సిల్ మెంబర్ వనం అంజయ్య మండల ప్రధాన కార్యదర్శులు జంగిలి సత్యనారాయణ, బెజ్జంకి శివకుమార్. సిరిపురం ఉప సర్పంచ్ మూడుదుడ్ల రమేష్ బిజెపి నాయకులు నకిరేకంటి మహేష్, చిక్క బాబురావు, వీరమల్ల సత్యనారాయణ, మద్దెలపూరి ఐలయ్య. ఆయా గ్రామాల బిఎల్ఎ2 లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటిపై సౌర విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేసుకోవాలి

- **కాలుష్య నియంత్రణకు గ్రీన్ ఎనర్జీయే శాశ్వత పరిష్కారం – నగర మేయర్ కొలగాని శ్రీనివాస్**



**కరీంనగర్ వెలుతురు జూలై 20:**

పెరుగుతున్న కాలుష్యం, వాతావరణ మార్పులు, ఎల్‌నినో వంటి ప్రకృతి విపత్తులను తగ్గించాలంటే ప్రతి కుటుంబం తమ ఇంటి పైకప్పుపై సౌర విద్యుత్ (సోలార్) ప్లాంట్లను ఏర్పాటు చేసుకోవాలని కరీంనగర్ నగరపాలక సంస్థ మేయర్ కొలగాని శ్రీనివాస్ గారు పిలుపునిచ్చారు.సోమవారం ఉదయం అశోక్‌నగర్ కాలనీలో మానేరు పర్యావరణ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న మేయర్, సమితి రూపొందించిన అవగాహన కరపత్రాలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యుత్ ఉత్పత్తికి బొగ్గు, పెట్రోల్, సహజ వాయువులు వంటి ఇంధనాలను అధికంగా వినియోగించడం వల్ల కాలుష్యం పెరిగి పర్యావరణ సమతుల్యత దెబ్బతింటోందని అన్నారు. అయితే సౌర విద్యుత్ ద్వారా ఎలాంటి కాలుష్యం ఉత్పత్తి కాదని, అందుకే దీనిని గ్రీన్ ఎనర్జీగా పిలుస్తారని పేర్కొన్నారు.ప్రతి ఇంటిపై సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేసుకోవడం ద్వారా విద్యుత్ బిల్లుల భారం గణనీయంగా తగ్గడమే కాకుండా, అదనంగా ఉత్పత్తి అయ్యే విద్యుత్‌ను గ్రిడ్‌కు అందించడం ద్వారా ఆర్థిక ప్రయోజనం కూడా పొందవచ్చని తెలిపారు.ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సూర్య ఘర్ యోజన పథకం ద్వారా గృహాలపై సోలార్ ప్లాంట్ల ఏర్పాటు కోసం సుమారు రూ.80,000 వరకు సబ్సిడీ అందిస్తున్నట్లు మేయర్ వివరించారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకొని పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ వై. సునీల్ రావు గారు, కార్పొరేటర్లు గొట్టేముక్కుల ఉమారాణి వెంకటరమణ, వాసాల రమేష్, వంగల పవన్, కొలిపాక శ్రీనివాస్, మానేరు పర్యావరణ సమితి ప్రతినిధులు తోట లక్ష్మణ్ రావు, గంజి స్వరాజ్ బాబు, కొమురవెల్లి వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

# NEET2026లో అల్గోల్ బాయ్స్1 COE విద్యార్థుల ప్రతిభ

- **10 మంది విద్యార్థులు అర్హత...**
- **ప్రభుత్వ మెడికల్ కళాశాలల్లో MBBS సీట్లపై ఆశలు...**

**జహీరాబాద్ వెలుతురు జూలై 20:**

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్‌లోని తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్ స్కూల్ అండ్ జూనియర్ కాలేజ్ (అల్గోల్ బాయ్స్–1 సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్) విద్యార్థులు NEET–2026 పరీక్షలో ప్రతిభ కనబర్చారు. జాతీయ పరీక్షా సంస్థ (NTA) విడుదల చేసిన ఫలితాల్లో ఈ కళాశాలకు చెందిన సుమారు 10 మంది విద్యార్థులు అర్హత సాధించినట్లు ప్రిన్సిపాల్ కలీమ్ సిద్ధిఖీ జమీల్ తెలిపారు.విద్యార్థుల్లో చవాన్ రవీందర్ 497 మార్కులతో అత్యధిక మార్కులు సాధించగా, షేక్ అద్నాన్ అలీ 469, మహమ్మద్ సైఫ్ ఖురేషీ 461, సయ్యద్ రహేనా అలీ 427, మహమ్మద్ సల్మాన్ ఖాన్ 424, రాథోడ్ బాలాజీ 417, మహమ్మద్ మావీజ్ 406, కె. వెంకటేష్ 376 మార్కులు సాధించారు. మిగతా విద్యార్థులు కూడా అర్హత సాధించి కౌన్సెలింగ్‌కు సిద్ధమవుతున్నారు.కౌన్సెలింగ్ ప్రక్రియలో తెలంగాణలోని ప్రముఖ ప్రభుత్వ వైద్య కళాశాలల్లో MBBS సీట్లు లభిస్తాయని విద్యార్థులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. TGMREIS జూనియర్ లెక్చరర్లు, షాహీన్ NEET ఫ్యాకల్టీ అందించిన ప్రత్యేక శిక్షణ, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం, విద్యార్థుల కఠిన శ్రమ ఈ విజయానికి కారణమని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు.NEETలో 469 మార్కులు సాధించిన షేక్ అద్నాన్ అలీ, 497 మార్కులు సాధించిన చవాన్ రవీందర్ తమ విజయంపై ఆనందం వ్యక్తం చేస్తూ, తమ తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, TGMREIS యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. తమకు ప్రభుత్వ మెడికల్ కళాశాలలో MBBS సీటు లభిస్తుందనే నమ్మకం ఉందన్నారు.ఈ సందర్భంగా NEETలో విజయం సాధించిన విద్యార్థులను ప్రిన్సిపాల్, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది అభినందించారు. విద్యార్థుల అంకితభావం, ఉపాధ్యాయుల నిరంతర సహకారం, తల్లిదండ్రుల ప్రోత్సాహం వల్లే ఈ విజయాన్ని సాధించగలిగామని కళాశాల యాజమాన్యం పేర్కొంది.



Chauhan Ravindar-497 · Shaikh Adnan Ali- 469 · Mohd.Saif Qureshi- 461 · Syed Rehab Ali -427
Mohd. Salman Khan - 424 · Rathod Balaji - 417 · Mohd. Maweez - 406 · K. Venkatesh - 376

# కరీంనగర్ నగరంలోని 20వ డివిజన్‌లో రూ. 70 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన

- **కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సహకారంతో చేపట్టనున్న అభివృద్ధి పనులు**
- **నగర మేయర్ కొలగాని శ్రీనివాస్**

**కరీంనగర్ వెలుతురు జూలై 20:**





కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలోని 20వ డివిజన్‌లో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు గౌరవ శ్రీ బండి సంజయ్ కుమార్ గారి సహకారంతో రూ.70 లక్షల UIDF నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు నగర మేయర్ శ్రీ కొలగాని శ్రీనివాస్ గారు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మేయర్ కొలగాని శ్రీనివాస్ గారు మాట్లాడుతూ, నగర ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే తమ పాలకవర్గ ప్రధాన లక్ష్యమని అన్నారు. పార్టీలకు అతీతంగా ప్రతి డివిజన్‌కు సమాన ప్రాధాన్యతనిస్తూ అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తున్నామని పేర్కొన్నారు. నగర అభివృద్ధి కోసం కేంద్ర, రాష్ట్ర స్థాయిలో అందుబాటులో ఉన్న నిధులను సమర్థవంతంగా వినియోగిస్తూ ప్రజలకు అవసరమైన రహదారులు, డ్రైనేజీలు, ఇతర మౌలిక సదుపాయాలను కల్పించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ గారు, డిప్యూటీ మేయర్ వై. సునీల్ రావు గారు, స్థానిక కార్పొరేటర్ పర్వతం మల్లేశం గారు, 19వ డివిజన్ కార్పొరేటర్ సుధగోని మాధవి కృష్ణ గారు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం గారు, ఇతర కార్పొరేటర్లు, మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# జహీరాబాద్ టౌన్2 బీజేపీ కార్యవర్గ సమావేశం

- **బూత్ స్థాయి నుంచి పార్టీ బలోపేతమే లక్ష్యం: బీజేపీ నేతలు**

**జహీరాబాద్ వెలుతురు జూలై 20:**



రానున్న పార్టీ కార్యక్రమాలను విజయవంతం చేయడంతో పాటు బూత్ స్థాయిలో పార్టీని మరింత పటిష్ఠం చేయడంపై బీజేపీ దృష్టి సారించింది. ఈ నేపథ్యంలో జహీరాబాద్ టౌన్–2 బీజేపీ కార్యవర్గ సమావేశం సోమవారం నిర్వహించారు. సమావేశానికి టౌన్–2 ఇన్‌చార్జి నౌబాద్ జగన్ హాజరై సభ్యత్వ నమోదు, బూత్ కమిటీల బలోపేతం, ప్రజా సమస్యలపై పార్టీ చేపట్టాల్సిన కార్యాచరణపై కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ప్రతి కార్యకర్త ప్రజల్లోకి వెళ్లి పార్టీ సిద్ధాంతాలను విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు.టౌన్–2 అధ్యక్షుడు రమేష్ రెడ్డి బసంతపూర్ మాట్లాడుతూ, పార్టీ బలోపేతానికి కార్యకర్తల సమన్వయం కీలకమని అన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో ప్రధాన కార్యదర్శి టేకూరి వెంకటేష్, ఉపాధ్యక్షుడు నాగరాజు, కార్యదర్శులు ప్రేమ్, పరశురామ్, 10వ వార్డు ఇన్‌చార్జి నందు స్వామితో పాటు టౌన్–2 కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. సమావేశంలో సంస్థాగత బలోపేతానికి సంబంధించిన పలు నిర్ణయాలు తీసుకున్నారు.

# జహీరాబాద్‌లో ఘోర రోడ్డు ప్రమాదం.. యువకుడు మృతి

**జహీరాబాద్ వెలుతురు జూలై 20:**

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలో సోమవారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతి చెందగా, మరో యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గడి ప్రాంతానికి చెందిన హైదరాబాద్ దయానంద్ అలియాస్ డ్యాని (34), తన స్నేహితుడు రాహుల్‌తో కలిసి స్కూటీపై వెళ్తుండగా విక్టరీ షాపింగ్ మాల్ సమీపంలో టర్నింగ్ తీసుకుంటున్న సమయంలో హైదరాబాద్ వైపు నుంచి అతివేగంగా వచ్చిన మహీంద్రా కారు స్కూటీని ఢీకొట్టింది.ఈ ప్రమాదంలో ఇద్దరికీ తీవ్ర గాయాలు కాగా, వారిని వెంటనే జహీరాబాద్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ దయానంద్ అలియాస్ డ్యాని మృతి చెందగా, రాహుల్ చికిత్స పొందుతున్నాడు.మృతుడి తల్లి ఇంద్రమ్మ ఫిర్యాదు మేరకు జహీరాబాద్ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు సబ్ ఇన్‌స్పెక్టర్ తెలిపారు.



# బిలాల్‌పూర్ పాఠశాలకు మహీంద్రా చేయూత

- **(సీఎస్ఆర్) నిధులతో ప్రారంభమైన సుందరీకరణ పనులు...**

**జహీరాబాద్ వెలుతురు జూలై 20:**




సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం కోహీర్ మండలం బిలాల్‌పూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మహీంద్రా కంపెనీ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) నిధులతో చేపట్టనున్న వసతుల కల్పన, మరమ్మతులు, పెయింటింగ్, సుందరీకరణ పనులను సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మహీంద్రా కంపెనీ ప్రతినిధులు పాఠశాలను సందర్శించి ప్రధానోపాధ్యాయురాలు సి. సుచరితతో సమావేశమై పాఠశాల అవసరాలను తెలుసుకున్నారు. అనంతరం పూజా కార్యక్రమం నిర్వహించి పనులను ప్రారంభించారు.కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ స్వర్ణలత అశోక్ పాల్గొని పదో తరగతి విద్యార్థినులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. పాఠశాల అభివృద్ధికి సంస్థ అందిస్తున్న సహకారం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. కార్యక్రమంలో మహీంద్రా కంపెనీ ప్రతినిధులు, ప్రధానోపాధ్యాయురాలు సి. సుచరిత, సర్పంచ్ స్వర్ణలత అశోక్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆలయాల్లో చోరీలకు పాల్పడుతున్న ముఠా గుట్టురట్టు

- **ముగ్గురు నిందితుల అరెస్ట్, నగలు స్వాధీనం**

**ఖమ్మం వెలుతురు జూలై 20:**



తెలుగు రాష్ట్రాల్లోని పలు దేవాలయాలను లక్ష్యంగా చేసుకుని వరుస చోరీలకు పాల్పడుతున్న ముగ్గురు సభ్యుల అంతర్రాష్ట్ర దొంగల ముఠాను ఖమ్మం జిల్లా పెనుబల్లి పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుల నుంచి బంగారం, వెండి ఆభరణాలతో పాటు వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు కల్లూరు సహాయ పోలీస్ కమిషనర్ (ఏసీపీ) వసుంధర యాదవ్ సోమవారం వీఎం బంజర పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు.

అరెస్టయిన వారిని షేక్ జానీ అలియాస్ జానీ షరీఫ్, పేరాల నరసింహారావు అలియాస్ బాబీ, అర్వ ఉదయ్ కుమార్‌లుగా గుర్తించారు. ఈ ముఠా పాత ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలతో పాటు ఆంధ్రప్రదేశ్‌లోని పలు ఆలయాల్లో దొంగతనాలకు పాల్పడింది. కొత్తగూడెం హనుమాన్ బస్తీలోని హనుమాన్ ఆలయం, ఉప్పలచెలక అక్కమ్మ ఆలయం, పెనుబల్లి మండలం బయ్యన్నగూడెం ఆలయం, తల్లడ మండలం అజ్జనాపురం ఆంజనేయస్వామి ఆలయం, కల్లూరు మండలం గణియా తండా హనుమాన్ ఆలయం, వేంసూర్ మండలం లింగపాలెం హరిక్షేత్ర ఆలయంతో పాటు ఏపీలోని గోకవరం గంగాలమ్మ ఆలయాల్లో వీరు బంగారు, వెండి ఆభరణాలను దోచుకెళ్లినట్లు ఏసీపీ తెలిపారు.

చోరీ చేసిన సొత్తును విక్రయించేందుకు నిందితులు సీతారామపురం గ్రీన్‌ఫీల్డ్ హైవే మార్గంలో ఆంధ్రప్రదేశ్‌లోని తిరువూరుకు వెళ్తుండగా పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి 24 గ్రాముల బంగారం, 1,536 గ్రాముల (1.5 కిలోలు) వెండి వస్తువులు, ఒక కారు, ఒక మోటార్ బైక్‌ను సీజ్ చేశారు. కాగా, ప్రధాన నిందితుడైన షేక్ జానీపై గతంలో లక్ష్మీదేవిపల్లి పోలీస్ స్టేషన్‌లో దకాయితీ కేసులు, కొత్తగూడెం, పాతకోతగూడెం, ఇల్లందు ప్రాంతాల్లో ఇళ్ల చోరీ కేసులు నమోదయ్యాయని, మరొక నిందితుడు నరసింహారావు హైదరాబాద్‌లోని ఎల్‌బీనగర్ పరిధిలో ఐదు దొంగతనం కేసుల్లో నిందితుడిగా ఉన్నాడని పోలీసులు తెలిపారు.

# 28వ వార్డు ఆర్యనగర్‌లో నూతన తాగునీటి బోరు ప్రారంభం

**జహీరాబాద్ వెలుతురు జూలై 20:**



సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మున్సిపాలిటీ 28వ వార్డు ఆర్యనగర్‌లో ప్రజల తాగునీటి సమస్య పరిష్కారానికి ఏర్పాటు చేసిన నూతన తాగునీటి బోరును మున్సిపల్ చైర్మన్ మహమ్మద్ యూనస్, బీజేపీ పట్టణ అధ్యక్షుడు పూల సంతోష్, బీజేపీ రాష్ట్ర నాయకుడు సుధీర్ బండారి సంయుక్తంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రజలకు మౌలిక వసతులు కల్పించడం ప్రతి ప్రజాప్రతినిధి బాధ్యత అని పేర్కొన్నారు. చాలా కాలంగా ఉన్న తాగునీటి సమస్యను దృష్టిలో ఉంచుకుని ఈ బోరును ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దీంతో స్థానికులకు స్వచ్ఛమైన తాగునీరు అందుబాటులోకి వచ్చి సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.కార్యక్రమంలో బీజేపీ కౌన్సిలర్ బొగ్గుల సంతోష్‌తో పాటు స్థానిక నాయకులు, కార్యకర్తలు, వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. తాగునీటి సమస్య పరిష్కారానికి చొరవ చూపిన కౌన్సిలర్ బొగ్గుల సంతోష్‌కు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.

# తెలంగాణను ఆర్థిక సంక్షోభంలోకి నెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం: బీఆర్ఎస్ ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్

**హైదరాబాద్, వెలుతురు జూలై 20:**

కాంగ్రెస్ ప్రభుత్వ అస్తవ్యస్త పాలన వల్ల తెలంగాణ రాష్ట్రం తీవ్ర ఆర్థిక సంక్షోభంలోకి కూరుకుపోతోందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ డాక్టర్ దాసోజు శ్రవణ్ ఆందోళన వ్యక్తం చేశారు. కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ విడుదల చేసిన తాజా నివేదిక రాష్ట్ర ఆర్థిక దుస్థితిని అద్దం పడుతోందని ఆయన పేర్కొన్నారు. సోమవారం తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శ్రవణ్ మాట్లాడుతూ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

అసెంబ్లీలో రూ. 6,857 కోట్ల మిగులు బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం.. ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలోనే ఏకంగా రూ. 12,289 కోట్ల రెవెన్యూ లోటును నమోదు చేసిందని శ్రవణ్ విమర్శించారు. జీఎస్టీ, ఎక్సైజ్ ఆదాయాలు బడ్జెట్ అంచనాలకు తగ్గట్లుగా లేవని, ఇదే పరిస్థితి కొనసాగితే ఆర్థిక సంవత్సరం ముగిసేసరికి లోటు మరింత తీవ్రరూపం దాల్చుతుందని హెచ్చరించారు. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి 75 సార్లు న్యూఢిల్లీ పర్యటనలు చేసినప్పటికీ, కేంద్రం నుండి తగినన్ని గ్రాంట్లు తీసుకురావడంలో పూర్తిగా విఫలమయ్యారని, కేవలం 5 శాతం గ్రాంట్లు మాత్రమే వచ్చాయని ఆయన ఎత్తిచూపారు.

రాష్ట్రంపై అప్పుల భారం విపరీతంగా పెరుగుతున్న తరుణంలో, ఎన్నికల హామీలను ఏ విధంగా అమలు చేస్తారని శ్రవణ్ ప్రశ్నించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడతామంటున్న 'ఫ్యూచర్ సిటీ' వంటి ప్రాజెక్టులకు నిధులు ఎక్కడి నుంచి తెస్తారని నిలదీశారు. అలాగే ఎల్ అండ్ టీ నుంచి హైదరాబాద్ మెట్రో ప్రాజెక్టును స్వాధీనం చేసుకోవడం ద్వారా రాష్ట్రంపై అదనంగా రూ. 12,000 కోట్ల రుణ భారం పడిందన్నారు. సీఎంతో పాటు మంత్రులు ఆర్థిక సవాళ్లను పరిష్కరించడం వదిలేసి, ప్రగల్భాలు పలుకుతూ కాలాన్ని వెళ్లదీస్తున్నారని, పాలనను గాలికి వదిలేశారని ఆయన మండిపడ్డారు.



# సరిహద్దు ప్రాంతాల్లో నేరాల నియంత్రణకు సమన్వయమే కీలకం: సైబరాబాద్ సీపీ



- గోల్కొండ రిసార్ట్‌లో సైబరాబాద్ పోలీస్ ఆధ్వర్యంలో సరిహద్దు నేరాల సమన్వయ సమావేశం

**సైబరాబాద్ వెలుతురు జూలై 20:**

సరిహద్దు ప్రాంతాల్లో నేరాల నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణ, పోలీసు శాఖల మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో గోల్కొండ రిసార్ట్‌లో బోర్డర్ క్రైమ్ కోఆర్డినేషన్ మీటింగ్ నిర్వహించారు.ఈ సమావేశానికి సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎం. రమేష్, ఐపీఎస్ అధ్యక్షత వహించగా, హైదరాబాద్, ఫ్యూచర్ సిటీ, సంగారెడ్డి, మెదక్, తదితర సరిహద్దు కమిషనరేట్లు, జిల్లాల పోలీసు అధికారులు హాజరయ్యారు.ఈ సందర్భంగా సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎం. రమేష్, ఐపీఎస్ మాట్లాడుతూ సరిహద్దు ప్రాంతాల్లో జరిగే నేరాలను అరికట్టడంలో పోలీసు శాఖల మధ్య సమన్వయం, వేగవంతమైన సమాచార మార్పిడి, సంయుక్త కార్యాచరణ అత్యంత కీలకమని అన్నారు. ఒక కమిషనరేట్ లేదా జిల్లా పరిధిలో నేరానికి పాల్పడి మరో ప్రాంతానికి పారిపోయే నేరస్థులను గుర్తించి, త్వరితగతిన పట్టుకోవడానికి పరస్పర సహకారం ఎంతో అవసరమని పేర్కొన్నారు. సాంకేతిక పరిజ్ఞానం, సీసీటీవీ నెట్‌వర్క్, ఇంటెలిజెన్స్ సమాచారాన్ని సమర్థవంతంగా వినియోగించి నేరాల నియంత్రణలో మరింత మెరుగైన ఫలితాలు సాధించాలని సూచించారు. అలాగే రౌడీ షీటర్లు, చరిత్ర కలిగిన నేరస్తులు, అంతర్‌రాష్ట్ర ముఠాలు, సైబర్ నేరస్థులపై నిరంతర నిఘా కొనసాగించాలని, ప్రతి సరిహద్దు పోలీసు యూనిట్ పరస్పరం సమాచారాన్ని వెంటనే పంచుకుంటూ సమన్వయంతో పనిచేయాలని అధికారులను ఆదేశించారు.సమావేశంలో లా అండ్ ఆర్డర్, క్రైమ్, ట్రాఫిక్, స్పెషల్ ఆపరేషన్స్ టీమ్ (SOT), స్పెషల్ బ్రాంచ్, సైబర్ క్రైమ్ తదితర విభాగాల పనితీరును సమగ్రంగా సమీక్షించారు. ఆయా విభాగాల అధికారులు తమ పరిధిలోని ప్రస్తుత పరిస్థితులు, ఎదురవుతున్న సవాళ్లు, నేరాల నియంత్రణకు చేపట్టాల్సిన చర్యలు, పరస్పర సమన్వయాన్ని బలోపేతం చేసే అంశాలపై ప్రజెంటేషన్లు ఇచ్చి, కార్యాచరణ ప్రణాళికలు మరియు అమలు వ్యూహాలను సమావేశంలో వివరించారు.రౌడీ షీటర్లు,



చరిత్ర కలిగిన నేరస్తులు, అంతర్‌రాష్ట్ర ముఠాల కదలికలపై సమాచార మార్పిడి, సంయుక్త చెక్‌పోస్టులు, పెట్రోలింగ్, వాట్సాప్ గ్రూపుల ద్వారా తక్షణ సమాచార వినిమయం, మిస్సింగ్ వ్యక్తులు, గుర్తుతెలియని మృతదేహాల వివరాల భాగస్వామ్యం, సీసీటీవీ కవరేజ్ విస్తరణ, సైబర్ నేరాలపై సమన్వయం, వీఐపీ బందోబస్తు, మతపరమైన పండుగలు, భారీ కార్యక్రమాల సందర్భంగా ట్రాఫిక్ నిర్వహణ, సామాజిక ఉద్రిక్తతల నివారణ, సహజ విపత్తుల సమయంలో సంయుక్త చర్యలు వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు.ఈ సమావేశంలో సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా. ఎం. రమేష్, ఐపీఎస్., జాయింట్ సీపీ (ట్రాఫిక్) సన్‌ప్రీత్ సింగ్, హైదరాబాద్ జాయింట్ సీపీ (ట్రాఫిక్) జోయెల్ డావిస్, ఐపీఎస్., కూకట్‌పల్లి డీసీపీ రితిరాజ్, ఐపీఎస్., కుత్బుల్లాపూర్ డీసీపీ ఎన్. కోటి రెడ్డి, ఐపీఎస్., శేరిలింగంపల్లి డీసీపీ సి.హెచ్. శ్రీనివాస్, ఐపీఎస్., ట్రాఫిక్ డీసీపీ ఐ శేషాద్రిని రెడ్డి, ఐపీఎస్., డీసీపీ (క్రైమ్స్) ముత్యం రెడ్డి, డీసీపీ (స్పెషల్ బ్రాంచ్) వై.వి.ఎస్. సుధీంద్ర, డీసీపీ (మహిళా, శిశు భద్రత విభాగం) సృజన కరణం, డీసీపీ (సైబర్ క్రైమ్స్) పుష్ప, రోడ్ సేఫ్టీ విభాగం అధికారులు, మేడ్చల్ ఎస్‌వోటీ (SOT) డీసీపీ, ఎస్‌వోటీ డీసీపీ శోభన్ కుమార్, ట్రాఫిక్ డీసీపీ–2 రవికుమార్, వివిధ సరిహద్దు కమిషనరేట్లు, జిల్లాల పోలీసు అధికారులు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# జనగాం జిల్లా కొడకండ్ల మండలంలోని తెలంగాణ (TGRS &JC )రెసిడెన్స్ స్కూల్ అండ్ జూనియర్ కాలేజ్ ..ప్రిన్సిపల్ గా కొనసాగిస్తున్న ..టీ. దిలీప్ కుమార్ వెంటనే బదిలీ చేయాలని.

- లంగాణ విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ మరియు TREIS సెక్రెటరీ కి విజ్ఞప్తి.
- తెలంగాణ ప్రజారాజ్యం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు జిలుకర రవికుమార్.

**బషీర్బాగ్ వెలుతురు 20 జులై :**



జులై జనగామ జిల్లాలోని కొడకండ్ల మండలంలో తెలంగాణ(TGRS & JC) రెసిడెన్షియల్ స్కూల్ అండ్ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ గా కొనసాగింపబడుతున్న దిలీప్ కుమార్ ను వెంటనే అక్కడి నుండి బదిలీ చేయాలని తెలంగాణ ప్రజారాజ్యం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు జిలుకర రవికుమార్ రాష్ట్ర విద్యాశాఖకు విజ్ఞప్తి చేశారు గతంలో రెండు సార్లు జనగామ జిల్లా కలెక్టర్ కు విన్నపించిన ఫలితం లేదన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి వద్ద ఉన్న విద్యాశాఖ రాష్ట్రంలో ఎంతో వేగంగా విద్యాశాఖ పరుగులు తీస్తున్న. సమయంలో ఈ విషయాన్ని గమనించకపోవడం శోచనీయం ..గత ప్రభుత్వము చేసిన తప్పిదాలు ఈ ప్రభుత్వం కూడా చేస్తున్నది అనడానికి ఇది నిదర్శనం. గత ప్రభుత్వంలో డిప్టేషన్ మీద 2022.లో నాడు(TGRS&JC) రెసిడెన్షియల్ బాలికల స్కూల్ అండ్ జూనియర్ కాలేజ్ కి ప్రిన్సిపాల్ గా వచ్చిన .టీ .దిలీప్ కుమార్ ను ఇంతవరకు అక్కడనే ఉంచడం ఆశ్చర్యం కలగజేస్తుంది 2022లో diputation )మీద వచ్చిన ప్రిన్సిపల్ నాలుగు సంవత్సరాలు గడుస్తున్న బాలికల స్కూల్ అండ్ జూనియర్ కాలేజీలోలో ఉన్న అతనిని ఇంతవరకు మార్చకపోవడమో. శోచనీయం .బాలికల రెసిడెన్స్ లో ఉండవలసిన మహిళ.. ప్రిన్సిపల్ గా.. బదులు.. మేల్ ((male)ప్రిన్సిపల్ గా ఉండడం వలన వారి సమస్యను వారి బాధలను వారి ఇబ్బందులను చెప్పుకోవలసిన బాలికలు చెప్పలేక ఇబ్బందులు పడుతున్నట్టుగా జిల్లా అధికారులు గానీ విద్యాశాఖ అధికారులు గాని పట్టించుకోక పోవడం ఎంతవరకు కరెక్ట్ అని అన్నారు అసలు బాలికల రెసిడెన్షియల్ స్కూల్ అండ్ జూనియర్ కాలేజీలో ఉండవలసిన( మహిళా) ప్రిన్సిపల్ ను ఎందుకు ఏర్పాటు చేయలేకపోతున్నారనేదే ప్రశ్న.నాలుగు సంవత్సరాలు గడుస్తున్న.. ((Diputation)..మీద వచ్చిన (మేల్)male ప్రిన్సిపాల్ ను బాలికల వద్ద ఉంచడము కరెక్టే కాదు అని నిలదీశారు అలాగైతే అనేక అరాచకమైన దుష్కర్యాలు జరిగే ప్రమాదం ఉందని వెంటనే. ప్రభుత్వం. బాలికల స్కూల్ అండ్ జూనియర్ కాలేజీలు ఉన్న ప్రిన్సిపాల్ ను తక్షణమే బదిలీ చేసి అందులో ఉన్న మేల్ male ఫ్యాకల్టీ కూడా బదిలీ చేసి మొత్తం ఫిమేల్ ఫ్యాకల్టీ తో పాటు ఫిమేల్ (మహిళ) ప్రిన్సిపాల్ ఏర్పాటు. చేయాలని ..బాలికల రెసిడెంట్ స్కూల్ అండ్ జూనియర్ లో ఏ దుష్కార్యం జరిగిన ప్రభుత్వమే బాధ్యత వహించవలసి ఉంటుందని.. తెలంగాణ ప్రజారాజ్యం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు జిలుకర రవికుమార్ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.

# తెలంగాణ ప్రజారాజ్యం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు జిలుకర రవికుమార్ కు... బహుజన సాహిత అకాడమీ ఘనమైన సన్మానం..

**బషీర్ బాగ్ వెలుతురు 20 జూలై :**

భారతదేశంలోని 28 రాష్ట్రాలలో మరియు ఇతర దేశాలలో కూడా విస్తరింప బడి అనేక విశేషమైన సేవ అందించిన వారికి.. ప్రతిష్టకరమైన అవార్డులను అందజేస్తున్న జాతీయ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ మరియు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎం ఎం గౌతమ్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి విజయ్ కుమార్ జల్పల్లి కౌన్సిలర్ యాదగిరి హెచ్ఎంటి డివిజన్ అధ్యక్షులు అనిల్ కుమార్ యాదవ్ కలిసి ఈనెల 26న సుందరయ్య విజ్ఞాన కేంద్రం బాగ్ లింగంపల్లి లో అవార్డు ప్రధానం జరిగే సందర్భంగా సందర్భంగా తెలంగాణ ప్రజారాజ్యం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు జిలుకర రవికుమార్ను ఘనంగా సన్మానించారు.... ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు జిలుకర రవికుమార్ మాట్లాడుతూ. బహుజన సాహిత్య అకాడమీ సంస్థ ద్వారా అనేక




మందికి ఆణిముత్యాలను వెలికి తీసి అవార్డ్స్ ద్వారా ప్రోత్సహించాలని కోరారు.

# బోగారం మిశ్రమ చేనేత సహకార సంఘం నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం

**రామన్నపేట వెలుతురు న్యూస్ జూలై 20:**

బోగారం మిశ్రమ చేనేత సహకార సంఘం నూతన అధ్యక్షుడిగా వనం కృష్ణయ్య, ఉపాధ్యక్షుడిగా రచ్చ ఆనంద్, కార్యదర్శిగా లక్ష్మణ్ బాబు, కోశాధికారిగా రాపోలు సత్యనారాయణ డైరెక్టర్లుగా జిల్లా వెంకటేశ్వర్లు, కందగట్ల శ్రీనివాసులు, జెల్ల మల్లేశం, రాపోలు చంద్రకళ, భోగ పుష్పలత ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు మాట్లాడుతూ సంఘ అభివృద్ధి చేనేత కార్మికుల సంక్షేమమే తమ ప్రధాన లక్షమని అందరి సహకారంతో సంఘాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తామని అన్నారు. ఈ కార్యక్రమానికి గ్రామ మాజీ అధ్యక్షులు,గ్రామ పెద్దలు, డైరెక్టర్లు,యువకులు,చేనేత సంఘ సభ్యులు మరియు గ్రామ ప్రజలు హాజరై నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలియజేశారు.



# హయత్ నగర్ నారాయణ స్కూల్ లో ఘనంగా ఇన్వెస్టర్ సేరమని

**హయత్నగర్ వెలుతురు జూలై 20:**

20 జులై 2026 నారాయణ ఒలింపియాడ్ స్కూల్ హయత్నగర్ లో ఇన్వెస్టర్ సెరిమని అత్యంత ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమం ప్రార్థనతో ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా హయత్ నగర్ కార్పొరేటర్ కళ్యం నవ జీవన్ రెడ్డి గారు హాజరైయ్యారు .ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన విద్యార్థినీ విద్యార్థులకు నాయకుల బాధ్యతలు అప్పగిస్తూ గుర్తుగా బ్యాడ్జీలు, సాషెలు అందజేసి పదవీ బాధ్యతలు అప్పగించారు. ఉత్తమ పరిపాలనను రామరాజ్యంతో పోలుస్తారు. అలాంటి రాముని ఉత్తమపరిపాలన లక్షణాలను విద్యార్థులకు పాఠశాల స్థాయి నుంచి నేర్పించి ఉత్తమ నాయకుల్ని తయారుచేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఇంకా యాజమాన్యం స్వార్థం లేని సేవతో విద్యార్థులు ఇంట, బయట, సమాజంలో ఎలా మసులు కోవాలో నేర్పిస్తునందుకు ధన్యవాదాలు తెలియజేసారు.అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ విద్యార్థి నాయకులకు నాయకత్వం, క్రమశిక్షణ, బాధ్యత, సేవాభావం యొక్క ప్రాముఖ్యతను వివరించి వారు తమ బాధ్యతలను నిజాయితీతో, అంకిత భావంతో నిర్వహిస్తామని ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా



ఉపాధ్యాయులు, విద్యార్థులు నూతన నాయకులకు శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ వేడుక జాతీయ గీతంలో ముగిసింది. ఈ కార్యక్రమంలో పాఠశాలల GM. గోపాల్ రెడ్డి, విపి జోన్ AGM. రవీంద్రబాబు , ఆర్&డి హెడ్స్ : శివరంజని , రోహిణి ,మహేశ్వరి , మీనా , కో ఆర్డినేటర్స్ సుజన్ రాథోడ్ , దివ్య , ప్రియాంక, జాజి రెడ్డి , ప్రిన్సిపల్స్ లావణ్య రెడ్డి , మానస , డీన్ మంజుల , వైస్ ప్రిన్సిపల్స్ కవిత , స్వప్న , పిఈటిలు , ఉపాధ్యాయులు , అడ్మిన్ సిబ్బంది మరియు తల్లిదండ్రులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# శ్రీ శ్రీ శ్రీ ఇంద్రపాల ముత్యాలమ్మ తల్లి దేవాలయానికి వచ్చే భక్తులకు వసతి సదుపాయాలు

**రామన్నపేట వెలుతురు న్యూస్ జూలై 20:**

శ్రీ శ్రీ శ్రీ ఇంద్రపాల ముత్యాలమ్మ తల్లి దేవాలయానికి దర్శనం కోసం వివిధ ప్రదేశాలనుండి వచ్చే భక్తులకు మంచి వసతి సదుపాయాలు కల్పించే ఏర్పాట్లలో భాగంగా సర్పంచ్ కోరిక మేరకు ధాతలు అందిస్తున్న సహకారంతో భక్తులకు వసతి సౌకర్యాలకు నిర్మాణాలు చేస్తున్నారు.ధాత భువనగిరి కవిత – శ్రీనివాస్ తండ్రి బుగ్గయ్య ముత్యాలమ్మ తల్లి దేవాలయం వద్ద స్నానపు గదుల నిర్మాణం కోసం ముందుకు రావడం జరిగింది. నేడు నిర్మాణ పనులను సర్పంచ్ గర్ధాస్ విక్రమ్ ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఉపసర్పంచ్ నల్ల జయసుధ స్వామి, పంచాయతీ కార్యదర్శి నరేందర్,సింగణబోయిన గణేష్,రాస వెంకటేష్, రాజన్నగారి రమేష్, పాలసంఘము చైర్మన్ కంబాలపల్లి శ్రీశైలం,చేనేత సహకారసంఘము చైర్మన్ రవ్వ నర్సింహా, ఈర్లపల్లి మల్లయ్య, గోళ్లేపల్లి యాదయ్య,వడ్లకొండ



బిక్షపతి,సింగణబోయిన మల్లేశం, కూకుట్ల సత్తయ్య, కాటేపల్లి రమేష్,బొల్ల మత్యగిరి,నీరుడు వెంకటేష్, నీరుడు నరేష్, గర్ధాస్ సాయి, గర్ధాస్ శ్రీకాంత్,అమినొద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

## సిరిపురం గ్రామంలో మురుగు నీటి శుద్ధి కేంద్రం ప్రారంభం



**రామన్నపేట వెలుతురు న్యూస్ జూలై 20:**

మండలం సిరిపురం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన మురుగు నీటి శుద్ధి కేంద్రాన్ని ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామ ప్రజలకు మెరుగైన పారిశుద్ధ్య వసతులు కల్పించడంతో పాటు, పర్యావరణ పరిరక్షణకు దోహదపడే ఇటువంటి అభివృద్ధి కార్యక్రమాలు గ్రామాల సమగ్ర అభివృద్ధికి ఎంతో ఉపయోగపడతాయని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# నిలకడగా ట్రైనీ ఐపీఎస్...

(మొదటి పేజీ తరువాయి)



వెంటనే వైద్య పరీక్షలు నిర్వహించి కడుపును శుభ్రం చేసినప్పటికీ అందులో ఎలాంటి పదార్థం కనిపించలేదని చెప్పారు. ఏదైనా విషపదార్థం తీసుకుని ఉండొచ్చన్న అనుమానంతో కుటుంబ సభ్యులు ఆస్పత్రికి తీసుకొచ్చారని, ఆయన రక్త నమూనాలను సేకరించి పరీక్షలకు పంపినట్లు వెల్లడించారు.ప్రస్తుతం ఉదయ్ కృష్ణారెడ్డి రక్తపోటు, పల్స్‌తో పాటు ఇతర కీలక ఆరోగ్య సూచికలు సాధారణంగానే ఉన్నాయని వైద్యులు తెలిపారు. ఆయన స్పృహలోకి రావడానికి మరో 24 గంటల సమయం పట్టే అవకాశం ఉందన్నారు. రక్త పరీక్షల నివేదికలు వచ్చిన తర్వాత ఆయన ఏదైనా విషపదార్థం లేదా ఇతర పదార్థం తీసుకున్నారా లేదా అన్నది స్పష్టమవుతుందని చెప్పారు. ఉదయ్ బెడ్ పక్కన ఆల్కహాల్ బాటిల్, శానిటైజర్ బాటిల్ కనిపించాయని ఆయన సోదరుడు చెప్పినట్లు డాక్టర్ వెల్లడించారు.

**'ఆరోపణలు పూర్తిగా అవాస్తవం'**

మరోవైపు ఉదయ్ కృష్ణారెడ్డి సోదరుడు ప్రణయ్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ, తమ అన్నయ్యపై జరుగుతున్న ప్రచారం పూర్తిగా అవాస్తవమని అన్నారు. ఉదయం ఇంట్లో అపస్మారక స్థితిలో కనిపించడంతో వెంటనే ఆస్పత్రికి తరలించామని తెలిపారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు చెప్పారని వెల్లడించారు.ఉదయ్ కృష్ణారెడ్డి ఎలాంటి తప్పు చేయలేదని, ఆయనపై మహిళా ట్రైనీ ఐపీఎస్ చేసిన ఆరోపణలు నిరాధారమని ప్రణయ్ పేర్కొన్నారు. నేషనల్ పోలీస్ అకాడమీ ఆయనను సస్పెండ్ చేయలేదని, కేవలం ఎక్స్‌ట్రా ఆర్డినరీ లీవ్ (ఈఓఎల్) తీసుకుని ఇంటికి వచ్చారని చెప్పారు. కానిస్టేబుల్ స్థాయి నుంచి ఐపీఎస్ స్థాయికి ఎదిగిన ఉదయ్ కృష్ణారెడ్డి ఎంతో కష్టపడి ఈ స్థాయికి చేరుకున్నారని, ఆయనపై వస్తున్న ఆరోపణలు వాస్తవం కాదని స్పష్టం చేశారు.

# నీట్ పేపర్ లీకేజీపై కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి

- ప్రధాని మోదీ మౌనం వీడాలి
- మారుపాక అనిల్ కుమార్
- డి హెచ్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

**హైదరాబాదు వెలుతురు జూలై 20:**

ఢిల్లీలో నీట్ (NEET) పేపర్ లీకేజీ వ్యవహారంపై న్యాయం కోరుతూ పార్లమెంట్ వైపు శాంతియుతంగా మార్చ్ నిర్వహించిన విద్యార్థులు, యువజన సంఘాలపై పోలీసులు లాఠీచార్జ్ చేయడాన్ని దళిత హక్కుల పోరాట సమితి ( డి హెచ్ పి ఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్ తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్య దేశంలో తమ భవిష్యత్తుకు సంబంధించిన న్యాయమైన డిమాండ్లతో శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థులపై బలప్రయోగం చేయడం అత్యంత దురదృష్టకరం. ఇది ప్రజాస్వామ్య విలువలకు, రాజ్యాంగం కల్పించిన భావ వ్యక్తీకరణ హక్కుకు విరుద్ధమైన చర్య.నీట్ పరీక్షల నిర్వహణలో చోటుచేసుకున్న పేపర్ లీకేజీ, అవకతవకలు దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులు, వారి కుటుంబాల్లో తీవ్ర ఆందోళనను సృష్టించాయి. పరీక్షల విశ్వస నీయత దెబ్బతినడం వల్ల విద్యార్థుల కష్టానికి, ప్రతిభకు అన్యాయం జరిగింది. ఇలాంటి పరిస్థితుల్లో కేంద్ర ప్రభుత్వం బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉండగా, ప్రశ్నిస్తున్న విద్యార్థులపై లాఠీలు ఎత్తడం ప్రభుత్వ ప్రజాస్వామ్య వ్యతిరేక వైఖరిని స్పష్టంగా కనబడుతుంది.నీట్ పేపర్ లీకేజీ వ్యవహారానికి రాజకీయ, పరిపాలనా బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలి. దేశ యువత భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిన ఈ సమయంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మౌనం వీడి దేశ ప్రజలకు, విద్యార్థులకు స్పష్టమైన సమాధానం చెప్పాలి.కేంద్ర ప్రభుత్వం వెంటనే విద్యార్థులపై నమోదైన అన్ని కేసులను ఉపసంహరించుకోవాలి. లాఠీచార్జ్‌కి బాధ్యులైన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలి. భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం



కాకుండా నీట్ పరీక్షల నిర్వహణలో సంపూర్ణ పారదర్శకత, జవాబుదారీతనం, భద్రతను నిర్ధారించే విధంగా సమగ్ర సంస్కరణలు చేపట్టాలి.దేశ యువత భవిష్యత్తును కాపాడటం ప్రతి ప్రభుత్వానికి రాజ్యాంగబద్ధమైన బాధ్యత. విద్యార్థుల న్యాయమైన డిమాండ్లను అణచి వేయడం కాకుండా, వారి ఆందోళనలకు పరిష్కారం చూపాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము.

# కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలి

- శాంతియుతంగా నిరసన తెలుపుతున్న వారిపై లాఠీ చార్జ్ చేయడం దుర్మార్గం.
- బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్

**హైదరాబాద్ వెలుతురు జూలై 20:**

కాక్రోచ్ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఢిల్లీలో నిర్వహించిన "చలో సంసద్" నిరసన కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని శాంతియుత నిరసన కార్యక్రమం చేస్తున్న విద్యార్థులపై లాఠీచార్జ్ చేయడాన్ని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ ఖండించారు.ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కును కాలరాస్తూ, ఉద్యమాలను అణచివేయడానికి కేంద్ర ప్రభుత్వం పోలీసులను వినియోగించడం అత్యంత దుర దృష్టకరమని పేర్కొన్నారు.నీట్ పరీక్ష పేపర్ లీక్ ఘటనల కారణంగా విద్యార్థుల భవిష్యత్తు అంధకారంలో పడిపోయిందని,మానసిక వేదనతో ఆత్మహత్య చేసుకున్న విద్యార్థుల కుటుంబాలకు కేంద్ర ప్రభుత్వం తక్షణమే తగిన నష్టపరిహారం ప్రకటించాలని డిమాండ్ చేశారు.



# దళితుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

- స్పీకర్‌కు మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు వినతి

**హైదరాబాద్, వెలుతురు జూలై 20 :**

తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి పలు దళిత సంక్షేమ అంశాలపై వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా దళిత బంధు పథకం అమలు, ఎస్సీ అసైన్డ్ భూముల పరిరక్షణ, లిడ్ క్యాప్ భూములకు సంబంధించిన సమస్యలు, దళితుల హక్కులు, పెండింగ్‌లో ఉన్న



వివిధ అంశాలపై ఆయన స్పీకర్‌తో సమగ్రంగా చర్చించారు. దళితులకు సంబంధించిన సమస్యలను ప్రభుత్వం సానుకూల దృక్పథంతో పరిశీలించి, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టేలా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని స్పీకర్‌ను కోరారు. దళితుల హక్కుల పరిరక్షణతో పాటు భూములకు సంబంధించిన వివాదాలను పరిష్కరించి, సంక్షేమ పథకాల అమలులో ఎదురవుతున్న ఇబ్బందులను తొలగించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని మోత్కుపల్లి నర్సింహులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాదిగ మహా శక్తి రాష్ట్ర నాయకులు , ముంజగల్ల విజయ్ కుమార్, స్పెన్ రెడ్, ప్రశాంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# 'డయల్ యువర్ ఎమ్మెల్యే'కు...

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వల్ల లబ్ధిదారులకు, పాలకులకు మధ్య ఉన్న దూరం పూర్తిగా తగ్గిపోయిందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ స్వయంగా ఫోన్ కాల్స్‌లో అందుబాటులోకి వచ్చి ప్రజల నుంచి నేరుగా వినతులను స్వీకరించారు. వరంగల్ తూర్పు నియోజకవర్గంతో పాటు రాష్ట్రంలోని పలు జిల్లాల నుంచి వందలాది మంది ప్రజలు మంత్రికి ఫోన్ చేసి తమ గోడును వెళ్లబోసుకున్నారు. ముఖ్యంగా రెవెన్యూ వివాదాలు, భూ సమస్యలు, తాగునీటి ఎద్దడి, అంతర్గత రహదారులు, పబ్లిక్ టాయిలెట్లు, డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారడం, విద్యుత్ సరఫరా లోపాలు, ఇందిరమ్మ ఇండ్లు, శ్మశానవాటికల కొరత, మౌలిక సదుపాయాలు మరియు వృద్ధాప్య పెన్షన్ల వంటి అనేక అంశాలపై ప్రజలు మంత్రి దృష్టికి సమస్యలను తీసుకొచ్చారు.ఫోన్ లైన్లోకి వచ్చిన ప్రతి ఒక్కరి బాధను మంత్రి కొండా సురేఖ ఎంతో ఓపికగా, సానుభూతితో విన్నారు. సమస్య తీవ్రతను బట్టి ఆమె కేవలం వినడం మాత్రమే కాకుండా తక్షణమే రంగంలోకి దిగారు. వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వెంకన్నలతో పాటు పలువురు ఉన్నతాధికారులతో మంత్రి అప్పటికప్పుడే ఫోన్ లో మాట్లాడారు. ప్రజల నుంచి వచ్చిన విజ్ఞప్తులను ప్రాధాన్యత క్రమంలో (టాప్ ప్రయారిటీ) తీసుకుని, క్షేత్రస్థాయికి వెళ్లి విచారణ జరిపి శరవేగంగా పరిష్కరించాలని ఆన్ ది స్పాట్ కఠిన ఆదేశాలు జారీ చేశారు.కార్యక్రమం విజయవంతం అయిన అనంతరం మంత్రి కొండా సురేఖ మీడియాతో మాట్లాడారు. "రాష్ట్రంలో ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండే ఒక సాధారణ ప్రజా ప్రతినిధిగా ప్రజలు నన్ను గుర్తిస్తారని, అది నాకు ఎంతో గర్వకారణం" అని ఆమె సంతోషం వ్యక్తం చేశారు. ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని, విశ్వాసాన్ని వంద శాతం నిలబెట్టుకుంటానని స్పష్టం చేశారు. ఫోన్ లో ప్రజలు చెప్పిన ప్రతి సమస్యను తన సొంత కుటుంబ సమస్యగా భావించి, దాని శాశ్వత పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రస్తుత ప్రజా ప్రభుత్వంలో ప్రతి ఒక్క నిరుపేదకూ ఖచ్చితంగా న్యాయం జరుగుతుందని భరోసా ఇచ్చారు.కేవలం ఫోన్ ద్వారానే కాకుండా, వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలోనూ నిరంతరం ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నట్లు మంత్రి తెలిపారు. తాను మరియు తన భర్త, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు ఇద్దరూ కలిసి ప్రతిరోజూ ఉదయం నుంచే నియోజకవర్గ ప్రజల నుంచి నేరుగా వినతులు, దరఖాస్తులను (అప్లికేషన్లు) స్వీకరిస్తున్నామని చెప్పారు. స్థానికంగా వచ్చే సమస్యలపై సంబంధిత శాఖల అధికారులను అక్కడికక్కడే పిలిపించి



మాట్లాడి, సాధ్యమైనంత తక్కువ సమయంలో సమస్యలు క్లియర్ అయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు.తాను ఎక్కడ ఉన్నా తన ప్రాధాన్యత ఎప్పుడూ ప్రజలకే ఉంటుందని మంత్రి సురేఖ స్పష్టం చేశారు. వరంగల్ లోనే కాకుండా, హైదరాబాద్ సచివాలయం (సెక్రటేరియట్) లోని తన అధికారిక చాంబర్‌లోనూ, జూబ్లీహిల్స్‌లోని తన సొంత నివాసంలోనూ, అలాగే బంజారాహిల్స్‌లోని క్యాంపు కార్యాలయంలోనూ నిరంతరం అవసరార్థులు, పార్టీ కార్యకర్తలు, సాధారణ ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు వెల్లడించారు. వివిధ శాఖల ఉన్నతాధికారులతో నిరంతరం సమన్వయం (కోఆర్డినేషన్) చేసుకుంటూ ఆయా ఫైళ్లను వేగంగా క్లియర్ చేయిస్తున్నట్లు మంత్రి వివరించారు.రాజకీయాల్లో పదవులనేవి శాశ్వతం కాదనే నిజాన్ని మంత్రి కొండా సురేఖ ఈ సందర్భంగా గుర్తు చేశారు. "నాకు పదవులతో అసలు సంబంధం లేదు. నిరంతరం ప్రజాసేవలో ఉంటూ, వారి కష్టాలు తీర్చడంలోనే నేను నిజమైన ఆనందాన్ని, తృప్తిని వెతుక్కుంటున్నాను. సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల సమస్యలు పరిష్కారమై, వారు సంతోషంగా వెళ్లేటప్పుడు వారి ముఖాల్లో కనిపించే చిరునవ్వే నాకు లభించే అసలైన అవార్డు" అని భావోద్వేగంగా వ్యాఖ్యానించారు. ప్రజలకు సేవ చేయడం తన ప్రాథమిక బాధ్యత అని, వారి నమ్మకాన్ని కాపాడటమే తన కర్తవ్యమని చెప్పారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో నడుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వమని, సామాన్యుడి కష్టాలను తీర్చడమే ఈ ప్రభుత్వ మొదటి ప్రాధాన్యత అని మంత్రి కొండా సురేఖ స్పష్టం చేశారు. గత పాలకుల లాగా కాకుండా, ప్రజలకు జవాబుదారీతనంతో కూడిన, అత్యంత పారదర్శకమైన, ప్రజా కేంద్రిత పాలనను అందించడమే తమ కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. రాబోయే రోజుల్లో కూడా ఇలాంటి ప్రజాహిత కార్యక్రమాలను మరిన్నింటిని చేపట్టి, ప్రతి పౌరుడికి ప్రభుత్వ ఫలాలు అందేలా చూస్తామని మంత్రి సురేఖ ధీమా వ్యక్తం చేశారు.

# హర్మూజ్‌లో రెండు నౌకలపై ఇరాన్ దాడి

- ఇరాన్‌పై మరోసారి అమెరికా వైమానిక దాడులు..
- ప్రతీకారం తీర్చుకున్నామని ట్రంప్ వ్యాఖ్య
- కువైట్ కీలక విద్యుత్ ప్లాంట్‌పై దాడి..
- పశ్చిమాసియాలో మరింత ఉద్రిక్తత



**వాషింగ్టన్, వెలుతురు జూలై 20:**

అమెరికా–ఇరాన్ మధ్య యుద్ధ వాతావరణం మరింత తీవ్రమవుతోంది. హర్మూజ్ జలసంధి గుండా ప్రయాణిస్తున్న రెండు నౌకలను ఇరాన్ ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (ఐఆర్‌జీసీ) లక్ష్యంగా చేసుకుని దాడులు జరిపినట్లు ప్రకటించింది. ఈ దాడుల్లో నౌకల్లో పేలుళ్లు సంభవించాయని, అవి కదల్లేని స్థితికి చేరాయని వెల్లడించింది. అమెరికా సైనిక చర్యలు కొనసాగుతున్నంతకాలం హర్మూజ్ జలసంధి గుండా ఒక్క చుక్క చమురూ సురక్షితంగా వెళ్లదని ఐఆర్‌జీసీ తీవ్ర హెచ్చరికలు జారీ చేసింది.

### అమెరికాకు ఇరాన్ హెచ్చరిక

తమ హెచ్చరికలను అమెరికా పట్టించుకోలేదని ఆరోపించిన ఐఆర్‌జీసీ, దీనికి తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని పేర్కొంది. అమెరికా మరిన్ని దాడులు కొనసాగిస్తే ప్రతీకార చర్యలు మరింత తీవ్రంగా ఉంటాయని హెచ్చరించింది. ప్రపంచ చమురు రవాణాకు కీలకమైన హర్మూజ్ జలసంధిని అవసరమైతే పూర్తిగా అడ్డుకుంటామని సంకేతాలు ఇచ్చింది.

### ఇరాన్‌పై మరోసారి అమెరికా దాడులు

మరోవైపు, సోమవారం తెల్లవారుజామున అమెరికా మరోసారి ఇరాన్‌పై వైమానిక దాడులు నిర్వహించింది. తమ సైనికుల మరణాలకు ప్రతీకారంగానే ఈ దాడులు చేపట్టామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. "శక్తిమంతమైన దాడులు చేశాం. మా సైనికుల ప్రాణత్యాగానికి తగిన సమాధానం ఇచ్చాం" అని ఆయన పేర్కొన్నారు. ఇటీవల ప్రారంభమైన ఈ ఘర్షణల్లో ఇప్పటివరకు అమెరికా వైపు మరణాల సంఖ్య 17కు చేరినట్లు సమాచారం.

### భగ్గుమన్న చమురు ధరలు

పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల ప్రభావం అంతర్జాతీయ చమురు మార్కెట్‌పై స్పష్టంగా కనిపిస్తోంది. హర్మూజ్ జలసంధిలో అనిశ్చితి పెరగడంతో సోమవారం బ్రెంట్ క్రూడ్ చమురు ధర బ్యారెల్‌కు 90 డాలర్లకు చేరుకుంది. ప్రపంచ ఇంధన సరఫరాపై ఆందోళనలు పెరుగుతుండటంతో ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

### కువైట్‌లో కీలక ప్లాంట్‌పై దాడి

అమెరికా–ఇరాన్ ఘర్షణల ప్రభావం గల్ఫ్ దేశాలపైనా పడుతోంది. కువైట్‌లోని అల్ సుబియా విద్యుత్ ఉత్పత్తి, సముద్రపు నీటిని మంచినీటిగా మార్చే డీసాలినేషన్ ప్లాంట్‌పై ఇరాన్ దాడి చేసినట్లు సమాచారం. ఈ దాడిలో భారీ అగ్నిప్రమాదం సంభవించగా, మంటలు ఎగిసిపడుతున్న దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి. ఈ ఘటనతో గల్ఫ్ ప్రాంతంలో భద్రతా ఆందోళనలు మరింత పెరిగాయి.

# త్వరలో ఆర్టీసీ...

(మొదటి పేజీ తరువాయి)

ఆర్టీసీలో దశాబ్దాలుగా పేరుకుపోయిన ఒక్కొక్క సమస్యను తాము చొరవ తీసుకుని పరిష్కరిస్తున్నామని ఆయన చెప్పారు. సంస్థను కేవలం లాభాల కోణంలోనే కాకుండా, ప్రజలకు సేవ చేసే ఒక పవిత్రమైన సాధనంగా చూస్తున్నామని వివరించారు. భవిష్యత్తులో ఆర్టీసీని మరింత ఉన్నత స్థానానికి తీసుకెళ్లేందుకు యాజమాన్యం నిరంతరం శ్రమిస్తోందని మంత్రి పేర్కొన్నారు.ఇటీవల కాలంలో తీవ్ర మనస్తాపానికి గురై ఆత్మహత్యకు పాల్పడిన నర్సంపేట ఆర్టీసీ డిపోకు చెందిన డ్రైవర్ కోలా శంకర్ ఉదంతం ఆర్టీసీ వర్గాల్లో తీవ్ర ఆవేదనను నింపింది. ఈ నేపథ్యంలో, కష్టాల్లో ఉన్న సదరు కార్మిక కుటుంబానికి అండగా నిలిచేందుకు టీజీఆర్టీసీ ఉద్యోగులు వినూత్నంగా స్పందించారు. 'ఉద్యోగుల చేయూత' అనే ప్రత్యేక కార్యక్రమం ద్వారా సేకరించిన రూ. 90 లక్షల 85 వేల 500 రూపాయల భారీ ఆర్థిక సహాయం చెక్కును హైదరాబాద్‌లోని ఆర్టీసీ కళాభవన్‌లో జరిగిన ఓ అధికారిక కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్ బాధిత కుటుంబ సభ్యులకు స్వయంగా అందజేశారు.డ్రైవర్ కోలా శంకర్ ఆసుపత్రిలో మృత్యువుతో పోరాడుతున్న సమయంలో తాను స్వయంగా అర్ధరాత్రి వేళ ఆసుపత్రికి వెళ్లి ఆయన ఆరోగ్య పరిస్థితిని, వైద్యుల చికిత్సను అడిగి తెలుసుకున్నానని మంత్రి పొన్నం ప్రభాకర్ ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. శంకర్ అకాల మరణం తనను ఎంతగానో కలచివేసిందన్నారు. ఆ కుటుంబం రోడ్డున పడకుండా ఉండేందుకు ప్రభుత్వం తరఫున ఒక ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేశామని వెల్లడించారు. అంతేకాకుండా, శంకర్ కుమారుడైన హేమంత్‌కు ఆర్టీసీ సంస్థలోనే త్వరలోనే ప్రభుత్వ ఉద్యోగం కల్పిస్తామని సభాముఖంగా హామీ ఇచ్చారు.ప్రస్తుత ప్రజా ప్రభుత్వం మూడు అత్యంత ప్రధానమైన సూత్రాలను బేస్ చేసుకుని ఆర్టీసీలో విప్లవాత్మక మార్పులు తీసుకువస్తోందని మంత్రి పొన్నం ప్రభాకర్ వివరించారు. మొదటిది సంస్థ పరిరక్షణ, రెండోది ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధునాతన సౌకర్యాలు కల్పించడం, మూడోది కంటికి రెప్పలా కాపాడే కార్మికుల సంక్షేమం చూసుకోవడం అని చెప్పారు. ఈ మూడు అంశాలే ప్రాతిపదికగా తాము రాత్రింబవళ్లు శ్రమిస్తున్నామని, ఆర్టీసీ అభివృద్ధిలో కార్మికులు కూడా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.గత ప్రభుత్వ హయాంలో ఆర్టీసీలోని కార్మిక సంఘాలను పూర్తిగా ఎత్తివేసి, కార్మికుల హక్కులను కాలరాస్తూ నిరంకుశంగా వ్యవహరించారని మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కానీ తమ ప్రభుత్వం రాగానే ప్రజాస్వామ్యబద్ధంగా కార్మికులకు తమ గళాన్ని వినిపించే హక్కును కల్పించిందన్నారు. ఇందులో భాగంగానే త్వరలోనే ఆర్టీసీలో అధికారికంగా యూనియన్ ఎన్నికలను నిర్వహిస్తామని ప్రకటించారు. ఈ ఎన్నికల ప్రక్రియ పూర్తిగా ముగిసిన వెంటనే,



ప్రభుత్వంలో ఆర్టీసీ విలీన ప్రక్రియను కూడా వేగవంతం చేస్తామని కార్మికులకు పెద్ద ఊరటనిచ్చే ప్రకటన చేశారు.తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన 'మహాలక్ష్మి ' ఉచిత బస్సు ప్రయాణ పథకం ఆర్టీసీ చరిత్రనే మార్చేసిందని మంత్రి కొనియాడారు. ఈ పథకం వల్ల కోట్లాది మంది మహిళలు ప్రతిరోజూ ఉచితంగా, సురక్షితంగా ప్రయాణాలు సాగిస్తున్నారన్నారు. దీనివల్ల ఆర్టీసీపై సామాన్య ప్రజల్లో ఆదరణ మరియు నమ్మకం వంద రెట్లు పెరిగిందన్నారు. మహిళల ఉచిత ప్రయాణానికి సంబంధించిన టికెట్ డబ్బులను ప్రభుత్వం ఏ నెలకు ఆ నెల అత్యంత పారదర్శకంగా ఆర్టీసీ సంస్థకు విడుదల చేస్తోందని, ఇందుకోసం నెలకు రూ. 300 కోట్ల నిధులను నేరుగా ఇస్తోందని స్పష్టం చేశారు.హైదరాబాద్ మహానగరంలో నివసిస్తున్న ప్రయాణికుల సౌకర్యార్థం రవాణా వ్యవస్థలో సరికొత్త మార్పులు తీసుకువస్తున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. నగరంలో ఒక ప్రాంతం నుండి మరో ప్రాంతానికి వెళ్లే ప్రజలకు ఇబ్బంది లేకుండా ఆర్టీసీ బస్సు సర్వీసులను నగరంలోని మెట్రో రైలు స్టేషన్లతో మరియు ఎంఎంటీఎస్ రైల్వే స్టేషన్లతో పూర్తిగా అనుసంధానం (ఇంటిగ్రేషన్) చేస్తున్నామని చెప్పారు. దీనివల్ల ప్రయాణ సమయం బాగా కలిసి వస్తుందన్నారు. అలాగే, నగరంలోని కీలకమైన క్యూర్ ఏరియా పరిధిలో ప్రయాణికుల కోసం అన్ని హంగులతో కూడిన ఒక భారీ సరికొత్త బస్ టెర్మినల్‌ను నిర్మించబోతున్నట్లు వెల్లడించారు.రాష్ట్రంలోని మారుమూల గ్రామీణ ప్రాంతాల ప్రజలకు మెరుగైన రవాణా సేవలు అందించడమే తమ లక్ష్యమని మంత్రి చెప్పారు. అందుకోసం పల్లెల నుండి నేరుగా రాజధాని హైదరాబాద్ నగరానికి కనెక్టివిటీ ఉండేలా ఎన్నో కొత్త రూట్‌లను గుర్తించి, వందలాది కొత్త బస్సులను రోడ్లపైకి తీసుకొచ్చామని వివరించారు. ఆర్టీసీ అనేది కేవలం ఒక సంస్థ కాదు, అది ప్రతి పేదవాడి గుండె చప్పుడు అని భావోద్వేగంగా వ్యాఖ్యానించారు. చివరగా, సంస్థను నమ్ముకుని రిటైర్ అయిన పాత కార్మికుల పెండింగ్ సమస్యలు, పీఎఫ్, గ్రాట్యుటీ వంటి విషయాలపై కూడా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని, వారి సమస్యలను కూడా త్వరలోనే పరిష్కరిస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ హామీ ఇచ్చారు.

# ప్రజాస్వామ్యమా - అరాచకమా ...?

- శాంతియుత పార్లమెంట్ మార్చ్ చేస్తున్న విద్యార్థుల పై లాఠీచార్జ్ నీ తీవ్రంగా ఖండిస్తున్న - మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్ వెలుతురు జూలై 20:**

ఢిల్లీలో నీట్ (NEET) పేపర్ లీకేజీ వ్యవహారంపై న్యాయం కోరుతూ శాంతియుతంగా పార్లమెంట్ వైపు మార్చ్ నిర్వహించిన విద్యార్థులు, యువజన సంఘాలపై పోలీసులు లాఠీచార్జ్ చేయడం అత్యంత దురదృష్టకరం, ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్రంగా ఖండించారు.విద్యార్థులు తమ భవిష్యత్తుకు సంబంధించిన న్యాయమైన డిమాండ్లతో శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తుంటే, వారి గొంతును అణిచివేయడానికి బలప్రయోగం చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమన్నారు. ప్రశ్నించిన వారిపై లాఠీలు ఎత్తడం కేంద్ర ప్రభుత్వ వైఖరిని ప్రతిబింబిస్తోందని విమర్శించారు.నీట్ పరీక్షల నిర్వహణలో చోటుచేసుకున్న అవకతవకలు, పేపర్ లీకేజీ ఘటనలతో లక్షలాది మంది విద్యార్థులు, వారి కుటుంబాలు తీవ్ర ఆందోళనకు



గురయ్యారని అన్నారు. ఈ వ్యవహారానికి రాజకీయ బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని మంత్రి డిమాండ్ చేశారు.దేశ యువత భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిన ఈ పరిస్థితిలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మౌనం ఎందుకు వహిస్తున్నారని ప్రశ్నించారు. దేశ యువతకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత ప్రధానమంత్రిపై ఉందన్నారు.విద్యార్థులపై నమోదైన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని, లాఠీచార్జ్‌కి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, నీట్ పరీక్షల నిర్వహణలో పారదర్శకత, జవాబుదారీతనాన్ని నిర్ధారించేలా కేంద్ర ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు.

# త్రిపుర డీజీపీ అనురాగ్ ధన్‌ఖడ్ మృతి

- పోలీస్ ప్రధాన కార్యాలయంలోని బాత్రూంలో అపస్మారక స్థితిలో గుర్తింపు
- ఆసుపత్రికి తరలించేలోపే మృతి..
- గన్‌తో కాల్చుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు ప్రాథమిక సమాచారం
- ఘటనాస్థలికి చేరుకున్న సీఎం మాణిక్ సాహా
- అధికారిక ప్రకటన కోసం ఎదురుచూపు




**అగర్తలా, వెలుతురు జూలై 20:**

త్రిపుర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ) అనురాగ్ ధన్‌ఖడ్ అనుమానాస్పద పరిస్థితుల్లో మృతి చెందారు. అగర్తలాలోని త్రిపుర పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఉన్న ఆయన కార్యాలయ బాత్రూంలో అపస్మారక స్థితిలో పడివున్నట్లు సిబ్బంది గుర్తించారు. వెంటనే ఆయనను సమీప ఆసుపత్రికి తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించినట్లు సమాచారం.ప్రాథమిక సమాచారం ప్రకారం, ప్రభుత్వ సర్వీస్ రివాల్వర్‌తో కాల్చుకుని ఆయన ఆత్మహత్య చేసుకున్నట్లు తెలుస్తోంది. అయితే ఈ ఘటనకు సంబంధించిన కారణాలు ఇంకా స్పష్టంగా తెలియరాలేదు. దీనిపై త్రిపుర ప్రభుత్వం లేదా పోలీసు శాఖ నుంచి ఇప్పటివరకు అధికారిక ప్రకటన వెలువడలేదు. పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు ప్రారంభించినట్లు సమాచారం.ఘటన విషయం తెలిసిన వెంటనే త్రిపుర ముఖ్యమంత్రి మాణిక్ సాహా పోలీస్ ప్రధాన కార్యాలయానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. ఉన్నతాధికారులతో మాట్లాడి ఘటనకు సంబంధించిన వివరాలు తెలుసుకున్నారు.అనురాగ్ ధన్‌ఖడ్ 1994 బ్యాచ్‌కు చెందిన భారత పోలీసు సేవ (ఐపీఎస్) అధికారి. త్రిపుర క్యాడర్‌కు చెందిన ఆయన వివిధ కీలక బాధ్యతలు నిర్వహించి, ప్రస్తుతం రాష్ట్ర డీజీపీగా సేవలందిస్తున్నారు. ఆయన ఆకస్మిక మరణం పోలీసు వర్గాల్లో తీవ్ర విషాదాన్ని నింపింది.

# అవినీతిపై పోరాడండి.. తెలంగాణలో బీజేపీని అధికారంలోకి తెచ్చేందుకు శ్రమించండి: ఎన్. రాంచందర్ రావు

- ప్రధాని మోదీ నాయకత్వంలో ప్రపంచ శక్తిగా భారత్..
- రూ. 38,400 కోట్లకు చేరిన రక్షణ ఎగుమతులు
- జూలై 26న తెలంగాణవ్యాప్తంగా 'కార్గిల్ విజయ్ దివస్' వేడుకలను ఘనంగా నిర్వహించాలి
- నాడు చర్చలు.. నేడు సర్జికల్ స్ట్రైక్స్



**హైదరాబాద్, వెలుతురు జూలై 20:**

ప్రధాని నరేంద్ర మోదీ సమర్థవంతమైన నాయకత్వంలో గత 12 ఏళ్లలో రక్షణ రంగంలో స్వయంసమృద్ధి సాధించడంతో పాటు, అంతర్జాతీయంగా భారతదేశం ఒక బలమైన ప్రపంచ శక్తిగా ఎదిగిందని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు స్పష్టం చేశారు. సోమవారం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన బీజేపీ రాష్ట్ర మాజీ సైనికుల విభాగం సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాంచందర్ రావు మాట్లాడుతూ.. విధి నిర్వహణ ముగిసినప్పటికీ మాజీ సైనికులు తమలోని సైనిక క్రమశిక్షణతో సమాజంలోని అవినీతి, అన్యాయాలపై పోరాడాలని పిలుపునిచ్చారు. అదే క్రమశిక్షణతో తెలంగాణలో బీజేపీని అధికారంలోకి తీసుకురావడానికి చురుగ్గా శ్రమించాలని కోరారు.బీజేపీ మాజీ సైనికుల విభాగం రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో కమిటీలను ఏర్పాటు చేసుకొని, రిటైర్డ్ సైనికులకు ఒక బలమైన మద్దతు వ్యవస్థగా మారడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. మాజీ సైనికులకు ఎదురవుతున్న సమస్యలను ఈ విభాగం నిరంతరం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని, జిల్లా కలెక్టరేట్లలోని 'రిటైర్డ్ ఎంప్లాయిస్ బోర్డులు' సమర్థవంతంగా పనిచేసేలా పర్యవేక్షించాలని సూచించారు. దేశ రక్షణ రంగంలో మోదీ ప్రభుత్వం తీసుకొచ్చిన విప్లవాత్మక మార్పులను వివరిస్తూ.. 2014లో కేవలం రూ. 686 కోట్లుగా ఉన్న రక్షణ ఎగుమతులు నేడు ఏకంగా రూ. 38,400 కోట్లకు పెరిగాయని వెల్లడించారు. రక్షణ బడ్జెట్ రూ. 2.5 లక్షల కోట్ల నుండి రూ. 8 లక్షల కోట్లకు పెరిగిందని, దేశీయ రక్షణ ఉత్పత్తి రూ. 1.5 లక్షల కోట్లకు చేరిందని తెలిపారు.భారత నౌకాదళం, కోస్ట్ గార్డ్ ఉపయోగిస్తున్న పరికరాలలో 97 శాతం ప్రస్తుతం భారతదేశంలోనే తయారవుతున్నాయని, ఆర్డినెన్స్ రంగంలో స్వయంసమృద్ధి 90 శాతానికి చేరిందని రాంచందర్ రావు పేర్కొన్నారు.

# లాఠీలు, టియర్ గ్యాస్‌లతో ప్రశ్నించే గొంతులను నొక్కలేరు



- ఢిల్లీ పోలీసుల వైఖరిపై కేటీఆర్ తీవ్ర ఆగ్రహం!
- శాంతియుత నిరసనలపై లాఠీచార్జ్ అప్రజాస్వామికం
- నీట్ అభ్యర్థులకు మద్దతుగా బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ట్వీట్!
- ప్రశ్నించే హక్కును రాజ్యాంగం ప్రసాదించింది.. దాన్ని దెబ్బతీయడం సాధ్యం కాదు.
- కేంద్ర ప్రభుత్వం తక్షణమే నిరసనకారులపై అణచివేత చర్యలను విరమించాలి


**హైదరాబాద్/న్యూఢిల్లీ, వెలుతురు జూలై 20:**

నీట్ పరీక్ష పేపర్ లీకేజీ వ్యవహారంపై న్యూఢిల్లీలో శాంతియుతంగా నిరసన తెలుపుతున్న విద్యార్థులు, యువతపై ఢిల్లీ పోలీసులు జరిపిన లాఠీఛార్జ్, అణచివేత చర్యలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.టి.రామారావు (కేటీఆర్) తీవ్రస్థాయిలో మండిపడ్డారు. విద్యార్థులపై పోలీసుల బలప్రయోగం అత్యంత అప్రజాస్వామికమని, సిగ్గుచేటని ఆయన సోషల్ మీడియా వేదికగా 'ఎక్స్' ద్వారా ఆందోళన వ్యక్తం చేశారు.

"శాంతియుతంగా, నిరాయుధులుగా ఆందోళన చేస్తున్న నిరసనకారులపై ఢిల్లీ పోలీసులు లాఠీఛార్జ్ చేయడం తీవ్ర విచారకరం. విద్యార్థులు అడుగుతున్న ప్రశ్నలకు లాఠీలు, టియర్ గ్యాస్ ప్రయోగంతో సమాధానం చెప్పలేరు. దేశంలో ప్రతి పౌరుడికి ప్రశ్నించే హక్కును రాజ్యాంగం కల్పించింది. ఆ హక్కును దాడి చేసి లాక్కోలేరు" అని కేటీఆర్ తన పోస్ట్‌లో పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే ప్రజాస్వామ్య నిరసనలపై అణచివేత ధోరణిని స్వస్తి పలకాలని డిమాండ్ చేస్తూ, బాధ్యతను నిలదీస్తున్న ప్రతి విద్యార్థికి, పౌరుడికి తాము మద్దతుగా ఉంటామని స్పష్టం చేశారు.

మరోవైపు నీట్ పరీక్షల అక్రమాలపై దేశ రాజధానిలో ఆందోళనలు మరింత ఉధృతమయ్యాయి. అక్రమాలపై ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేస్తూ పలు విద్యార్థి సంఘాలు పార్లమెంట్ వైపు ర్యాలీగా వెళ్లేందుకు ప్రయత్నించాయి. పార్లమెంట్ స్ట్రీట్ వద్ద నిరసనకారులను అడ్డుకునే క్రమంలో రాళ్లదాడి జరిగి పలువురు పోలీసులకు గాయాలయ్యాయని ఢిల్లీ పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ వెల్లడించారు.

జంతర్ మంతర్ వద్ద నిరసన తెలుపుతున్న విద్యార్థులపై పోలీసులు ప్రదర్శించిన వైఖరిని సమాజ్‌వాదీ పార్టీ ఎంపీ డింపుల్ యాదవ్ కూడా తీవ్రంగా ఖండించారు. ఈ సంఘటనను "ప్రజాస్వామ్య చరిత్రలోనే ఒక నల్లరోజు"గా ఆమె అభివర్ణించారు. విద్యార్థులను కొట్టడమే కాకుండా వారి దుస్తులు చింపివేశారని, కొంతమంది పోలీసులు నేమ్‌బిల్లులు తీసేసి దౌర్జన్యానికి పాల్పడ్డారని ఆరోపించారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను తక్షణమే మంత్రివర్గం నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ అంశాన్ని రాబోయే పార్లమెంట్ సమావేశాల్లో లేవనెత్తి కేంద్ర ప్రభుత్వాన్ని గట్టిగా నిలదీస్తామని ప్రతిపక్ష నేతలు స్పష్టం చేశారు.

# నువ్వు ఎంత ఎదిగినా నా లిటిల్ స్టార్‌వే..

## సితారకు మహేశ్ స్పెషల్ విషెస్



అగ్ర కథానాయకుడు మహేశ్‌బాబు తన కుమార్తె సితారకు పుట్టినరోజు శుభాకాంక్షలు చెప్పారు. ఆమెను ప్రేమతో ముద్దాడుతున్న ఫొటోను పంచుకుంటూ ఎంత ఎదిగినా సితార తన లిటిల్ స్టారేనంటూ ఇన్‌స్టా వేదికగా పోస్ట్ పెట్టారు.
''నువ్వు ఎంత పెద్దదానివైనా.. నాకు మాత్రం ఎప్పటికీ నా లిటిల్ స్టార్‌వే. 14వ పుట్టినరోజు శుభాకాంక్షలు సితార. ఈ ఏడాది నీకు అద్భుతంగా సాగాలని కోరుకుంటున్నాను. నిన్ను ఎప్పటికీ ప్రేమిస్తూనే ఉంటాను' అంటూ మహేశ్ పేర్కొన్నారు. ప్రస్తుతం మహేశ్ చేసిన పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. అభిమానులతో పాటు సినీ ప్రముఖులు కూడా సితారకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. నమ్రతా శిరోద్కర్ కూడా సితారకు శుభాకాంక్షలు చెబుతూ పోస్టు పెట్టారు. 'మా జీవితాల్లో ఎంతో ఆనందం, ప్రేమను నింపిన నా అందాల కూతురికి పుట్టినరోజు శుభాకాంక్షలు. నీ ఎదుగుదలను చూస్తుండటం నాకు దక్కిన అతి పెద్ద వరం. హ్యాపీ బర్త్ డే. ప్రేమతో..' అని ఆమె పేర్కొన్నారు.

# రాసా గుమ్మాడి మాస్ జాతర.. లిరికల్ సాంగ్ వచ్చేసింది



''మాస్ మెచ్చే అన్ని అంశాలు ఉన్న సినిమా 'కొరియన్ కనకరాజు'' అన్నారు దర్శకుడు మేర్లపాక గాంధీ. ఆయన దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో వరుణ్ తేజ్ హీరోగా నటించారు. యూవీ క్రియేషన్స్, ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థలు సంయుక్తంగా నిర్మించాయి. రితికా నాయక్ కథానాయిక. సత్య కీలక పాత్ర పోషించారు. ఈ సినిమా ఆగస్టు 7న థియేటర్లలోకి రానుంది. ఈ సందర్భంగా ఈ చిత్ర రెండో గీతాన్ని విడుదల చేశారు. ''రాసా గుమ్మాడి'' అంటూ రాయలసీమ జాతర నేపథ్యంలో సాగే ఈ మాస్ పాటకు తమన్ స్వరాలు సమకూర్చారు. కాసర్ల శ్యామ్ సాహిత్యమందించారు. నల్గొండ గద్దర్ ఆలపించారు. ఈ పాటలో వరుణ్ – దక్ష నగార్కర్ వేసిన మాస్ స్టెప్పులు.. వాళ్లిద్దరి కెమిస్ట్రీ ఆకర్షణగా నిలిచాయి. వరుణ్ తేజ్ మాట్లాడుతూ.. ''ఈ పాట అందరికీ నచ్చిందనుకుంటున్నా. మా పెద్దనాన్న చిరంజీవిని దృష్టిలో పెట్టుకుని ఈ పాటకి డ్యాన్స్ చేశా'' అన్నారు. ''ఇందులో వరుణ్ యాక్షన్.. సత్యతో కలిసి చేసిన కామెడీ.. అన్నీ అలరిస్తాయి'' అన్నారు మేర్లపాక గాంధీ.

# నన్ను అన్‌లక్కీ అన్నారు: భాగ్యశ్రీ



ప్రస్తుతం 'లెనిన్' విజయాన్ని ఆస్వాదిస్తున్నారు నటి భాగ్యశ్రీ. ఈ విజయం తనకు కొత్త ఉత్సాహాన్ని ఇచ్చిందని తెలిపారు. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ.. ఆసక్తికర విషయాలను పంచుకున్నారు.
'' చాలా సంతోషంగా ఉంది. ఇలాంటి విజయం కోసం చాలా కాలంగా ఎదురుచూస్తున్నాను. నేను పడిన కష్టానికి ఫలితమే ఇది. 'లెనిన్' విజయంతో నాలో ఆసక్తి, ఉత్సాహం రెట్టింపయ్యాయి. ఇప్పుడు నాకు ఒక్క రోజు కూడా వృథా చేయకూడదనిపిస్తోంది. సక్సెస్‌తో వచ్చే ఆ చిన్న ప్రేరణ అందరికీ అవసరం. నా కుటుంబానికి నేను ఎప్పుడూ స్టార్‌నే. చిత్రపరిశ్రమలో పెద్ద పెద్ద నటులతో కలిసి నటించడం చూసి వాళ్లు సంతోషపడ్డారు. మేము థియేటర్లలో స్టార్‌లను చూసి పెరిగిన ప్రపంచం నుంచి వచ్చాం. వాళ్లతోపాటు నేనూ నటిస్తానని ఎప్పుడూ ఊహించలేదు. బాక్సాఫీస్ కలెక్షన్లు, కమర్షియల్ సక్సెస్ గురించి నా తల్లిదండ్రులు ఎప్పుడూ పట్టించుకోలేదు. వాళ్లకి నేను స్క్రీన్‌మీద కనపడడమే గొప్ప విషయం. కొన్ని సినిమాలు ఆడకపోవడంతో నన్ను కొందరు అన్‌లక్కీ అన్నారు. ఆ మాటలు బాధించలేదు. ఆశ్చర్యానికి గురి చేశాయి. ఇండస్ట్రీలో తాప్సీ పన్ను, శృతి హాసన్, శ్రీలీల లాంటి నటీమణులు కూడా తమ కెరీర్‌లో ఇలాంటివి ఎదుర్కొన్నారని తర్వాత అర్థమైంది. సినిమా విజయం సాధించకపోతే ఒక్కరినే బాధ్యుల్ని చేయడం సరికాదు. అది టీం వర్క్. ప్రతి ఒక్కరి కృషి దాంట్లో ఉంటుంది '' అని ఆమె పేర్కొన్నారు.
రవితేజ 'మిస్టర్ బచ్చన్'తో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చిన భాగ్యశ్రీ.. ఆ తర్వాత 'కింగ్‌డమ్', 'ఆంధ్ర కింగ్ తాలూకా'లో నటించారు. తమిళంలో 'కాంత' సినిమాతో ప్రశంసలు అందుకున్నారు.




# మొక్కలు నాటడం ప్రతి ఒక్కరి బాధ్యత: సర్పంచ్



**మద్నూర్**

మొక్కలు నాటడం ప్రతి ఒక్కరి బాధ్యతని, చెట్లు పెంచుదాం పర్యావరణం కాపాడుదాం అంటూ సర్పంచ్ విశాలాక్షి రాం పటేల్ గ్రామ ప్రజలకు పిలుపునిచ్చారు. మండలంలోని పెద్ద షకర్గా గ్రామంలో సర్పంచ్ విశాలాక్షి రామ్ పటేల్ ఆధ్వర్యంలో సోమవారం పంచాయతీ పాలకవర్గం సభ్యులు గ్రామస్తులు కలిసి మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. మొక్కలు నాటడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, నాటిన మొక్కను పరిరక్షించాలని, చెట్లు పెంచడం పర్యావరణం కాపాడుదామన్నారు. ఈ కార్యక్రమంలో సలాబత్పూర్ ఆంజనేయస్వామి ఆలయ టెంపుల్ మాజీ చైర్మన్ రామ్ పటేల్, గ్రామ కార్యదర్శి లక్ష్మణ్, పంచాయతీ పాలకవర్గం సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# భారత్–యూకే సీఈటీపీ: హామీలను ఆచరణలోకి తీసుకురావడం

శ్రీ రాజేశ్ అగర్వాల్

విదేశాలతో భారతదేశానికున్న వాణిజ్య సంబంధాల్లో ప్రధానమైనదిగా యూకేతో కుదుర్చుకున్న సమగ్ర ఆర్థిక, వాణిజ్య ఒప్పందం (సీఈటీపీ) నిలుస్తుంది. గత రెండు దశాబ్దాలుగా భారత దేశ ఆర్థిక సమగ్రత తూర్పు ఆసియా దేశాలతో అను సంధానమై ఉంది. అలాగే 1970ల నుంచి ఐరోపా ఆర్థిక ఏకీకరణలో యునైటెడ్ కింగ్డమ్ భాగంగా ఉంది. విదేశాలతో ఆర్థిక భాగస్వామ్యాలను పెంచుకొనే దిశగా ఈ రెండు దేశాలు చేపట్టిన నిర్ణయాత్మక చర్యను సీఈటీపీ సూచిస్తుంది. జులై 2025లో కుదిరిన సీఈటీపీ ఒప్పందం... దేశీయంగా అన్ని చట్టపరమైన ప్రక్రియలను పూర్తి చేసుకొని 2026 జులై 15న అమల్లోకి వచ్చింది. ఇది చర్చల స్థాయి నుంచి అమల్లోకి వచ్చేంత వరకు సాగిన ప్రయాణాన్ని ప్రతిబింబిస్తోంది. ఇది రెండు దేశాలూ సంబరాలు చేసుకోవాల్సిన సందర్భం. అలాగే దీర్ఘకాలంగా కొనసాగుతున్న తమ చారిత్రక, సాంస్కృతిక, ఆర్థిక సంబంధాలను తదుపరి స్థాయికి తీసుకెళ్లేందుకు లభించిన అవకాశం.భారతదేశ తయారీ రంగంపై, సేవా సామర్థ్యంపై ఉన్న నమ్మకాన్ని, ప్రపంచవ్యాప్తంగా మన నిపుణులకు పెరుగుతున్న డిమాండును సీఈటీపీ ప్రతిబింబిస్తుంది. శ్రమ ఆధారిత రంగాలకు మార్కెట్ అవకాశాలను కల్పించడం, సేవల వినిమయం, నూతన రంగాల్లో ఆర్థిక సహకారంపై దృష్టిని కేంద్రీకరించడమే ఈ ఒప్పందాన్ని ప్రత్యేకంగా నిలబెడుతోంది. సాధ్యమైనంత మేర సమగ్రంగా రూపొందిన సీఈటీపీ... భారత్‌లో కొత్త తరం వాణిజ్య ఒప్పందాలకు అవసరమైన నమూనాను అందిస్తుంది.ఈ ఒప్పందం ప్రాధాన్యం... దాని విస్తృతి, సమతౌల్యంలో కూడా ఉంది. ఇప్పటికే భారత్, యూకే మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం సుమారు 56 బిలియన్ యూఎస్ డాలర్లకు చేరుకుంది. తమ వాణిజ్యాన్ని 2030 నాటికి రెట్టింపు చేయాలని రెండు దేశాలు లక్ష్యంగా నిర్దేశించుకున్నాయి. ఈ లక్ష్యాన్ని మరింత స్పష్టత, కచ్చితత్వంతో సాధించేందుకు అవసరమైన విధానాన్ని ఈ ఒప్పందం అందిస్తుంది. అలాగే ఇండియా–యూకే 2030 ప్రణాళికకు ఉన్న విస్తృతమైన, వ్యూహాత్మక దిశను కూడా ప్రతిబింబిస్తుంది. ఈ లక్ష్యాన్ని వాస్తవ రూపంలోకి తీసుకురావడంలో ఈ ఒప్పందం కీలకంగా వ్యవహరిస్తుంది. అలాగే దాని ప్రభావం కాలక్రమేణా అర్థమవుతుంది. భారత ఎగుమతులకు సురక్షితమైన మార్కెట్ అవకాశాలను కల్పించడం ఈ ఒప్పందంలో ప్రధానాంశంగా నిలుస్తుంది. భారతీయ వస్తువులు యూకేలో దాదాపు 99 శాతం టారిఫ్ లైన్లపై సుంక రహిత ప్రవేశాన్ని పొందుతాయి. దీనివల్ల దాదాపుగా 100 శాతం వాణిజ్య విలువకు పన్ను మినహాయింపు లభిస్తుంది. జౌళి, దుస్తులు, తోలు, పాదరక్షలు, సముద్ర ఉత్పత్తులు, క్రీడా వస్తువులు, రత్నాలు, ఆభరణాలు, బొమ్మలు, శుద్ధిచేసిన ఆహారం లాంటి శ్రమ ఆధారిత రంగాల్లో పోటీతత్వం పెరుగుతుంది. వీటి విలువ సుమారు 150 బిలియన్ డాలర్లుగా ఉంటుందని అంచనా. భారతదేశంలో విస్తరణకు, నైపుణ్యానికి అవకాశాలున్న, ఎగుమతి చేసే సామర్థ్యం ఉన్న రంగాలు ఇవే. వీటిలో మార్కెట్ అవకాశాలు పెరిగితే... కొత్త ఉద్యోగాలకు, ఆదాయం పెంచుకోవడానికి మార్గం సుగమం అవుతుంది. యూకే వస్త్ర, గృహాలంకరణ వస్త్రాల మార్కెట్లో ప్రస్తుతం 6.8 శాతం వాటాతో ప్రధాన సరఫరాదారుగా భారత్ ఉంది. భారత దేశ జౌళి, వస్త్ర పరిశ్రమకు సీఈటీపీ గణనీయమైన ప్రోత్సాహాన్నిస్తుందని అంచనా వేస్తున్నారు. అంతేకాకుండా చైనా, బంగ్లాదేశ్, ఇతర ఆసియా సరఫరాదారులతో భారత్‌కున్న అంతరాన్ని ఇది తగ్గిస్తుందని భావిస్తున్నారు. 8.7 బిలియన్ డాలర్ల విలువైన యూకే తోలు, పాదరక్షల మార్కెట్లో కూడా భారత్‌కు గణనీయమైన ఎగుమతి అవకాశాలను ఈ ఒప్పందం అందిస్తుంది. ఇది సుంకాల మినహాయింపు గురించి మాత్రమే కాదు. ఎంఎస్ఎంఈలు, చిన్న స్థాయి వ్యాపారాలు, చేతివృత్తులు, మహిళా నేతృత్వంలోని వ్యాపారాల్లో మరిన్ని ఉద్యోగాలు కల్పించడానికి, వాటికి మరిన్ని మార్కెట్ అవకాశాలను అందించడం గురించి కూడా.వ్యవసాయం, మత్స్య పరిశ్రమ రంగాల్లో ముఖ్యంగా, ఘనీభవింప చేసిన రొయ్యలు, ఆహార శుద్ధి ఎగుమతుల్లోనూ నూతన అవకాశాలను ఈ ఒప్పందం అందిస్తుంది. అదే సమయంలో, భారతదేశంలోని పాడి, ఆపిల్ పండ్లు, ధాన్యాలు, వంట నూనెలు లాంటి కీలకమైన రంగాలను పరిరక్షించేందుకు ఈ ఒప్పందాన్ని జాగ్రత్తగా రూపొందించారు. ఇలాంటి కీలకమైన కొన్ని వస్తువులను పన్ను రేటు కోటాల నుంచి మినహాయించారు. లేదా రక్షణ కల్పించారు. లేదా దశలవారీగా సరళీకరించారు.ప్రపంచ ఆర్థిక వ్యవస్థ క్రమంగా సేవల ఆధారితంగా మారుతోంది. ఈ రంగంలో రెండు ఆర్థిక వ్యవస్థలకు బలమైన, తులనాత్మక ప్రయోజనాలున్నాయి. ఐటీ, ఐటీ ఆధారిత సేవలు, ఆర్థిక పరమైన, వృత్తిపరమైన సేవలు, బిజినెస్ కన్సల్టింగ్, విద్య, టెలికాం, ఆర్కిటెక్చర్, ఇంజినీరింగ్ లాంటి భారతదేశానికి ఎగుమతి ప్రయోజనాలను అందించే ప్రధాన సేవారంగాలు, 137 ఉపరంగాలకు సంబంధించిన హామీలు సీఈటీపీలో ఉన్నాయి. కొత్త ఆర్థిక సేవలను అందించడం, ఫిన్‌టెక్, రెగ్‌టెక్ రంగాలు, ఆర్థిక రంగ వైవిధ్యంలో సహకరించుకోవాలనే హామీలు ఈ ఒప్పందంలో ఉన్నాయి. భారతదేశం, యునైటెడ్ కింగ్డమ్ మధ్య ఏర్పాటైన ఈ కొత్త ఆర్థిక కారిడార్ ప్రధానంగా వృత్తిపరమైన నిపుణుల రాకపోకలకు సంబంధించినది. ఒప్పంద సేవల సరఫరాదారులు, వ్యాపార సందర్శకులు, కార్పొరేట్ అంతర్గత బదిలీ ఉద్యోగులు, స్వతంత్ర నిపుణుల కోసం సులభతరమైన మార్గాలను సీఈటీపీ అందిస్తుంది. పరస్పర ఆసక్తి ఉన్న వృత్తిపరమైన సేవలను గుర్తించడానికి, వాటి అర్హతలను ఇరుపక్షాలూ అంగీకరించేలా ఒప్పందాలు చేసుకోవడానికి స్పష్టమైన కాలపరిమితితో కూడిన విధానాన్ని సీఈటీపీ అందిస్తుంది. భారత దేశ సాంస్కృతిక, వృత్తిపరమైన ప్రతిభను కూడా గుర్తించి 1,800 మంది భారతీయ పాకశాస్త్ర నిపుణులు, యోగా శిక్షకులు, శాస్త్రీయ సంగీత విద్వాంసులకు వార్షిక అవకాశాలను సీఈటీపీ అందిస్తోంది. మొబిలిటీ అంటే నిపుణుల రాకపోకలకు సంబంధించినది మాత్రమే కాదని, యూకేకు అందించడానికి భారత్ దగ్గర అందుబాటులో ఉన్న ప్రతిభావంతులకు సంబంధించినది అని కూడా ఈ ఒప్పందం తెలియజేస్తోంది.భారతీయ నిపుణులకు లభించే మరో ముఖ్యమైన ప్రయోజనం... డబుల్ కాంట్రిబ్యూషన్ కన్వెన్షన్. ఇది సీఈటీపీతో పాటుగా అమల్లోకి వచ్చింది. ఇది యూకేలోని భారతీయ శ్రామికులకు, వారి యజమానులకు మూడేళ్ల వరకు సామాజిక భద్రతా చెల్లింపుల నుంచి మినహాయింపులను ఇస్తుంది. ఏటా సుమారు 600 మిలియన్ డాలర్ల మేర ఉండే ఈ సామాజిక భద్రతా చెల్లింపులు... స్వల్పకాలిక లేదా తాత్కాలిక పని నిమిత్తం యూకేలో ఉండేవారికి వృథా ఖర్చుగా మారుతున్నాయి. పింఛను లేదా ఇతర సామాజిక భద్రతా ప్రయోజనాలు పొందడానికి అర్హతగా నిర్దేశించినంత కాలం వారు అక్కడ నివసించకపోవడమే దీనికి కారణం. ఈ మినహాయింపుల వల్ల సుమారు 75,000 మంది భారతీయ నిపుణులకు, వారి యజమానులకు ఉపశమనం లభిస్తుంది.ఏ ఆధునిక ఎఫ్‌టీఏ అయినా వస్తుసేవల్లో సంప్రదాయ రంగాలకు లభించే మార్కెట్ అవకాశాల పరిధిని దాటి నూతన రంగాల్లో సహకారాలను ఏర్పాటు చేసుకుంటుంది. ప్రభుత్వ సేకరణ, మేధోసంపత్తి హక్కులు (ఐపీఆర్), వాణిజ్యంతో పాటు పర్యావరణం, శ్రామిక శక్తి, లింగ సమానత్వం, అవినీతి నిరోధం లాంటి సుస్థిరాభివృద్ధి అంశాల్లో స్పష్టమైన నిబంధనలను సీఈటీపీ స్వీకరించింది. ఇవన్నీ ఆధునిక వాణిజ్య ఒప్పందాల్లో సరికొత్త అంశాలుగా నిలుస్తున్నాయి. ప్రభుత్వ సేకరణ విభాగంలో... సూక్ష్మ, చిన్న తరహా సంస్థల కోసం ఉద్దేశించిన ప్రజా సేకరణ విధానం ఉత్తర్వు కింద ఎంఎస్ఎంఈల ప్రయోజనాలకు ప్రాధాన్యమిచ్చేలా భారతదేశ స్వయం ప్రతిపత్తిని సీఈటీపీ పరిరక్షిస్తుంది. అలాగే క్లాస్–2 సరఫరాదారులుగా యూకే సరఫరాదారులకు అర్హత లభించినప్పటికీ... భారతీయ సరఫరాదారులకు క్లాస్–1 సరఫరాదారులుగా దక్కే ప్రాధాన్యం కొనసాగుతుంది. అదే విధంగా, భారత్ కూడా ఒక సమగ్రమైన మేధో సంపత్తి హక్కుల (ఐపీఆర్) అధ్యాయాన్ని చర్చల ద్వారా కుదుర్చుకుంది. అదే సమయంలో పరిస్థితులను బట్టి తప్పనిసరి లైసెన్సులను మంజూరు చేసే లేదా ఇతర వెసులుబాట్లను ఉపయోగించుకునే హక్కును పూర్తిగా తన వద్దే ఉంచుకుంది.ఈ ఒప్పందానికి ఉన్న విస్తృత ప్రాధాన్యం... భారత్ నిర్దేశించుకున్న వికసిత్ భారత్ – 2047 లక్ష్యానికి అనుగుణంగా ఉంది. వివిధ రంగాల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చడమే భాగస్వాములు ముందున్న అసలైన సవాలు. సీఈటీపీ అమల్లోకి రావడంతో.. రానున్న దశాబ్దాల్లో పటిష్టమైన, ఆవిష్కరణాత్మకమైన, ప్రజాకేంద్రక భాగస్వామ్యాన్ని నిర్మించే అరుదైన అవకాశం భారత్, యూకేకు లభించింది.



(రచయిత వాణిజ్య విభాగం కార్యదర్శి)

# ప్రభుత్వ పాఠశాలల జోలికొస్తే రేవంత్ సర్కార్‌ను కూల్చేస్తాం: టీఆర్ఎస్ చీఫ్ కల్వకుంట్ల కవిత



- విద్యా కమిషన్ నివేదిక పేరుతో 27 వేల స్కూళ్లను 4 వేలకు కుదించే కుట్ర.. తీవ్రంగా వ్యతిరేకిస్తున్న తెలంగాణ రక్షణ సేన
- యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల టెండర్లలో భారీ గోల్‌మాల్..
- మేఘా, కేఎంవీ సంస్థలకే పనుల కట్టబెట్టడంపై ధ్వజం
- మధ్యాహ్న భోజనం గుడ్డు ధర రూ. 8లకు పెంచాలి..
- పాఠశాలలు ప్రారంభమై నెల దాటినా అందని యూనిఫాంలు

**హైదరాబాద్, వెలుతురు జూలై 20:**

తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వ విద్యా వ్యవస్థను పూర్తిగా ప్రైవేట్ పరం చేసేందుకు కుట్ర పన్నుతోందని, ప్రభుత్వ పాఠశాలల జోలికి వస్తే ప్రజలు ఈ ప్రభుత్వాన్ని పడగొట్టడం ఖాయమని టీఆర్ఎస్ చీఫ్ కల్వకుంట్ల కవిత తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. సోమవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ.. విద్యా కమిషన్ రిపోర్ట్ పేరుతో రాష్ట్రంలో ఉన్న 27 వేల ప్రభుత్వ పాఠశాలలను కేవలం 4 వేలకు కుదించేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆరోపించారు. ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేస్తూ, గ్రామాల్లోకి కార్పొరేట్ స్కూళ్లకు రెడ్ కార్పెట్ వేసి ఆహ్వానించే ఈ కుట్రలను తెలంగాణ రక్షణ సేన మొదటి నుంచి వ్యతిరేకిస్తోందని, వీటిని క్షేత్రస్థాయిలో తిప్పికొడతామని స్పష్టం చేశారు.

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చెప్తున్న 'యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్' వెనుక భారీ టెండర్ల కుంభకోణం దాగివుందని కల్వకుంట్ల కవిత ఆరోపించారు. ఒక్కో స్కూల్ నిర్మాణానికి రూ. 146 కోట్ల చొప్పున మొత్తం 72 పాఠశాలల కోసం దాదాపు రూ. 11 వేల కోట్లు ఖర్చు పెడుతున్నామని ప్రభుత్వం చెబుతోందని, అయితే ఇందులో సగానికి పైగా పనులను 'మేఘా', 'కేఎంవీ' అనే రెండు సంస్థలకే కట్టబెట్టారని మండిపడ్డారు. ఈ సంస్థలు సాధారణ రేట్ల కంటే 5 శాతం ఎక్సెస్ కోట్ చేయడంతో ప్రభుత్వంపై రూ. 600 కోట్లకు పైగా అదనపు భారం పడుతోందని, ఇది టెండర్లలో జరిగిన రింగ్ కు స్పష్టమైన నిదర్శనమన్నారు.

కాంగ్రెస్ ఎంపీకి చెందిన దినపత్రికలోనే ఈ అవినీతి వ్యవహారంపై వార్తలు వచ్చాయని గుర్తు చేసిన కవిత.. టెండర్ల గోల్‌మాల్‌పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే ప్రజలకు స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. మిగిలిన రెండేళ్లన్నర కాంగ్రెస్ పాలనలో ఈ స్కూళ్ల నిర్మాణం పూర్తి కాదని, ఒక్కో స్కూల్‌కు కనీసం మూడేళ్లు పడుతుందని చెప్పారు. రెవెన్యూ డివిజన్ల పరిధిలో దూరంగా స్కూళ్లు కడితే విద్యార్థుల రవాణా కోసం బస్సులు పెట్టాల్సి వస్తుందని, రేపు ఆ బస్సుల కాంట్రాక్టును కూడా మేఘా సంస్థకే ఇస్తారని స్పష్టంగా తెలుస్తోందన్నారు.

రాష్ట్రంలో విద్యా సంవత్సరం ప్రారంభమై నెల రోజులు గడుస్తున్నప్పటికీ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఇప్పటివరకు కనీసం యూనిఫాంలు కూడా పంపిణీ చేయలేదని కవిత ఆగ్రహం వ్యక్తం చేశారు. గుడి ఎంత ముఖ్యమో బడి కూడా అంతే ముఖ్యమనే విషయాన్ని ప్రభుత్వం విస్మరించిందన్నారు. పాఠశాలలను విలీనం పేరిట కుదిస్తే ప్రస్తుతం ఉన్న ఉపాధ్యాయుల పరిస్థితి ఏమిటని, కొత్త ఉపాధ్యాయుల నియామకాలు చేపట్టరా అని ప్రశ్నించారు. ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల పేరుతో గ్రామీణ ప్రాంతాలకు దూరంగా ఎక్కడో పాఠశాలలు ఏర్పాటు చేస్తే పేద విద్యార్థులు, ముఖ్యంగా ఆడపిల్లలు తీవ్రంగా నష్టపోతారని ఆవేదన వ్యక్తం చేశారు. అంత దూరం ఆడపిల్లలను తల్లిదండ్రులు పంపరని, అందువల్ల బడులు గ్రామాల్లోనే ఉండాలని, దీనికోసం గ్రామ సర్పంచ్‌లు గట్టిగా ఫైట్ చేయాలని పిలుపునిచ్చారు.

ప్రైవేట్ బడ్జెట్ స్కూళ్లకు ప్రభుత్వం ఇవ్వాల్సిన బకాయిలను సకాలంలో విడుదల చేయకుండా వాటిని కూడా కాంగ్రెస్ సర్కార్ ఉద్దేశపూర్వకంగా చంపేస్తోందని విమర్శించారు.

ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం అమలు తీరుపై కూడా కవిత తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రస్తుతం మార్కెట్‌లో కోడిగుడ్డు ధర రూ. 8 పలుకుతుంటే, ప్రభుత్వం మాత్రం కేవలం రూ. 6 మాత్రమే ఇస్తోందని, దీనివల్ల నాణ్యమైన భోజనం అందడం లేదన్నారు. ప్రభుత్వం గుడ్డు ధరను తక్షణమే రూ. 8లకు పెంచడంతో పాటు, వారానికి మూడు రోజులు కాకుండా ఐదు రోజుల పాటు పిల్లలకు గుడ్డు పెట్టాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు ఇస్తామన్న ఉదయం బ్రేక్‌ఫాస్ట్ పథకాన్ని కూడా ప్రభుత్వం అటకెక్కించిందని మండిపడ్డారు. ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల పేరుతో భవిష్యత్తులో ఎప్పుడో కట్టే భవనాల కోసం ఆశ చూపిస్తూ, ప్రస్తుతం ఉన్న పాఠశాలలను మూసివేసేందుకు జరుగుతున్న కుట్రలను తెలంగాణ రక్షణ సేన ఎట్టిపరిస్థితుల్లోనూ సహించబోదని కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు.

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com